విజేతకాంపిటీషన్స్

మే 2012

₹ 20

# కంప్యూటర్ ఎరా

http://computerera.co.in
http://youtube.com/nallamothu

★ జైల్ బ్రేక్
★ వైర్‌లెస్ రూటర్

# అడ్వాన్స్‌డ్ టిప్స్

Windows 8

# FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్ SPECIAL BOOKS




₹299







₹279




₹249




₹399




₹349




₹279




₹159




₹89

పోస్టులో పొందగోరువారు పుస్తకం వెలతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రసుకి ఎం.ఓ. చేయండి.

**BANDLA PUBLICATIONS**
2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399

M. Ruthvik

# కంప్యూటర్ ఎరా

సంపుటి: 12, సంచిక: 8, మే 2012, రూ. 20/- ఎడిటర్: బండ్ల లావణ్య

బండ్ల పబ్లికేషన్స్: 2-2-1133/7/1,న్యూనల్లకుంట, హైదరాబాద్-44. ఫోన్: 27673494, 27626336

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 2-2-1130/24/1/D/1, ఇండియన్‌బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్,న్యూనల్లకుంట, హైదరాబాద్-44



ఎగ్జిక్యూటివ్ ఎడిటర్

**నల్లమోతు శ్రీధర్**



* జైల్‌బ్రేక్ అంటే.......4
* స్మాల్ థింగ్స్.......5
* పిసి ట్రబుల్‌షూటింగ్.......8
* వైర్‌లెస్ రూటర్ కొనాలా.......10
* తప్పనిసరిగా ఉండాల్సినవి.......11
* క్లౌడ్ స్టోరేజ్ సర్వీసులు.......12
* రిజిస్ట్రీ టిప్స్.......14
* కొత్త ఉత్పత్తులు.......16
* కెమెరా షట్టర్ స్పీడ్.......17
* పిసి హార్డ్‌వేర్.......19
* విండోస్ 8 అడ్వాన్స్‌డ్ టిప్స్ 21
* డిజిటల్ లైఫ్ స్టైల్.......32
* ఎపి డాట్స్ ప్లీజ్ .......33
* ఫొటోషాప్.......36
* సెల్ కాలమ్.......39
* ఇంట్రెస్టింగ్ వెబ్‌సైట్లు.......42
* యూజ్‌ఫుల్ సాఫ్ట్‌వేర్లు.......43
* svchost.exe అన్నిసార్లు ఎందుకు.. 45
* Mac టిప్స్.......46
* విండోస్ గైడ్.......47


## ఈ మనస్సేనా మనం కోరుకున్నది?

మనసుని తడిమి చూడాలని.. ఆ మనసులో స్థిరపడిపోవాలనీ విశ్వప్రయత్నాలూ చేస్తాం. ఆ మనసులో స్థానం దక్కించుకున్న క్షణం ఏదో తెలీని వెలితి వెంటాడడం మొదలవుతుంది. 'ఈ మాత్రం దానికా ఇంతగా తాపత్రయపడింది' అన్న భావనా నిరాసక్తతకు గురిచేస్తుంది. మనం వేచి ఉండడాన్నీ, ఉవ్విళ్లూరడాన్నీ ఆస్వాదించినంతగా అదే ఎదురుచూపు వాస్తవంగా మారిన క్షణాన్ని అణువణువూ ఆనందంతో నింపుకోలేం. ఆత్మీయమైన మనిషిని కలవాలని, ఎన్నో ఊసులు పంచుకోవాలనీ అనుకున్నప్పటి ఊహలు.. అలా కలిశాక మాటలుగా మారక మూగబోతాయి. మనం అభిమానించిన వ్యక్తీ మారలేదు.. వారి పట్ల మన ఆత్మీయతా మారలేదు. కానీ అగాధమంత శూన్యత ఆవరించేసి పొడిపొడి మాటలతో, ఎదుటి మనిషి కంట్లో మనల్ని వెదుక్కునే గందరగోళపు చూపులతో క్షణాల్ని యుగాలుగా గడిపేస్తాం.

మనకు తెలుసు.. మనం అలా కాదని ఉండదలుచుకున్నది! కానీ ఏమీ చెయ్యలేని నిస్సహాయత. మనిషి కళ్ల ముందు మాయమయ్యాక మళ్లీ మనల్ని మనం నిందించుకుంటూనే ఉంటాం.. 'ఈ క్షణం కోసం ఎదురుచూసి ఇలాగా ప్రవర్తించేది' అని! ఇక్కడ మన జీవితంలోని ప్రతీ అనుబంధానికీ ఈ పరిస్థితి వర్తిస్తుంది. ఎదుటి వ్యక్తి మనకు ఎలా ఆత్మీయులు అన్నది పక్కనబెడితే.. బాగా నచ్చిన ఏ వ్యక్తి విషయంలో అయినా మనం ఇలాగే ప్రవర్తిస్తాం.

ఓ మనిషి చుట్టూ తిరుగాడే ఆలోచనల్ని ప్రేమించినంతగా భౌతికంగా ఆ మనిషిని ప్రేమించమేమో! ఏ అనుబంధమైనా కానీయండి.. 'అవతలి వ్యక్తి మన వ్యక్తి' అనే ఆలోచన తెలీని వ్యామోహాన్ని పెంచుతుంది. ఎంతగా ఆ మనిషి గురించి ఆలోచిస్తామో అంతగా ఆ వ్యామోహం పెరిగిపోతుంది. ఆ మనిషి పట్ల వ్యామోహం ఆలోచనల్లో తిరుగాడుతున్న స్థితికీ.. అదే మనిషి భౌతికంగా దగ్గరగా ఉండే స్థితికీ మధ్య సారూప్యమే ఉండదు.

మన ఆలోచనలు అన్నీ ఎదుటి మనిషి మనస్సుని తడిమి చూసే ప్రయత్నం చేస్తాయి.. అదే మనిషి భౌతిక రూపం ఆ మనిషి మనస్సుతో సరిపోలినట్లు అన్పించక సందేహపడతాం. 'మన మనసులో ఉన్న మనిషి ఈ దేహంలో ఉన్న మనిషీ ఒక్కరేనా' అన్న సంధిగ్ధతకి లోనవుతాం.

మన చుట్టూ తిరుగాడే మనుషుల భౌతిక రూపాలకూ, వారి మానసిక స్థితులకూ అస్సలు పోలికే దొరక్క గందరగోళానికి లోనయ్యే ప్రాణాలెన్నో! మనస్సు మనస్సుతోనే సావాసం చేస్తుంది. కానీ భౌతికంగా మాత్రం కలిసి దగ్గరగా గడిపేది దేహాలే. ఆ దేహాల్లో మనం సావాసం చేస్తున్న మనస్సు ఆనవాళ్లు పట్టుకోలేక మనిషికి మానసికంగానూ దూరమయ్యే అభాగ్యులు ఎందరో!

మనస్సులకూ, దేహాలకూ ముడిపెట్టకుండా దేనికది ప్రత్యేకంగా చూసే పరిపక్వత అలవడితే మనుషుల్ని ఆలోచనల్లో ఎంతగా అభిమానిస్తామో భౌతికంగా సాన్నిహిత్యంలో తచ్చాడేటప్పుడూ అంతకంటే ఎక్కువ అభిమానిస్తాం. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలూ, స్నేహాలూ, ప్రేమలూ.. వెదుకులాటల దగ్గర ఆగిపోకపోతే మధురమైన జ్ఞాపకాలకు లోటేం ఉండదు.

మీ

నల్లమోతు శ్రీధర్


కాపీరైట్ నోటీస్: "కంప్యూటర్ ఎరా" తెలుగు పత్రికా, ఈ పత్రికలో ప్రచురించబడే సమాచారంపై కాపీరైట్ హక్కులను 'బండ్ల పబ్లికేషన్స్' సంస్థ కలిగి ఉంది. ప్రింటెడ్, డిజిటల్ రూపాల్లో పునర్ముద్రించినట్లయితే చట్టప్రకారం తీసుకోబడే చర్యలకు బాధ్యులవుతారు. ఇది అధికారిక హెచ్చరిక.



**సంవత్సర చందా రూ.240/-**
**రెండు సంవత్సరాల చందా రూ.400/-**
**విడిప్రతి - రూ.20/-**

సంగ చందాదారులకు ఆపరేటింగ్ సిస్టమ్స్ (రూ.99/-) రెండు సంగ చందాదారులకు కంప్యూటర్ కల్పవృక్షం (రూ.199/-) పూర్తి ఉచితంగా పంపబడుతాయి.

**చందా కట్టడానికి, పాత సంచికలు, కాపీ మిస్ అయినప్పుడు సంప్రదించవలసిన చిరునామా:**

**బండ్లపబ్లికేషన్స్,**
2-2-1130/24/1/D/1,
ఇండియన్ బ్యాంక్ వెనుక, శివమ్ రోడ్,
న్యూనల్లకుంట, హైదరాబాద్-44.
ఫోన్: 27673494, 9963293399

బండ్లపబ్లికేషన్స్ పేరిట డిడి లేదా ఎంఓ పై అడ్రస్‌కు పంపండి

**11వ పేజీలోని సిడిల వివరాలకు ఫోన్: 9000239948**

*Cover Design*
*M.Y. Swamy*


కంప్యూటర్ ఎరా ప్రతీ నెలా రిలీజ్ అయ్యే తేదీలు ఫోన్/మెయిల్ ద్వారా పొందాలంటే మీ వివరాలు **http://computerera.co.in** సైట్‌లో ఇవ్వండి.


FOR SURE SUCCESS READ
విజేత కాంపిటీషన్స్
పక్షపత్రిక రూ.25 సం॥ చందా రూ.500/-
BANDLA PUBLICATIONS,
2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta,
Hyderabad-44. Ph: 27673404, Cell: 9963293399
₹279/-
BOOKS AVAILABLE AT ALL LEADING BOOKSTALLS
పుస్తకాలు కావలసినవారు పుస్తకం ఖరీదుతోపాటు రూ.20(పోస్టేజ్) అదనంగా ఎమ్.ఓ. చేయవలెను.
APPSC GROUP-I MAINS BOOKS
A.P.P.S.C GROUP-I
APPSC GROUP-I MAINS PAPER-I వ్యాసం BOOK-1
APPSC GROUP-I MAINS PAPER-II
APPSC GROUP-I MAINS PAPER-III ఇండియన్ ఆంధ్రప్రదేశ్ ఎకానమీ
APPSC GROUP-I MAINS PAPER-IV
APPSC GROUP-I MAINS PAPER-V
A.P.P.S.C GROUP-I MAINS GENERAL ENGLISH
APPSC GROUP-II BOOKS
జనరల్ స్టడీస్
APPSC GROUP-II
A.P.P.S.C PAPER-III భారతదేశ ఆర్థిక వ్యవస్థ
A.P.P.S.C GROUP-II PAPER-III ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ
A.P.P.S.C GROUP-II జనరల్ స్టడీస్ TOP 26 MODEL PAPERS
A.P.P.S.C GROUP-II PAPER-II TOP 26 MODEL PAPERS
A.P.P.S.C GROUP-II PAPER-III TOP 26 MODEL PAPERS
APPSC GROUP-I MAINS AND GROUP-II ENGLISH MEDIUM BOOKS
APPSC GENERAL STUDIES
APPSC GENERAL STUDIES TOP 75 PREVIOUS PAPERS
APPSC GROUP-I MAINS PAPER-I GENERAL ESSAYS
APPSC GROUP-I MAINS PAPER-IV
SOCIAL & CULTURAL HISTORY OF ANDHRA PRADESH APPSC GROUP-I GROUP-II PRELIMS MAINS
APPSC GROUP-I MAINS & GROUP-II ANDHRA PRADESH ECONOMY
జనరల్ నాలెడ్జ్ 2012

# జైల్‌బ్రేక్ అంటే..



మీకు గానీ, మీ ఫ్రెండ్స్‌కి గానీ iPhone ఏ మోడల్ అయినా ఉంటే ఖచ్చితంగా jailbreak అనే పదం వినే ఉంటారు. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే ఫోన్లని వాడుతున్న వారికి Rooting అనే పదం తెలిసే ఉంటుంది. దాదాపు రూటింగ్‌కి పరిసమానమైన Apple iPhone పదమే 'జైల్‌బ్రేక్'.

## కంపెనీ పరిమితులు తొలగించడం!

ప్రస్తుతం మనకు మార్కెట్లో లభిస్తున్న అన్ని రకాల కంపెనీల టాబ్లెట్లు, ఫోన్లకి Apple, Samsung, HTC వంటి సంస్థలు కెర్నల్ లెవల్‌లో Digital Rights Management (DRM) సాఫ్ట్‌వేర్ల సాయంతో కొన్ని పరిమితుల్ని విధిస్తుంటాయి. iPhoneలను తయారు చేసే ఏపిల్ సంస్థ కూడా ఇలా ఫోన్‌లోని కీలకమైన భాగాలకు యూజర్లకి యాక్సెస్ లేకుండా లాక్ చేసి పెడుతుంది. సహజంగా DRM ద్వారా మన ఫోన్‌లో ఏ సాఫ్ట్‌వేర్లని బడితే వాటిని విచ్చలవిడిగా ఇన్‌స్టాల్ చేయకుండానూ, ఇతర సెక్యూరిటీ పరమైన చిక్కులు రాకుండానూ హద్దులు పెట్టబడుతూ ఉంటాయి. Jailbreaking అంటే ఆయా హద్దులను మనం చెరిపివేయడమే! 'ఇలా చేయడం రిస్క్ కదా..' అని మీకు అన్పించవచ్చు. ఒక్కసారి ఒక కంప్యూటర్‌నే ఉదాహరణగా తీసుకుంటే.. మనం అసెంబుల్డ్ పిసిల్లో మనకు నచ్చిన సాఫ్ట్‌వేర్లని, ఆపరేటింగ్ సిస్టమ్‌లను వేసుకోగలుగుతున్నాం. అలాంటిది ఎంతో ఖరీదుపెట్టి కొన్న ఫోన్లలో కనీసం కొత్తగా మనకు అవసరం అయ్యే ఫాంట్ల లాంటివి కూడా వేసుకోలేని దౌర్భాగ్యపరిస్థితిని ఇలా కంపెనీలు సృష్టిస్తూ ఉంటున్నాయి. అదేమంటే తమ ఫోన్ల పనితీరు మెరుగ్గా ఉండాలంటే.. యూజర్లు తమ ఫోన్లలోని ఆపరేటింగ్ సిస్టమ్‌లోని అంతర్గత భాగాల జోలికి వెళ్లకపోవడమే బెటర్ అని సెలవిస్తుంటాయి.




## JailBreak వల్ల లాభమేమిటి?

మన iPhoneని జైల్‌బ్రేక్ చేయడం ద్వారా మన ఫోన్‌పై మనకు పూర్తి నియంత్రణ లభిస్తుంది. iPhone హోమ్ స్క్రీన్‌ని గమనిస్తే అడుగున dockలో కొన్ని ఐకాన్లు మాత్రమే ఎందుకుండాలి? ఆ యూజర్ ఇంటర్‌ఫేస్‌లో మనం అదనంగా మనం తరచూ ఉపయోగించే అప్లికేషన్ ఐకాన్‌ని ఎందుకు పెట్టుకోలేం? JailBreaking ద్వారా ఇలా యూజర్ ఇంటర్‌ఫేస్‌ని మన ఇష్టానుసారం మార్చుకోవడం మొదలుకుని ఏపిల్ AppStoreలో వివిధ కారణాల వల్ల లభించని అప్లికేషన్లని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం, కావలసిన ఫాంట్లని ఇన్‌స్టాల్ చేసుకోవడం వంటి పనులన్నీ చేసుకోవచ్చు. అంటే మనం ఫోన్ యజమానులం కాబట్టి దానితో పాటు వచ్చిన ఆపరేటింగ్ సిస్టమ్‌లో మనకు నాలెడ్జ్ ఉన్న మేరకు స్వంతరిస్క్ మేర మార్పుల్ని చేసుకునే స్వేచ్ఛ jailbreaking ద్వారా లభిస్తుంది.



## JailBreak నష్టాలు

JailBreakని ఏపిల్ సంస్థ హర్షించదు. మనం ఒక్కసారి jailbreak చేసి ఫోన్‌లో ఉండే iOS ఆపరేటింగ్ సిస్టమ్‌లోకి పూర్తిస్థాయిలో యాక్సెస్‌ని పొందామంటే.. మన ఫోన్ వారెంటీని, సపోర్ట్‌ని వదులుకోవలసిందే. Apple వంటి సెల్‌ఫోన్ కంపెనీలు Airtel, Aircel, Docomo వంటి వివిధ సెల్‌ఫోన్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని చవకగా కాంట్రాక్ట్ క్రింద ఫోన్లని అందించేటప్పుడు ఆయా ఫోన్లలో వేరే SIM కార్డులేమీ కూడా పనిచేయకుండా DRM ద్వారా రక్షణ కల్పించబడి ఉంటుంది. ఇలా SIM Lock వంటి పరిమితుల్ని అధిగమించాలంటే Jailbreak చేయక తప్పదు. ఇలా తన హద్దులను ఉల్లంఘించడం ఏపిల్ సంస్థకు రుచించదు.

అలాగే ఒక్కసారి JailBreak చేయబడిన ఫోన్‌లోకి ఏవైనా అప్లికేషన్లని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి ఇన్‌స్టాల్ చేయాలి. ఎందుకంటే ఆయా అప్లికేషన్లకి ఆపరేటింగ్ సిస్టమ్ కెర్నల్ లెవల్‌లో పూర్తిస్థాయి యాక్సెస్ లభిస్తుంది, వైరస్‌లు, ట్రోజాన్లు వ్యాపించవచ్చు ఇలా! ●

మీ ఇంట్లో వేర్వేరు ఏంగిల్స్‌లో తీసిన ఫొటోలన్నింటినీ ఒకదానికొకటి ఆటోమేటిక్‌గా జతచేసి ఆ ఫొటో చూసేవాళ్లు మీ ఇంట్లో నిజంగా ఉన్న అనుభూతిని పొందేలా తయారుచేసుకోవడం ఎలాగో ఇక్కడ చూడండి. 360 డిగ్రీల కోణంలో ఫొటోల్ని ఇలా చూడవచ్చు: http://goo.gl/zxbSv

## USB డివైజ్‌లను డామేజ్ అవకుండా తొలగించడం!

పెన్ డ్రైవ్‌లు, ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్కుల వంటి USB పరికరాలను System Trayలో లభించే Safely Remove Hardware ఆప్షన్ ద్వారా తొలగించడం కొద్దిగా కష్టమైన పనే. దానికన్నా http://goo.gl/s9tZE అనే లింక్‌లో దొరికే USB Disk Ejector అనే టూల్ సాయంతో వేగంగా సింగిల్ మౌస్ క్లిక్‌తో గానీ, కీబోర్డ్‌పై Enter కీని ప్రెస్ చేయడం ద్వారా గానీ డ్రైవ్‌ని తొలగించొచ్చు.




## TrustedInstaller.exe ప్రాసెస్ వల్ల యూజ్?

విండోస్ Vista, 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లలో మాత్రమే కన్పించే ఈ ఫైల్ Windows Modules Installer సర్వీస్‌కి సంబంధించినది. ఇది విండోస్ అప్‌డేట్ ద్వారా ఆపరేటింగ్ సిస్టమ్‌కి సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్లనీ, ఇతర సిస్టమ్ కాంపొనెంట్‌లను ఇన్‌స్టాల్ చేయడానికీ, వద్దనుకుంటే తొలగించడానికీ పనిచేస్తుంటుంది. అప్‌డేట్లు చేయబడిన తర్వాత ఇది భారీ మొత్తంలో మెమరీని వాడుకుంటుంది.

వివిధ సైట్లలో యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు మళ్లీ మళ్లీ ఎంటర్ చేయాల్సిన పనిలేకుండా Tracking Cookies పనికి వస్తుంటాయి.

# SMALL THINGS

## పనిలో ప్రొడక్టివిటీ సాధించాలనుందా?

కంప్యూటర్ ముందు గంటల తరబడి పనిచేసుకుంటూ వెళ్లేవారిని గమనిం చండి. కాసేపు పక్కకు వస్తే ఎక్కడ పని స్లో అవుతుందేమో అన్న ఉద్దేశంతో




అలాగే మొండిగా పనిచేస్తుంటారు. ఇలా విరామం తీసుకోకుండా సిస్టమ్ మీద పనిచేయడం వల్ల మనం చేసే పనిలో క్వాలిటీ తగ్గిపోతుంది. దానికన్నా మధ్యమధ్యలో బ్రేక్‌లు తీసుకుంటూ పనిచేయడం మంచిది. పని ధ్యాసలో పడిపోయి బ్రేకులు తీసుకోవడం మర్చిపోయే వారికి http://code.google.com/p/5minutebreak/ అనే లింక్‌లో లభించే 5 Minute Break అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది. ఇది సిస్టమ్ ట్రేలో ఐకాన్‌లా వస్తుంది. మనం ఎంతసేపటికి ఓసారి బ్రేక్ తీసుకోవాలనుకుంటున్నామో ఆ వ్యవధిని ఎంచుకుంటే అంత సమయం పూర్తయిన తర్వాత స్క్రీన్‌పై మెసేజ్ వస్తుంది.

## Linuxలో వైరస్‌లు రావా? ఇదీ వాస్తవం!

చాలామంది విండోస్‌కి మాత్రమే వైరస్ వస్తుందని, Linux వాడితే వైరస్ రాదనీ తప్పుడు అభిప్రాయాలు చెప్పుకుంటూ ఉంటారు. నేనే ఓ వైరస్ తయారు చేసే వ్యక్తిని అని కాసేపు అనుకోండి. నేను తయారు చేసిన వైరస్




ద్వారా ఎక్కువమంది బాధపడాలంటే నేను ఎక్కువమంది ఏ ఆపరేటింగ్ సిస్టమ్‌ని వాడుతున్నారో దాన్ని ఎంచుకుంటాను కదా! అంటే ప్రపంచంలో 95% మందికి పైగా Windowsని వాడుతుంటే నేను విండోస్‌ని టార్గెట్ చేసుకుంటానా లేక కేవలం 5% మంది మాత్రమే వాడే Linux, Mac OSX వంటి వాటిని టార్గెట్ చేసుకుంటానా?

దీన్ని బట్టి మీకు ఒక విషయం అర్థమయ్యే ఉంటుంది. వైరస్‌లు చలామణి కావడానికి పాపులారిటీ ముఖ్యం. ఒకవేళ 90% మంది లైనక్స్ వాడితే ఇప్పుడు విండోస్‌లో ఉన్న వైరస్‌ల కన్నా Linuxలో మరిన్ని వైరస్‌లు ఉండొచ్చు. అదీ కాకుండా ఇప్పుడు అనేక cross platform వైరస్‌లు కూడా తయారవుతున్నాయి. అవి అటు విండోస్‌లోనూ, ఇటు linux, Mac OS Xలలోనూ కూడా ఒకేసారి ఒకేరకంగా వ్యాపిస్తూ ఉన్నాయి. అంతేతప్ప వైరస్ సమస్య విండోస్‌దే కాదు.

**స్క్రీన్ సైజ్‌లు మారిపోతున్నాయి..**

మార్చి 2009 వరకూ ప్రపంచవ్యాప్తంగా అధికశాతం మంది పిసి యూజర్లు 1024x768 గరిష్ఠ రిజల్యూషన్‌ని కలిగిన స్క్రీన్లనే వాడేవారు. తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుతం గరిష్ఠంగా అధికశాతం మంది 1366x768, అంత కన్నా ఎక్కువ స్క్రీన్ రిజల్యూషన్లు ఉన్న మోనిటర్లని వాడుతున్నారు. అంటే పరోక్షంగా 720p HD రిజల్యూషన్‌ని కలిగి ఉంటున్నారన్నమాట.

## అనవసరంగా తగులుకున్న టూల్‌బార్ల వంటి వాటికి!

పలు సాఫ్ట్‌వేర్ల ద్వారా మన అనుమతి లేకుండా వచ్చే రకరకాల adware ప్రోగ్రాములు, టూల్‌బార్లు, బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్లు వంటివి సిస్టమ్‌లో పేరుకుపో






## పాస్‌వర్డ్ ఎలాగైనా ఇవ్వొచ్చు..

సాధారణంగా మెయిల్, వివిధ వెబ్‌సైట్ల పాస్‌వర్డ్‌లు Case Sensitiveగా ఉంటుంటాయి. కానీ చాలామంది గమనించని విషయ మేమిటంటే ఫేస్‌బుక్‌లో సైట్‌లో పాస్‌వర్డ్‌లను ఎలాంటి Caseలోనైనా ఇవ్వొచ్చు. ఉదా.కు.. మన పాస్‌వర్డ్ sridhar అనుకుందాం. దాన్ని సెల్‌ఫోన్ల వంటి మొబైల్ డివైజ్‌లలో అయితే Sridhar అని ఎంటర్ చేయొచ్చు, SRIDHAR అని టైప్ చేయొచ్చు లేదా SriDhar అని టైప్ చేసినా పర్వాలేదు.




మీ సెల్‌ఫోన్లు మీ మీదే నిఘా పెడుతున్నాయా? మీరు ఫోన్‌లో చేసేవన్నీ ఇతరులకు చేరవేస్తున్నాయా? ఇది చూడండి: http://goo.gl/JmYEz

పేజ్‌మేకర్‌లో చిన్న ట్రిక్ వల్ల ఒక్కోసారి పేజీల్లోని సమాచారం ఏమీ కన్పించక ఖాళీగా అవుతుంటుంది.

### Reliance ఎర్రర్ వస్తోందా?

Reliance Net Connect డేటాకార్డ్ వాడేవారు నెట్‌కి కనెక్ట్ అవడానికి ప్రయత్నిస్తే ఒక్కోసారి Error 720:A connection to the remote computer could not be established. అనే మెసేజ్ చూపిస్తుంటుంది.




PPP control protocols ఉన్న ఫలంగా సర్వర్ అందుబాటులో లేకపోవడం వల్ల కాన్ఫిగర్ చేయబడకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఓ 5-10 నిముషాలు ఆగి మళ్లీ కనెక్షన్‌ని ప్రయత్నిస్తే మంచిది. లేదా Hybrid Mode నుండి High Speed మోడ్‌కి టెంపరరీగా మారిపోయి తక్కువ స్పీడ్‌లో వాడొచ్చు.

వడం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. ఇలా అవాంఛితంగా సిస్టమ్‌లోకి చొరబడే ప్రోగ్రాముల్ని గుర్తించి తొలగించడానికి http://computerera.co.in/link/adware అనే లింక్‌లో లభించే AdwCleaner అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది. దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేశాక Search అనే బటన్‌ని క్లిక్‌చేసి పనికిమాలిన వాటిని Delete బటన్ ద్వారా తొలగించుకోవచ్చు.

### రెండు రైటర్లలో ఒకేసారి రైట్ చేయొచ్చా?




మన దగ్గర రెండు సిడి/డివిడి రైటర్లు ఉన్నాయనుకుంటే ఒకసారి రెండింటిలోనూ వేర్వేరు డిస్కులను రైట్ చేసే ప్రయత్నం ఎప్పుడైనా చేశారా? రెండూ ఒకేసారి పనిచేయవనే భయమేదైనా ఉంటే అలాంటిదేమీ అవసరం లేదు. మీ C డ్రైవ్‌లో ఖాళీ స్పేస్ రెండు డిస్కులకు సరిపడా ఉండి, 2GB మేరకు కనీసం RAM ఉంటే ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఒకేసారి రెండు రైటర్ల ద్వారా డేటాని రైట్ చేసుకోవచ్చు. Nero ప్రోగ్రామ్‌ని రెండుసార్లు ఓపెన్ చేసి రైటర్‌ని విడివిడిగా ఎంచుకుని రైట్ చేసుకోవడమే!

### Desktop Window Manager తెలుసా?

Windows ఆపరేటింగ్ సిస్టమ్‌లో ప్రతీ విండోకీ Close, Minimize, Maximize అనే బటన్లు చూపించబడుతున్నాయంటే అది DWM.EXE అనే ప్రోగ్రామ్ ద్వారా రన్ అయ్యే డెస్క్‌టాప్ విండో మేనేజర్ అనే ప్రోగ్రామ్ ద్వారానే సాధ్యపడుతోంది. ఎప్పుడైనా ఇవి మాయమైతే రీస్టార్ట్ చేయండి. ●




ఇప్పటికీ వైరస్ వచ్చినపుడు ఫార్మేట్ చేసి విండోస్‌ని ఇన్‌స్టాల్ చేయడం ఎలాగో మీకు తెలియదా? ఇతరులపై ఆధారపడే బదులు 10 నిమిషాల్లో నేర్చుకోండి ఇక్కడ.. http://goo.gl/IBBzQ

### BitLocker‌తో పెన్‌డ్రైవ్ ఎన్‌క్రిప్షన్

పెన్‌డ్రైవ్‌లలో మీరు కాపీ చేసుకునే డేటా ఇతరులు చూడడానికి వీల్లేని రహస్యమైనది అయితే Windows 7 Ultimate ఎడిషన్‌లో లభించే BitLocker ఎన్‌క్రిప్షన్ ద్వారా పెన్‌డ్రైవ్‌లోకి సమా




చారాన్ని కాపాడుకోవచ్చు. అదెలాగంటే పెన్‌డ్రైవ్‌ని USB పోర్ట్‌కి కనెక్ట్ చేసి My Computerలో పెన్‌డ్రైవ్ లెటర్ వచ్చిన వెంటనే దానిపై రైట్‌క్లిక్ చేసి Turn on BitLocker అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. దీంతో ఒక విండో వస్తుంది. అందులో Use a password to unlock the drive అనే ఆప్షన్‌ని టిక్‌చేసి ఆ క్రిందనే మనం సెట్ చేయదలుచుకున్న పాస్‌వర్డ్‌ని టైప్ చేసి Next బటన్‌ని కొట్టండి. దీంతో విండోస్ ఆ పాస్‌వర్డ్ ఒకవేళ మర్చిపోతే ఉపయోగపడే విధంగా దాన్ని Save the recovery key to a file పేరిట పిసిలో ఒక ఫైల్‌లో సేవ్ చేసుకునే ఆప్షన్‌ని అందిస్తుంది. కీని అలా సేవ్ చేసుకున్న తర్వాత మన పెన్‌డ్రైవ్ ఎన్‌క్రిప్షన్ మొదలవుతుంది. పెన్‌డ్రైవ్‌లో ఎక్కువ మొత్తంలో సమాచారం ఉంటే ఎన్‌క్రిప్షన్‌కి ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఎన్‌క్రిప్షన్ పూర్తయిన తర్వాత పెన్‌డ్రైవ్‌ని తొలగించి తిరిగి కనెక్ట్ చేసి పాస్‌వర్డ్ అడగబడుతోందో లేదో ఒకసారి చెక్ చేసుకుంటే సరి!

### వీడియో లిమిటేషన్‌ని ఇలా తొలగించుకోవచ్చు

MegaVideo (www.megavideo.com), MegaUpload వంటి వీడియో షేరింగ్ సైట్లలో ఏ వీడియో అయినా గరిష్టంగా 72 నిముషాలు మాత్రమే ప్లే అవుతుంది. ఆ సమయానికి మించి వీడియోని చూడడానికి వీలుపడదు. ఈ పరిమితి వల్ల మీరు ఇబ్బందిపడుతున్నట్లయితే మీరు Firefox లేదా Google Chrome బ్రౌజర్లలో ఏదో ఒకటి వాడుతుంటే **www.illimitux.net** అనే వెబ్‌సైట్‌లో లభించే ఒక addonని మీ బ్రౌజర్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ఈ పరిమితిని అధిగమించవచ్చు. ఈ addon ద్వారా ఇలా వీడియో స్ట్రీమింగ్ సైట్లలో ఉండే పరిమితి తొలగిపోతుంది.

USB Busలో ఉండే లోపం వల్ల మన పిసిలోని కొన్ని USB Ports కాలక్రమేణా సరిగా పనిచేయకపోవచ్చు.



మీ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే మా పుస్తకాలు PERSONALITY DEVELOPMENT SERIES
విజేతకాంపిటీషన్స్
పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.
2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399
పర్సనాలిటీ డెవలప్‌మెంట్
Rs.119/-
నాయకత్వ నైపుణ్యం
LEADERSHIP
Rs.139/-
మెమొరి ఇంప్రూవ్‌మెంట్
Rs.79/-
గ్రేట్ కొటేషన్స్
Rs. 59/-
బెస్ట్ కొటేషన్స్
Rs. 59/-
Rs. 49/-
సీక్రెట్స్ ఆఫ్ సక్సెస్
Rs. 119/-
Rs.79/-
Rs. 59/-
టెన్షన్ ఫ్రీ టెక్నిక్స్
Tension Free Techniques
Rs.79/-
మైండ్ పవర్
MIND POWER
Rs. 119/-
Rs. 79/-
A JOURNEY TOWARDS PERFECTION
Rs. 39/-
మూడు మెట్లు
Rs. 39/-
Rs. 69/-
వెస్టర్న్ ఫిలాసఫీ
Rs. 139/-
ఇండియన్ ఫిలాసఫీ
Rs.139/-
Rs. 79/-
Rs. 199/-
కంప్యూటర్ల గురించి సమస్తం
లో లభ్యం
మాసపత్రిక రూ.20/-
చందా వివరాలు

# PC Troubleshooting



## కొన్ని సెకండ్లు సిస్టమ్ ఫ్రీజ్ అయితే..?

సీరియస్‌గా ఏదైనా పనిని చేసేటప్పుడు కంప్యూటర్ ఉన్నది ఉన్నట్లు కొన్ని సెకండ్లపాటు అస్సలు స్పందించకుండా freeze అయిపోవడం ఎప్పుడో సారి ప్రతీ ఒక్కరికీ జరుగుతుంది. నాకూ అలా జరిగినప్పుడు Resource Monitor ద్వారా CPU గ్రాఫ్‌ని పరిశీలిస్తే ఎలా ఖాళీలు వచ్చాయో క్రింది చి




త్రంలో గమనించవచ్చు. సహజంగా ఏంటీవైరస్ ప్రోగ్రాములు బ్యాక్‌గ్రౌండ్‌లో స్కాన్ చేస్తూ ఉండడం, Windows Update, పెద్ద పెద్ద గేమ్‌లు, వీడియో రెండరింగ్ వంటివి చేసేటప్పుడు RAM ఉన్న ఫళంగా సరిపోకపోవడం వల్ల విండోస్ తాత్కాలికంగా హార్డ్‌డిస్క్‌లోని కొంత స్పేస్‌ని virtual memoryగా వాడుకోవడానికి ఉపక్రమించినప్పుడు ఇలా జరుగుతుంది.

## Scanner డివైజ్ రెడీగా లేదని ఎర్రర్ వస్తుంటే

డాక్యుమెంట్లని స్కాన్ చేయడానికి స్కానర్‌ని వాడేవారు దానితోపాటు వచ్చే అప్లికేషన్‌లో గానీ, ఫొటోషాప్ వంటి అప్లికేషన్లలో గానీ Import అనే ఆప్షన్ ద్వారా ఏదైనా డాక్యుమెంట్‌ని స్కాన్ చేయడానికి ప్రయత్నిస్తే The device is not ready అనే ఎర్రర్ మెసేజ్ రావచ్చు. ఒకేసారి పలు అప్లికేషన్లు ఒకటే స్కానర్‌ని వాడుకోలేవు. ఇప్పటికే మీరు స్కానర్‌తో పాటు వచ్చిన అప్లికేషన్‌లో స్కాన్ చేయడానికి స్కానర్‌ని రెడీచేసి అదే సమయంలో ఫొటో

**1999లో గూగుల్ ఇలా..**
మనం ప్రతీ చిన్న విషయానికీ వాడే www.google.com సెర్చ్ ఇంజిన్ హోమ్‌పేజీ సరిగ్గా 13 సంవత్సరాల క్రితం ఎలా ఉండేదో ప్రక్క చిత్రంలో చూడొచ్చు.




షాప్ వంటి అప్లికేషన్‌లో import ద్వారా స్కానర్‌ని వాడడానికి ప్రయత్నిస్తే ఈ ఎర్రర్ రావచ్చు. కొన్నిసార్లు స్కానర్ డివైజ్ డ్రైవర్లు సక్రమంగా ఇన్‌స్టాల్ అవకపోవడం వల్లా, లేదా ప్రస్తుతం మనం వాడుతున్న విండోస్ వెర్షన్‌కి




తగిన డ్రైవర్లు వాడకపోవడం వల్లా స్కానర్ పనిచేయదు. అలాంటప్పుడు డ్రైవర్లని తొలగించి సరైన డ్రైవర్లని ఇన్‌స్టాల్ చేయాలి.

## వీడియో ఫైళ్లు మధ్య మధ్యలో అసహ్యంగా..

ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకునే AVI ఫార్మేట్‌కి చెందిన కొన్ని వీడియో ఫైళ్లని ప్లే చేసేటప్పుడు మధ్యమధ్యలో ఫ్రేమ్‌లు జర్క్ అవుతూ, పాడైపోయిన ఫ్రేమ్‌లుగా కన్పిస్తుంటాయి. దీనికి ప్రధాన కారణం frame dropping. మనం డౌన్‌లోడ్ చేసుకున్న ఒరిజినల్ ఫైల్‌లోనే ఇలా ఫ్రేమ్ డ్రాప్స్ ఉండడం వల్ల కావచ్చు, మన నెట్ కనెక్షన్ సరిగ్గా లేకపోవడం వల్ల కొన్ని frames డౌన్






## బ్రౌజర్ ఒక్కటే.. పలు మెయిల్ అకౌంట్లు ఛెక్ చేసుకోవడం

మీరు ఒకటి కంటే ఎక్కువ Gmail అకౌంట్లని కలిగి ఉన్నట్లయితే ప్రతీ అకౌంట్‌లోకీ కొత్తగా మెయిల్స్ ఏమైనా వచ్చాయేమో తనిఖీ చెయ్యడానికి లాగిన్ అవ్వాల్సిన పనిలేకుండా https://addons.mozilla.org/en-US/firefox/addon/3179/ అనే లింక్‌లో Gmail Checker అనే addon లభిస్తోంది. Manage Accounts అనే ఆప్షన్ ద్వారా పలు Gmail అకౌంట్లని దీనిలో కాన్ఫిగర్ చేయవచ్చు. ఓసారి ప్రయత్నించి చూడండి. ఒకటే బ్రౌజర్ సెషన్‌లో పలు Gmail అకౌంట్లకి సంబంధించిన కుకీలు స్టోర్ చేయబడి అన్ని అకౌంట్లలోని మెయిల్స్‌నీ ప్రక్క పక్క టాబ్‌లలో మనం చూసుకోవచ్చు దీనిద్వారా!




మీకు ఫొటోషాప్ రాకపోయినా మీ ఫొటోలపై ఎంత ఈజీగా టెక్స్ట్ ఎఫెక్టులు సృష్టించుకోవచ్చో మీరే చూడండి ఇక్కడ : http://goo.gl/40GyV

Acronis True Image ఒక వెర్షన్‌లో తీసుకున్న పార్టీషన్ బ్యాకప్‌ని వేరే వెర్షన్ బూటబుల్ సిడితో వాడకండి.

**ఓపెనైన ట్యాబ్‌లన్నీ బుక్‌మార్క్‌గా..**

Firefox వాడేవారు కేవలం ఒకే వెబ్‌పైట్‌ని కాకుండా ప్రస్తుతం ఓపెన్ అయి ఉన్న టాబ్‌లన్నీ ఒకేసారి ఒక bookmark ఫోల్డర్‌గా సేవ్ చేసుకోవచ్చు. దీని కోసం ఏదైనా టాబ్‌పై రైట్‌క్లిక్ చేసి Bookmark All Tabs అనే ఆప్షన్‌ని ఎంచుకుంటే ఫోల్డర్ పేరుని టైప్ చేయమని మెసేజ్ వస్తుంది.




లోడ్ అవకుండా నిలిచిపోవడం కావచ్చు జరుగుతూ ఉంటుంది. ఎక్కువగా ఈ సమస్య AVI ఫైళ్ల విషయంలోనే జరుగుతుంది. మీరూ ఇదే సమస్యతో బాధపడుతుంటే అలా frame dropలతో కూడిన వీడియో ఫైళ్లని సరిచేసుకోవడానికి http://divxrepair.sourceforge.net/ అనే లింక్‌లో లభించే DivX Repair అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది. మన కంప్యూటర్లో ఉన్న ఒక avi వీడియోని సెలెక్ట్ చేసుకుంటే అందులోని frame dropలను ఇది తొలగించి అంతా సవ్యంగా ఉన్న వీడియోగా సేవ్ చేస్తుంది.

## docx, xlsx ఫార్మేట్లు పాత ఆఫీస్ వెర్షన్లలో ఇలా..

ఫైళ్ల సైజ్ తక్కువగా ఉండడం కోసం ఫైళ్ల సెక్యూరిటీ, రిలయబిలిటీ మెరుగ్గా ఉండడం కోసం మైక్రోసాఫ్ట్ సంస్థ Office 2007, 2010 వెర్షన్లలో docx, xlsx.. వంటి కొత్త ఫైల్ ఫార్మేట్లని వాడుకలోకి తెచ్చింది.




అయితే ఈ కొత్త వెర్షన్లలో తయారు చేసుకున్న డాక్యుమెంట్లు Office 97, 2003 వంటి పాత వెర్షన్లలో ఓపెన్ అవ్వవు. అలాంటప్పుడు కొన్ని viewerలు ఉన్నా వాటికన్నా మెరుగ్గా మైక్రోసాఫ్ట్ సంస్థ స్వయంగా http://computerera.co.in/link/officecompt అనే లింక్‌లో Compatibility Pack అనే ఉచిత సాఫ్ట్‌వేర్‌ని అందిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుంటే కొత్త వెర్షన్ల ఫైళ్లు పాత ఆఫీస్ సూట్లలో ఓపెన్ అవుతాయి.

## వైరస్‌లు సిస్టమ్ పర్మిషన్లని మార్చేశాయా?

కొన్ని వైరస్‌లు మన కంప్యూటర్లో మనం ఏ ఇతర సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేసుకోకుండా పర్మిషన్లని మార్చేస్తూ ఉంటాయి. ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్లు ఆయా వైరస్‌లను తొలగించినా అలా మార్చబడిన పర్మిషన్లని మాత్రం మామూలు స్థితికి తీసుకురాకపోవడం వల్ల ప్రోగ్రాముల్ని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ఎర్రర్ మెసేజ్‌లు వస్తుంటాయి. అలాంటప్పుడు http://computerera.co.in/permissions.zip అనే లింక్ నుండి ఓ జిప్ ఫైల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని రన్ చేసి ప్రక్క చిత్రంలోని విధంగా Go అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే ఇది మన విండోస్‌లో ఏవైనా పర్మిషన్లు వైరస్‌ల చేత మార్చబడి ఉంటే వాటన్నింటినీ డీఫాల్ట్ స్థాయికి reset చేసి కంప్యూటర్‌ని తిరిగి యథాతథంగా చేస్తుంది. ●




**Windows XP, Vista, 7 అడ్మినిస్ట్రేటర్ పాస్‌వర్డ్ మర్చిపోయారా.. పూలిష్‌గా ఫార్మేట్ చేయకండి.. 10 నిమిషాల్లో రీసెట్ చేయడమెలాగో ఈ వీడియోలో చూపించాం.. http:goo.gl/ZcQNG**

## మీ లాప్‌టాప్ లుక్ ఇలా మారిపోతుంది..

మీ లాప్‌టాప్‌ని ఆకర్షణీయంగా మలుచుకోవడానికి పలు రకాల skinలు మనకు లభిస్తుంటాయి. ఇవి బయట కంప్యూటర్ షాపుల్లో ఉంటాయి లేదా ebay.in వంటి వెబ్‌సైట్లలో వెదికి ఆర్డర్‌చేసి



తెప్పించుకోవచ్చు. లేదా ఇప్పుడు చెప్పబోయే వెబ్‌సైట్లలోనూ పలు రకాల లాప్‌టాప్ స్కిన్‌లు లభిస్తుంటాయి. www.skynmobile.com/laptop-skins/index.html అనే వెబ్‌సైట్‌నే తీసుకుంటే ఇందులో ఎక్కువగా మహిళలు ఇష్టపడే రంగుల్లో స్కిన్‌లు లభిస్తుంటాయి. 14, 15" అంగుళాల లాప్‌టాప్‌లకు సరిపడే సైజుల్లో ఇవి లభిస్తాయి. అలాగే www.gelaskins.com అనే వెబ్‌సైట్‌లో డిజిటల్ ఆర్ట్, ఫొటోగ్రఫీ వంటి వివిధ విభాగాల క్రింద పలు స్కిన్‌లు లభిస్తున్నాయి. ఈ సైట్‌లో మీ మొబైల్ ఫోన్లు, MP3 ప్లేయర్లు, XBox, PS3 వంటి గేమింగ్ కన్సోళ్లపై అంటించుకోగలిగే స్కిన్‌లు కూడా ఉంటాయి. నచ్చిన స్కిన్‌ని ఎంపిక చేసుకుని తెప్పించుకున్న తర్వాత దాన్ని జాగ్రత్తగా ఎలాంటి ఎయిర్ బబుల్స్ రాకుండా లాప్‌టాప్‌కి పైనా, క్రిందా అంటించడమే!

## ఫేస్‌బుక్ అకౌంట్ తీసేయాలనుకుంటే..

ఫేస్‌బుక్‌ని ఎక్కువగా వాడుతున్న వారు ఏ కారణం చేతైనా దాని అకౌంట్‌ని పర్మినెంట్‌గా డిలీట్ చేయదలుచుకుంటే http://tinyurl.com/6rezxv అనే లింకుని ఓపెన్ చేసి అకౌంట్ డిలీషన్ కోసం రిక్వెస్ట్‌ని పెట్టవలసి ఉంటుంది. అయితే ఇలా రిక్వెస్ట్ పెట్టిన తర్వాత దాదాపు 15 రోజులు మొదలుకుని నెలరోజుల లోపల అకౌంట్ డిలీట్ చేయబడుతుంది. అయితే ఈలోపల మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ పిసి నుండి గానీ, మొబైల్ ఫోన్ ద్వారా గానీ మన ఫేస్‌బుక్ అకౌంట్‌లోకి లాగిన్ అవడానికి ప్రయత్నించకూడదు. అలా ప్రయత్నిస్తే మన రిక్వెస్ట్ తిరస్కరించబడుతుంది, facebook అకౌంట్ అలాగే కొనసాగుతుంది. కాబట్టి రిక్వెస్ట్ పెట్టిన తర్వాత ఓ రెండు నెలల వరకూ దాని జోలికి వెళ్లకండి.

**RAM Rush అనే ప్రోగ్రామ్ ఎప్పటికప్పుడు రామ్‌ని క్లీన్ చేసి వేగంగా పనిచేసేలా చూస్తుంటుంది.**

# వైర్‌లెస్ రూటర్ కొనాలా?

ఇంటర్నెట్ కనెక్షన్‌ని పిసి, లాప్‌టాప్, మొబైల్, టివిలకు మధ్య షేర్ చేసుకోవడానికి వైర్‌లెస్ రూటర్‌ని కొనేవాళ్ల సంఖ్య ఎక్కువైంది. రూటర్‌ని కొనేటప్పుడు అందరికీ సవాలక్ష సందేహాలు! అందరి కోరికలూ మాత్రం ఒకటే ఎక్కువ దూరం సిగ్నల్ లభించడం.. ఎక్కువ స్పీడ్ రావడం! అయితే అందరూ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే వైర్‌లెస్ రూటర్లు ఎంత శక్తివంతమైనా, ఎంత ఖరీదైనవైనా అనేక




బాహ్యపరిస్థితులను బట్టి వాటి పనితీరు ఆధారపడి ఉంటుంది. ఒకే ఇంట్లో ఒక రూమ్‌లో సిగ్నల్ బాగా వస్తోందనీ, మరో రూమ్‌లో అస్సలు సిగ్నలే రావట్లేదని కొందరు చెప్తుంటారు. నెట్‌వర్క్‌లో చోటుచేసుకునే అవాంతరాలు, గదులకు మధ్య ఉండే గోడలు, ఫ్రీక్వెన్సీ ఇబ్బందులు వగైరా పలు కారణాల వల్ల వైర్‌లెస్ రూటర్ల రేంజ్, వేగం తగ్గుతూ ఉంటుంది.

## Single Band కొనాలా? Dual Band కొనాలా?

వైర్‌లెస్ రూటర్లలో 2.4 GHz, 5 GHz అని రెండు రకాల bandలు దొరుకుతుంటాయి. మీ ఇంట్లో Smart TV, XBox, PS3 వంటి గేమింగ్ కన్సోళ్లు ఉండి వాటికి నెట్ కనెక్షన్‌ని షేర్ చేయవలసి వస్తే 5 GHz ఫ్రీక్వెన్సీ కలిగిన




dual band వైర్‌లెస్ రూటర్‌ని తీసుకోవడం మంచిది. స్ట్రీమింగ్ వీడియోల్ని, గేమ్‌లను ఆడడానికి ఇది మెరుగ్గా ఉంటుంది. కేవలం లాప్‌టాప్, మొబైల్ ఫోన్లు వంటి వాటికి మాత్రమే నెట్‌ని షేర్ చేసుకోవడానికి మీరు రూటర్‌ని కొంటుంటే 2.4 GHz ఫ్రీక్వెన్సీ కలిగిన single band రూటర్ సరిపోతుంది. 5 GHz ఫ్రీక్వెన్సీ కలిగిన dual band రూటర్ల విషయంలో అతి పెద్ద అసౌకర్యం ఏమిటంటే ఎక్కువ దూరం ఇవి సిగ్నల్ స్ట్రెంగ్త్‌ని అందించలేవు.

## ఏ స్టాండర్డ్ మెరుగైనది?




రూటర్లలో మళ్లీ IEEE 802.11a, 11.b, 11g, 11n వంటి పలు రకాల స్టాండర్డ్‌లు లభిస్తుంటాయి. రూటర్‌ని కొనడానికి షాప్‌కి వెళ్లిన వారికి అస్సలు ఇవేంటో అర్థం కాదు. షాపు వాళ్లని అడిగినా వాళ్లూ నోటికి వచ్చింది చెప్పేసి కన్విన్స్ చేసేస్తారు. వీటిలో 11a, 11b




స్టాండర్లు దాదాపు ఒకేసారి వాడుకలోకి వచ్చాయి. 802.11a స్టాండర్డ్ అనేది 802.11b స్టాండర్డ్ కన్నా ఎక్కువ ఫ్రీక్వెన్సీలో పనిచేయగలిగినా సిగ్నల్ విషయంలో చాలా సమస్యలు ఈ స్టాండర్డ్‌కి తలెత్తుతూ ఉంటాయి. దీంతో సిగ్నల్ లభించే రేంజ్ కూడా కేవలం 25-75 మీటర్ల మధ్యనే లభిస్తుంది. అయితే 11b స్టాండర్డ్ రూటర్లలో లభించే 11Mbps కన్నా 11a స్టాండర్డ్‌లో ఎక్కువగా (అంటే 54 Mbps) ట్రాన్స్‌ఫర్ రేట్ లభిస్తుంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం మన నెట్ కనెక్షన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నా సగటున 512 Kbps నుండి 1 Mbpsకి మించి లభించట్లేదు. అలాంటప్పుడు రూటర్లు కొనేటప్పుడు ట్రాన్స్‌ఫర్ రేట్ కన్నా సిగ్నల్ స్ట్రెంగ్త్, రేంజ్ ముఖ్యమని భావించండి. 802.11g స్టాండర్డ్ వైర్‌లెస్ రూటర్లు 54 Mbps ట్రాన్స్‌ఫర్ రేట్‌ని, 25-120 మీటర్ల రేంజ్‌ని అందిస్తాయి, అదే అన్నింటికంటే మెరుగ్గా 802.11n స్టాండర్డ్‌కి చెందిన రూటర్లు 50 నుండి 125 మీటర్ల వరకూ రేంజ్ అందిస్తాయి.

## అదనంగా ఎలాంటి ఆప్షన్లు ఉంటున్నాయి?

కొద్దిగా ఖరీదైన వైర్‌లెస్ రూటర్లలో పేరెంటల్ కంట్రోల్ మొదలుకుని, port forwarding, ఫైర్‌వాల్ సదుపాయం వంటి పలు రకాల ఆప్షన్లు లభిస్తుంటాయి. ప్రతీ రూటర్‌ని ఓ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పోల్చొచ్చు. రూటర్‌పై చిప్‌లో అమర్చబడే firmwareలో ఇలాంటి ఎన్నో అద్భుతమైన ప్రోగ్రాములు నిక్షిప్తం చేయబడి ఉంటాయి. సో ఖరీదైన రూటర్లని కొంటున్నప్పుడు ఆయా మోడళ్లలో ఏయే సదుపాయాలు అందించబడుతున్నాయో ముందుగా స్టడీ చేసిన తర్వాత నిర్ణయం తీసుకోవడం మంచిది. ●

**వీడియో టిప్:** గూగుల్‌లో ఫొటోల కోసం వెదుకుతుంటే అశ్లీల ఫొటోలు కన్పిస్తూ చిన్న పిల్లలున్న మీ కుటుంబాన్ని ఇబ్బందికి గురిచేస్తున్నాయా? అయితే ఇకపై అశ్లీల ఫలితాలు కన్పించకుండా ఇలా లాక్ చేసుకోండి. ఈ లింక్ ఓపెన్ చేయండి: http://goo.gl/zFD7S

### ఏ సింబల్ దేనికి?

వివిధ సందర్భాల్లో పలురకాల గుర్తులు ఉపయోగించబడుతూ ఉంటాయి. అలాంటి గుర్తులు అన్నింటినీ ఒకచోట పొందుపరచడంతో పాటు వాటిని హైక్వాలిటీ .svg ఫార్మేట్‌కి చెందిన క్లిప్‌ఆర్ట్‌లుగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి www.thenounproject.com అనే వెబ్‌సైట్ వీలు కల్పిస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త గుర్తులు ఈ సైట్‌లో వచ్చి చేరుతుంటాయి. వీటిని ఉచితంగా వాడుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



### క్రోమ్ బ్రౌజర్‌లో వెబ్‌సైట్లకి ఫాంట్ పరిమాణం పెద్దదిగా..

కొన్ని వెబ్‌పేజీల్లో అక్షరాలు బాగా చిన్నవిగా ఉండడం వల్ల వాటిలోని సమాచారం చదవడానికి కష్టంగా ఉంటుంది. అలాంటప్పుడు Ctrlని పట్టుకుని మౌస్ వీల్‌ని పైకి జరిపి ఫొటోలతో సహా మొత్తం సైజ్ పెంచుకోవడం కాకుండా Minimum Font అనే గూగుల్ క్రోమ్ ఎక్స్‌టెన్షన్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని కేవలం టెక్స్ట్ వరకూ కావలసిన మేర సైజ్ పెంచొచ్చు.

FLV Meta Data Injector అనే ప్రోగ్రామ్ సాయంతో కరప్ట్ అయిన FLV ఫైళ్లు ప్లే అయ్యేలా చూడవచ్చు.

# రూ. 4,200 విలువైన 15 డిస్కులు రూ. 1,000 మాత్రమే

**75% off**

**కొద్దిరోజులు మాత్రమే!**

**12** గంటలకు పైగా తెలుగులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన [illegible] వీడియో లెసన్స్, కంప్యూటర్‌ని వాడే ప్రతీ ఒక్కరి వద్దా ఉండాల్సిన 1,375 అద్భుతమైన సాఫ్ట్‌వేర్లు [illegible] 500కి పైగా పవర్ పాయింట్ టెంప్లేట్లు, ఆండ్రాయిడ్ ఫోన్లు/టాబ్లెట్లని వాడేవారికి పనికొచ్చే [illegible] ఇలా, 3,500 ఇంగ్లీష్ ఫాంట్లు, లోగోలు, క్లిప్‌ఆర్ట్‌లు, ఫిల్టర్లు వంటివన్నీ కలిపి 'కంప్యూటర్ ఎరా' ఇప్పటివరకూ విడుదల చేసిన మొత్తం 16 డిస్కుల్లోని డేటా మొత్తం 5 డివిడిలు, 5 సిడిలుగా మొత్తం కలిపి 10 డిస్కుల్ని రూ. 1,000కి మాత్రమే, మే 31 వరకూ లిమిటెడ్ పీరియడ్ ఆఫర్‌గా అందించబడుతోంది.

### ఆఫర్‌లో మీరు పొందేవి ఇవి:

1. యుటిలిటీస్ (1) - రూ. 250
2. యుటిలిటీస్ (2) - రూ. 250
3. సిస్టమ్ టూల్స్ - రూ. 250
4. మల్టీమీడియా - రూ. 250
5. గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్ - రూ. 250
6. వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్ - రూ. 300 (పైవన్నీ కలిపి ఒక డివిడిగా వస్తాయి)
7. ఫొటోషాప్ PSD కలెక్షన్ 1 డివిడి- రూ. 300
8. రిజిస్ట్రీ టిప్స్ వీడియో సిడి - రూ. 300
9. DTP స్పెషల్ సిడి - రూ. 250
10. సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ల సిడి రూ. 300
11. కంప్యూటర్ టిప్స్ వీడియో డివిడి - పార్ట్ 1 HD - రూ. 300
12. కంప్యూటర్ టిప్స్ వీడియో డివిడి - పార్ట్ 2 HD - రూ. 300
13. 500+ పవర్‌పాయింట్ టెంప్లేట్ల సిడి - రూ. 300
14. After Effects అద్భుతమైన ప్రాజెక్ట్‌లు డివిడి 1- రూ. 300
15. ఆండ్రాయిడ్ ఫోన్ల కోసం అప్లికేషన్లు, గేమ్‌లు - రూ. 300

**మొత్తం రూ. 4,200. మే 15 లోపు రూ. 1000 మాత్రమే**

### ఎందుకింత భారీ డిస్కౌంట్..?

ప్రతీ సిసి యూజర్ [illegible] ప్రతీ పైసాకి పదిరెట్లు అధికంగా సమాచారం ఇవ్వడం 2001 నుండి [illegible] ఈ 15 డిస్కుల తయారీకి ఎన్నో నెలలు కష్టపడ్డామన్నది.. నేటివి వాడే వారికి [illegible] అవుతుంది. అంత అద్భుతమైన కలెక్షన్ ఏ ఒక్కరూ మిస్ కాకూడదన్న ఉద్దేశంతో మే 31, 2012 వరకూ డిస్కౌంటిచ్చి రూ.1000 రూపాయలకే అందిస్తున్నాం. [illegible]computerera.co.in సైట్‌లో పేరు, మెయిల్ ఐడి ఇచ్చిన వారికే మార్చి 13-20 [illegible] ఈ ఆఫర్ ముందు అనుకున్నాం. ఆ ప్రకారం మార్చి 20కి ఆఫర్ క్లోజైంది కూడా! [illegible] మ్యాగజైన్ రీడర్లందరికీ ఈ విషయం తెలియదు కాబట్టి ఆఫర్‌ని ఇలా మ్యాగజైన్ ద్వారా [illegible] వచ్చింది. మే 15 తర్వాత ఒరిజినల్ ధరలు వర్తిస్తాయి.

### ఎలా తెప్పించుకోవాలి?

రూ. 1,000తో పాటు రూ. 25/- (బ్యాంక్ ఛార్జీల కోసం) కలిపి మొత్తం రూ. 1,025 మీకు దగ్గర్లో ఉన్న SBI బ్యాంక్ బ్రాంచ్‌కి వెళ్లి.. Sridhar Rao (Account Number: [illegible]472378) అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి బ్యాంక్ నుండి బయటకు వచ్చిన వెంటనే [illegible]239948 అనే నెంబర్‌కి కాల్ చేసి చెప్తే మీ అడ్రస్ తీసుకుని ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా 48-72 గంటల్లో డివిడి/సిడిలను డిస్పాచ్ చేస్తాం. మీ ఆన్‌లైన్ [illegible] నుండి ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు.

**Don't Miss This Limited OFFER..**




## సైడ్‌బార్‌లోకి ఫోల్డర్లు

మనకు Windows Explorerలో ఎలాగైతే వివిధ డ్రైవ్‌ల షార్ట్‌కట్‌లు ఎడమచేతి వైపు ఉంటాయో Mac OS Xలో నూ Finder ప్రోగ్రామ్‌లో మనం తరచూ వాడే ఫోల్డర్లని, అప్లికేషన్లని క్రింది చిత్రంలోని విధంగా సులభంగా అందుబాటులో ఉండే విధంగా అమర్చుకోవచ్చు. డెస్క్‌టాప్‌పై ఉన్న ఫోల్డర్‌ని గానీ, Finderలో ఉన్నప్పుడు వివిధ డ్రైవ్‌లలో ఉన్న ఫోల్డర్లని కానీ సింపుల్‌గా మౌస్‌తో sidebarలో ఏ ప్రదేశానికైతే కావాలో అక్కడికి డ్రాగ్ చేసి drop చేస్తే సరిపోతుంది. అలాగే మనం ఎక్కువ వాడే అప్లికేషన్ల ఐకాన్లని Finder టూల్‌బార్ మీదకు డ్రాగ్ చేసి వాటిని అందుబాటులో ఉంచుకోవచ్చు.




## డేటాని ఎన్‌క్రిప్ట్ చేసి రక్షించుకోవచ్చు ఇలా..




[illegible] డేటాని ఇతరులు దుర్వినియోగం చేయకుండా ఉండడం కోసం ఎన్‌క్రిప్ట్ చేసుకోవడం ఎల్లప్పుడూ శ్రేయస్కరం అన్న విషయం తెలిసిందే కదా! Mac OS X వాడేవారి కోసం FireWard DES అనే అద్భుతమైన ఎన్‌క్రిప్షన్ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. దీన్ని AppStore నుండి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత ఓపెన్ చేసి మనం ఎన్‌క్రిప్ట్ చేయదలుచుకున్న ఫైళ్లు, ఫోల్డర్లని సింపుల్‌గా ఈ ప్రోగ్రామ్‌లోకి మౌస్‌తో డ్రాగ్ చేసి వదిలితే సరిపోతుంది. వెంటనే ఆ ఫోల్డర్‌ని ఏ పాస్‌వర్డ్‌తో ఎన్‌క్రిప్ట్ చేయమంటారు అని పాస్‌వర్డ్‌ని అడుగుతుంది. అలా పాస్‌వర్డ్‌ని ఎంటర్ చేసేటప్పుడు పక్కనే ఉండే [illegible] key బొమ్మని ప్రెస్ చేస్తే బలమైన పాస్‌వర్డ్‌లు randomగా మనకు [illegible]. పాస్‌వర్డ్‌ని ఎంచుకుని ఆ క్రిందనే Verify ఫీల్డ్‌లో దాన్ని [illegible] ఎంటర్ చేసిన తర్వాత చివరిగా Encrypt అనే బటన్‌ని ప్రెస్ చేయడమే [illegible]. ఆ ఫోల్డర్ ఇక పూర్తి సురక్షితంగా ఉంటుంది.

FileZilla అనే ఉచిత FTP క్లయింట్ ఎప్పటికప్పుడు [illegible] వెర్షన్లతో విడుదల చేయబడుతోంది.

# క్లౌడ్ స్టోరేజ్ సర్వీసులు

జీబిల కొద్దీ ఫైళ్లని ఉచితంగా భద్రపరుచుకోవడానికి ద్వారాలు తెరుచుకుంటూనే ఉన్నాయి. మొన్నటి వరకూ Dropbox, SkyDrive, Sugar Sync, Box.net.. ఇప్పుడు తాజాగా Google Drive ప్రస్తుతానికైతే మన ఇంటర్నెట్ కనెక్షన్ స్పీడ్‌లు సరిగ్గా లేకపోయినా ఇంటర్నెట్‌లో మనకు అన్ని సర్వీసులూ కలిపి 100 GB వరకూ స్టోరేజ్‌ని పొందే వీలు మాత్రం కలుగుతోంది. ఈ నేపధ్యంలో వివిధ Cloud Storage సర్వీసుల సదుపాయాలు చూద్దాం.

## ఏది ఎంతెంత స్పేస్..?




ఇటీవలే అందుబాటులోకి వచ్చిన Google Drive 5GB మొత్తంలో ప్రతీ యూజర్ అకౌంట్‌కీ స్టోరేజ్ స్పేస్‌ని ఉచితంగా అందిస్తోంది. అదే Dropbox అయితే కేవలం 2GBనే అందిస్తోంది. ఆండ్రాయిడ్, iPhone వంటి ఫోన్లలో క్లయింట్ సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని వాటి ద్వారా సెల్‌లోని ఫొటోల్ని అప్‌లోడ్ చేస్తున్నా, లేదా ఫ్రెండ్స్‌కి రిఫరెన్స్ ఇచ్చినా అదనంగా కొద్ది మొత్తంలో స్పేస్‌ని పెంచుకుంటూ పోతోంది. మైక్రోసాఫ్ట్ Skydrive ప్రస్తుతం పాత యూజర్లకి (పరిమిత కాలానికి) 25GB స్టోరేజ్‌ని అందిస్తోంది, కొత్త యూజర్లకి అయితే 7GB మొత్తంలో ఉచిత స్టోరేజ్ స్పేస్‌ని అందిస్తోంది. అలాగే SugarSync సర్వీస్ 5GB స్పేస్‌ని, Box.net




సర్వీస్ 5GB స్పేస్‌ని అందిస్తూ ఉన్నాయి. Box.net కొద్దిరోజుల క్రితం తన ఆండ్రాయిడ్ క్లయింట్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకున్న వారికోసం




50 GB వరకూ లైఫ్‌టైమ్ ఉచిత స్టోరేజ్ స్పేస్‌ని అందించింది.

## అప్పుడప్పుడు ఆఫర్లు వస్తుంటాయి.. పోతుంటాయి!

నిన్నమొన్నటి వరకూ Dropbox చాలా పాపులర్ సర్వీస్‌గా ఎక్కువమంది చే వాడబడేది. ప్రస్తుతం అన్ని సర్వీసులూ పోటాపోటీగా ఆఫర్లని అందిస్తూ ఉన్న తరుణంలో అదనంగా స్టోరేజ్ కల్పిస్తూ మధ్యమధ్యలో కంప్యూటర్ యూజర్లని తమ వైపుకి తిప్పుకోవడం కోసం ప్రతీ cloud storage సర్వీస్ రకరకాల ఆఫర్లని అందిస్తూ ఉంటోంది. పైన నేను box.netలో 50GB స్టోరేజ్‌ని పొందగలిగింది ఆ పద్ధతి ద్వారానే! అలాగే Microsoft SkyDrive విషయంలో కూడా నా అకౌంట్‌కి 25 GB స్టోరేజ్ లభించడాన్ని ప్రక్క కాలమ్‌లోని చిత్రంలో మీరు గమనించవచ్చు. సో ఆఫర్లని గమనిస్తుండండి.

## అదనపు సదుపాయాలూ ముఖ్యమే!

మనం మన cloud spaceలోని ఏకంగా ఒక ఫోల్డర్‌ని ఇతరులతో షేర్ చేసుకోదలుచుకున్నప్పుడు Shared Folder సదుపాయాన్ని అన్ని సర్వీసులూ అందిస్తున్నాయి. షేర్డ్ ఫోల్డర్లని అదనపు పర్మిషన్లు, పాస్‌వర్డ్‌లతో Google Drive, SugarSync, Box.Net సర్వీసులు మాత్రమే అందిస్తున్నాయి.




Google Driveలో గరిష్ట ఫైల్‌సైజ్ 10 GB, SkyDriveలో 2GB, అదే Box.netలో అయితే కేవలం 25MB మాత్రమే అనుమతించబడుతూ ఉంది. ●

శాంసంగ్ వంటి మంచి కంపెనీ నుండి ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో Wi-Fi, 3G, GPS, 5 MP కెమెరా వంటి అన్ని సదుపాయాలతో పాటు తెలుగు వెబ్‌సైట్లు చూపిస్తూ, తెలుగులో టైప్ చేసుకోగలిగే వీలుగల ఫోను తక్కువ ధరకే లభిస్తోంది ఇక్కడ చూడండి.. http://goo.gl/HfWOd

## బ్లూటూత్ మాదిరి ఫైల్ ట్రాన్స్‌ఫర్ ఇలా..

చాలామంది పిసి యూజర్లు Wi-Fiలో బ్లూటూత్ మాదిరిగా ఫైల్ ట్రాన్స్‌ఫర్ సదుపాయం లేదని ఆందోళన చెందుతుంటారు. Wi-Fiలో నెట్‌వర్క్‌లో షేర్ చేయడం ద్వారా ఏకంగా డ్రైవ్‌లనే ఒక డివైజ్ నుండి మరో డివైజ్‌లో పొందవచ్చు.




## పిసి షట్‌డౌన్ అవకుండా ఇబ్బంది పెడుతుంటే..

మీ విండోస్ ఇలా సమస్య పెడుతుంటే Control Panel> System>Advanced System Settings>Advanced బాక్స్‌లో Performance వద్ద ఉండే Settings అనే బటన్‌ని క్లిక్ చేసి వెంటనే వచ్చే బాక్స్‌లో మళ్లీ Advanced అనే విభాగంలో Virtual Memory సెట్టింగుల ఆ మెమరీని క్లియర్ చేసి రీస్టార్ట్ చేసి తిరిగి వర్చ్యువల్ మెమరీ సెట్‌చేస్తే సరి!

AxBan అనే ప్రోగ్రామ్ సాయంతో మన కంప్యూటర్లో ప్రమాదకరమైన ActiveX కంట్రోళ్లని గుర్తించవచ్చు.

విజేతకాంపిటీషన్స్

# DIETCET ENTRANCE BOOKS




₹ 299




₹ 99

## SURE SUCCESS READ




₹ 349




₹ 99

**విజేతకాంపిటీషన్స్**

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/-
అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta,
Hyderabad-500 044. Phone: 27673[illegible], 27626336 Cell : 9963293399

M. Ruthvik

# REGISTRY TIPS

## Windows Update సెట్టింగులన్నీ ఇక్కడ..

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ఎప్పటికప్పుడు సరైన కండిషన్‌లో ఉండాలంటే Windows Update చేస్తుండాలన్న విషయం తెలిసిందే కదా! Windows Updateకి సంబంధించిన ముఖ్యమైన సెట్టింగులు అన్నీ రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE_Software\Microsoft\Windows\Current Version\




WindowsUpdate\Auto Update అనే విభాగంలో కన్పిస్తాయి. Auto Update ఎనేబుల్ చేయబడితే AUOptionsకి 1 అనే విలువ ఉంటుంది. రికమండెడ్ అప్‌డేట్లకు సంబంధించిన సెట్టింగులు, Force Reboot అనే ఆప్షన్లు అన్నీ ఇక్కడే తగిన విలువలతో లభిస్తుంటాయి.

## Firewall ఎనేబుల్, డిసేబుల్!

Win XP, Vista, 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లలో ఇంటర్నెట్ నుండి మన కంప్యూటర్లోకి చొరబడే ప్రమాదకరమైన అంశాల్ని బ్లాక్ చేయడానికి పనికొచ్చే inbound firewall లభిస్తుందన్న విషయం తెలిసిందే కదా! దీన్ని రిజిస్ట్రీ ద్వారా కూడా ఎనేబుల్, డిసేబుల్ చేసుకోవచ్చు. Run బాక్స్‌లో regedit అని




### మీరు నెట్ కోల్పోబోతున్నారా?




DNS Changer అనే మాల్‌వేర్ ప్రపంచవ్యాప్తంగా చాలామంది కంప్యూటర్లలో తిష్ట వేసుకుని ఉంది. ఈ మాల్‌వేర్ సృష్టికర్తలైన పలువురు హ్యాకర్లకి అడ్డుకట్ట వేయడంలో భాగంగా జూలై 9, 2012న FBI కొన్ని చర్యలను చేపట్టనుంది. మీ కంప్యూటర్‌కి ఇప్పటికే DNS Changer మాల్‌వేర్ గనుక ఇన్‌ఫెక్ట్ అయి ఉంటే అప్పటి నుండి ఆ malwareని మీరు గుర్తించి తొలగించుకునే వరకూ ఇంటర్నెట్ కనెక్షన్‌ని కోల్పోతారు. మీ పిసిలో ఇప్పటికే DNS Changer మాల్‌వేర్ ఉందో లేదో గుర్తించాలంటే **http://www.dcwg.org/detect/** అనే వెబ్‌సైట్ ద్వారా చెక్ చేయండి.

టైప్ చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేసి HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Services\SharedAccess\Parameters\FirewallPolicy\StandardProfile అనే విభాగంలో కుడిచేతి వైపు **EnableFirewall** అనే ఆప్షన్‌ని డబుల్‌క్లిక్ చేసి దానికి 1 అనే విలువ ఇస్తే ఫైర్‌వాల్ ఎనేబుల్ అవుతుంది, 0 అని ఇస్తే డిసేబుల్ అవుతుంది.

## Outlook నుండి రిమైండర్లు పంపబడకుండా!




Outlook 2010 వాడుతున్న వారు గమనించే ఉంటారు.. మనం tasksలు, todoలను షెడ్యూల్ చేసుకున్నప్పుడు వాటికి సంబంధించిన రిమైండర్లు ఒక చిన్న విండోలో పాపప్‌లా చూపించబడుతూ ఉంటాయి కదా! ఒకవేళ ఏ కారణం చేతైనా వాటిని డిసేబుల్ చేసుకోవాలనుకుంటే Outlook 2010లో నేరుగా లభించే ఆప్షన్‌తో పాటు రిజిస్ట్రీ ద్వారానూ డిసేబుల్ చేసుకోవచ్చు. HKEY_CURRENT_USER\Software\Microsoft\Office\14.0\Outlook\Options అనే విభాగంలో Reminder పేరుతో ఓ DWORD ఎంట్రీని క్రియేట్

## కనెక్షన్ సెట్టింగులు సులభంగా మార్చడం




మన కంప్యూటర్లో LAN సెట్టింగుల ద్వారా IP అడ్రస్‌లను, DNS Servers, default gatewayలను మార్చాలంటే ప్రక్క చిత్రంలోని విధంగా ఒకే ఒక విండోలో ప్రస్తుతం ఉన్న సెట్టింగులను చూస్తూ కొత్త సెట్టింగులను కాన్ఫిగర్ చేయాలంటే http://goo.gl/wsLTx అనే లింకులో లభించే Simple IP Config అనే ప్రోగ్రామ్ ని వాడొచ్చు. దీన్ని నేరుగా రన్ చేయొచ్చు, ఇన్‌స్టలేషన్ అవసరం లేదు.

**కంప్యూటర్‌ని విప్పదీస్తే ఏం పాడవుతాయో అని లోపలి భాగాలను క్లీన్ చేయకుండా అలాగే వదిలేస్తున్నారా? ఎవరి సాయం లేకుండానే ఎంత సులభంగా కంప్యూటర్లోని వివిధ భాగాలను మీకు మీరే క్లీన్ చేసుకోవచ్చో ఈ లింక్‌లో చూపించాం చూడండి: http://goo.gl/cF4I4**

డిజిటల్ కెమెరాల్లో ఫొటోల యొక్క సమస్త సమాచారం EXIF డేటా రూపంలో సేవ్ చేయబడి ఉంటుంది.

**ఇంటర్నెట్‌లో రాయబడేవన్నీ నిజం కాదు!**

చాలామంది ఇంటర్నెట్‌లో ఏ వెబ్‌సైట్‌లో ఏది రాయబడి ఉన్నా అది నిజమని నమ్మేస్తూ ఉంటారు. వార్తాపత్రికలే ప్రమాణాలు పాటించని నేటి రోజుల్లో ఎవరికి వారు వారికి తెలిసిన దాన్ని అసమగ్రంగా రాసుకునే వెబ్‌సైట్లని గుడ్డిగా నమ్మడం సరైనది కాదు. కొన్ని వెబ్‌సైట్లలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల గురించి కూడా తప్పుడు రివ్యూలు, చివరకు కొన్ని కంప్యూటర్ పత్రికల్లో కూడా పెయిడ్ రివ్యూలూ ప్రచురించబడుతుంటే వాటన్నింటినీ నమ్మేస్తే [illegible] ఎవరో గ్రహించండి. అందుకే టెక్నాలజీ విషయంలో కొద్దిగా మెచ్యూర్డ్‌గా ఉండడం బెటర్.




చేసి దానికి 0 అనే విలువ ఇస్తే సరిపోతుంది. ఇకపై రిమైండర్లు పాపప్ [illegible] చూపించబడవు.

## ప్రింటర్ Retry ఆప్షన్ రాకపోతే..

మనం వివిధ అప్లికేషన్లలో Print కమాండ్ ద్వారా ప్రింట్ ఇచ్చినప్పుడు [illegible] రూపంలో ప్రింటర్‌కి పంపించబడుతుంది కదా! ప్రింటర్‌లో పేపర్ ఉంటే ఆ పేజీలన్నీ [illegible] వస్తాయి. ఒకవేళ ప్రింటర్‌లో పేపర్ లేకపోతే insert paper- retry అనే ఆప్షన్ చూపించ[illegible]. ఒక్కోసారి ఈ




ఆప్షన్ రాదు. అలాంటప్పుడు రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Control\Print\Providers అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు RetryPopup [illegible] డబుల్‌క్లిక్ చేసి 1 అనే విలువను సెట్ చేస్తే సరిపోతుంది. ఇకపై Retry అనే పాపప్ [illegible]తుంది.

## Safe Bootలో ఏయే డ్రైవర్లు లోడ్ అవ్వాల[illegible]..

విండోస్‌ని ఒక్కోసారి మనం బూట్ అయ్యే సమయంలో కీబోర్డ్‌పై F8 [illegible] చేయడం ద్వారా సేఫ్‌మోడ్‌లో బూట్ చేస్తుంటాం కదా! సేఫ్‌మోడ్‌లో ఏయే డివైజ్ డ్రైవర్లు లో[illegible] రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Control\[illegible] అనే విభాగంలో వివిధ సబ్ కీల ద్వారా కాన్ఫిగర్ చేయబడి ఉంటుంది. ఆ అంశాలన్నీ లో[illegible] ●




మీ సెల్‌ఫోన్‌లో కూడా తెలుగులో టైప్ చేయాలనుకుంటున్నారా? ఫోన్ ద్వా[illegible] మెయిల్స్, ఛాటింగ్ చేయడమెలాగో ఈ వీడియోలో చూసేయండి మరి! లింకు: [illegible]3Js

## ప్రతీ సైట్‌కీ ఓ ప్రత్యేకమైన ఫాంట్ వాడబడి..

గాఢనిద్రలో లేపి గూగుల్ సైట్ పేరు ఎలా కన్పిస్తుందో గుర్తు తెచ్చుకోమంటే సులభంగా మనకు గుర్తొచ్చేస్తుంది. Google, Youtube, Facebook




వంటి ఎన్నో సైట్ల ఫాంట్లు అలా గుర్తుండిపోతాయి. అయితే ఆయా సైట్లకి ఏ ఫాంట్లు వాడారన్న సందేహం ఒక్కోసారి మీకు రావచ్చు. Google కోసం Catull BQ Regular ఫాంట్ వాడబడింది. Facebook కోసం Klavika Medium అనే ఫాంట్‌ని కొద్దిగా మార్పులు చేర్పులూ చేసి వాడుకున్నారు. యూట్యూబ్ కోసం Aleternate Gothic No. 2 అనే ఫాంట్ వాడబడింది. యాహూ కోసమైతే ప్రత్యేకంగా ఫాంట్‌ని తయారు చేయించుకున్నారు. వికీపీడియా లోగో కోసం Hoefler Text అనే ఫాంట్ వాడబడింది. బ్లాగర్ సర్వీస్ కోసం FF Info Display అనే ఫాంటూ, Windows Live కోసం Arial ఫాంటూ, Twitter లోగో కోసం Pico Alphabet అనే ఫాంటూ, లింక్డిన్ కోసం Myriad Pro Bold అనే ఫాంటూ, అమెజాన్ కోసం ITC Officiana Sans అనే ఫాంట్, వర్డ్‌ప్రెస్ కోసం Mrs Eaves Small Caps ఫాంటూ, ఇ-బే వెబ్‌సైట్ కోసం Adobe Univers అనే ఫాంటూ, బింగ్ సెర్చ్ ఇంజిన్ లోగో కోసం ITC Bauhaus Light, ITC Kabel Book అనే రెండు ఫాంట్లలోని లక్షణాలను స్వీకరించి సరికొత్త ఫాంటూ వాడబడింది. ఇదన్నమాట ప్రముఖ సైట్ల ఫాంట్ల రహస్యం.

## వెబ్‌సైట్లు మనల్ని ట్రాక్ చేయకుండా!

మనకు వివిధ వెబ్‌సైట్లలో ఫేస్‌బుక్, గూగుల్ + వంటి పలు సోషల్ నెట్‌వర్కింగ్ బటన్లు పొందుపరచబడి ఉంటాయి. అవి మన రాకను ఆ వెబ్‌సైట్ ఓనర్‌కి చేరవేస్తుంటాయి కూడా! ఇలా మనం ఆయా సైట్లని విజిట్ చేశామన్న వివరాలు గోప్యంగా ఉంచుకోవాలంటే **ShareMeNot** అనే ఫైర్‌ఫాక్స్ addonని ఉపయోగించుకోవచ్చు.




స్పీకర్ల వాటేజి ఎక్కువ ఉంటే అవి వినియోగిం[illegible] కూడా ఎక్కువగా ఉంటుంది.



# కొత్త ఉత్పత్తులు

## Origin EON17-S లాప్‌టాప్



ఇంటెల్ మూడవతరం i7 ప్రాసెసర్ వాడబడిన మొట్టమొదటి లాప్‌టాప్‌గా దీన్ని చెప్పుకోవచ్చు. గేమింగ్ అవసరాల కోసం రూపొందించబడిన శక్తివంతమైన లాప్‌టాప్ ఇది. అలాగే NVidia GeForce GTX 675M వంటి శక్తివంతమైన గ్రాఫిక్‌కార్డ్, 8MB Cache కలిగిన Quad-Core ప్రాసెసర్, 17.3 అంగుళాల స్ర్కీన్ కలిగిన ఈ గేమింగ్ లాప్‌టాప్‌లో 1080p HD వీడియోల్ని సైతం ప్లే చేసుకోవచ్చు. LED backlight వీడియో గేమ్‌లు, బ్లూ-రే మూవీల దృశ్యాల్ని అద్భుతంగా చూపించగలుగుతుంది. 6x స్పీడ్ కలిగిన బ్లూ-రే రైటర్ దీనిలో అమర్చబడింది. లాప్‌టాప్‌లో 7.1 హై డెఫినిషన్ ఇంటర్‌ఫేస్ లభిస్తోంది. విండోస్ 7తో లభిస్తున్న ఈ గేమింగ్ లాప్‌టాప్ 1.79 అంగుళాల మందాన్ని కలిగి ఉంటుంది. ధర. 1,78,000/- :)

## Nikon Coolpx L310 లాంగ్ జూమ్ కెమెరా



**21x** వైడ్-ఏంగిల్ ఆప్టికల్ జూమ్‌తో 14 మెగాపిక్సెల్ ఇమేజ్ సెన్సార్‌ని కలిగిన మోడల్ ఇది. ఈ కెమెరాతో ఫొటోల్నయినా, హైడెఫినిషన్ వీడియోల్నయినా అద్భుతమైన క్వాలిటీతో కేప్చర్ చేసుకోవచ్చు. నాలుగు AA సైజ్ బ్యాటరీలతో పనిచేసే ఈ కెమెరా 3 అంగుళాల LCD ప్రివ్యూని కలిగి ఉంటుంది. 1/2.3 అంగుళాల CCD ఇమేజ్ సెన్సార్ పొందుపరచబడిన ఈ కెమెరా 102 MB ఇంటర్నల్ మెమరీని కలిగి ఉంటుంది. మెమరీకార్డ్‌ని తగిన సైజ్‌ది అమర్చుకోవచ్చు. ఒక్కొకటి 14MB సైజ్ వరకూ ఆక్రమించే 4320x3240 గరిష్ట రిజల్యూషన్‌తో ఫొటోల్ని షూట్ చేసుకోవచ్చు. వీడియోల విషయంలో 1280x720 pixels HD రిజల్యూషన్‌లో వీడియోలు షూట్ చేసుకోవచ్చు. వెన్వెంటనే ఫొటోల్ని తీయగలిగే continuous shooting మోడ్‌ని కలిగిన ఈ కెమెరా హైస్పీడ్ USB కనెక్టివిటీని కలిగి ఉంది. Easy Auto, Protrait, Landscape, Night protrait, Party/indoor, Beach, Snow, Sunset, Dusk/dawn, Night landscape, Close-up, Food, Museum, Fireworks వంటి రకరకాల షూట్ మోడ్‌లను ఇది సపోర్ట్ చేస్తుంది. రూ. 12,500లకు ఇది భారతీయ మార్కెట్లో లభిస్తోంది. నాణ్యమైన కెమెరా ఇది.

### VCR నుండి పిసిలోకి!



కొంతమంది వద్ద ఇప్పటికీ VCRలు ఉన్నాయి. అలాంటి వారు వీడియో క్యాసెట్లలోని వీడియోల్ని పిసిలోకి మార్చుకోవాలంటే ప్రక్క చిత్రంలోని విధంగా కన్పించే USB కేబుల్‌తో కూడిన ఎక్స్‌టర్నల్ టివి ట్యూనర్‌కార్డ్‌ని కొనుక్కుని దానితోపాటు వచ్చే Red, Yellow, White కాంపొజిట్ వీడియో కేబుల్‌ని ఒకవైపు VCR వెనుక ఉండే పోర్ట్‌లకు ఏ రంగుకి ఆ రంగు కనెక్ట్ చేసి మరో వైపు టివి ట్యూనర్‌కార్డ్‌కి S-Video పిన్‌ని గుచ్చి పిసిలో రికార్డింగ్ సాఫ్ట్‌వేర్‌తో డిజిటల్‌గా మార్చుకోవచ్చు.

**కొత్త డిజిటల్ కెమెరా కొనాలనుకుంటున్నారా? ఈ వీడియోలో చెప్పిన వివరాల్ని చూశాకే కొనండి లేదంటే నష్టపోతారు: http://goo.gl/OpO5b**


## 'కంప్యూటర్ టిప్స్ - పార్ట్ 2 డివిడి మిస్ అవకండి!



గత 15 సంవత్సరాలుగా తెలుగులో లక్షలాది మందికి కంప్యూటర్ టెక్నాలజీని సులభశైలిలో అందిస్తూ వస్తున్న నల్లమోతు శ్రీధర్ పూర్తి హైడెఫినిషన్‌లో అటు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, పిసి ట్రబుల్‌షూటింగ్, లేటెస్ట్ డిజైన్‌లు, ఆపరేటింగ్ సిస్టమ్, అప్లికేషన్ ప్రోగ్రాముల సెట్టింగులు వంటి వాటిపై అద్భుతమైన క్వాలిటీతో విడుదల చేసిన 4 గంటలకు పైగా తెలుగులో వీడియో కలిగిన 'కంప్యూటర్ టిప్స్ - పార్ట్ 2' డివిడిని వెంటనే స్వంతం చేసుకోండి. ఈ వీడియో డివిడి కావలసిన వారు రూ. 300 (డివిడి ధర) మరియు రూ. 25 (బ్యాంక్ ఛార్జీలు) మొత్తం రూ. 325/- మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా **30810472378** అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి, వెంటనే **9000239948** అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా పంపించే ఏర్పాటు చేస్తాం.


**Simple Shutdown Scheduler అనే ప్రోగ్రామ్ సాయంతో పిసిని అవసరం అయినప్పుడు షట్‌డౌన్ చేసుకోవచ్చు, ఆన్ చేయొచ్చు.**

# కెమెరా షట్టర్ స్పీడ్

చాలామంది డిజిటల్ కెమెరాల్ని గుడ్డిగా వాడేస్తుంటారు. షూట్ చేయాల్సిందేమిటో ఫోకస్ చేయడం.. Capture బటన్‌ని క్లిక్ చేసేయడం! ఫొటో షేక్ అయినట్లు అన్పిస్తే మరో ఫొటో తీయడం.. ఇంతకుమించి ఫొటోగ్రఫీ గురించి పెద్దగా నాలెడ్జ్ చాలామందికి ఉండదు. డిజిటల్ కెమెరాల్లో shutter speed చాలా కీలకమైన పాత్రని పోషిస్తుంది.

## Shutter Speed అంటే..?

మనం ఫొటోని తీయడానికి కెమెరాపై ఉండే Capture బటన్‌ని ప్రెస్ చేసిన వెంటనే కెమెరా లోపల క్రింది చిత్రంలోని విధంగా ఉండే shutter కొద్ది




క్షణాల పాటు తెరుచుకుని వెంటనే మూసుకుపోతుంది. అలా shutter తెరుచుకున్న ఆ కొద్ది క్షణాల్లోనే మనం షూట్ చేస్తున్న దృశ్యం కాంతి రూపంలో మన కెమెరాలోని image sensor పైకి రకరకాల కలర్ పిక్సెళ్లుగా స్వీకరించబడుతుంది. షట్టర్ ఎంత వేగంగా ఓపెన్ అయి అంత వేగంగా క్లోజ్ అవుతుంది అన్న అంశాన్ని Shutter Speedగా మనం మనం చెప్పుకోవచ్చు.

## ఎంత వేగమైతే మనకేంటి..?

ఈ డౌట్ ఇప్పటికే మీకు వచ్చేసింది కదా.. :) మీ ఇంటి గుమ్మాన్నే ఉదాహరణగా తీసుకుంటే ఒక్క క్షణం తలుపు తీసి వెంటనే మూస్తే ఆ ఒక్క క్షణంలో ఎంత కాంతి మీ ఇంట్లోకి వచ్చిందో గమనించే ఉంటారు కదా. అలాగే కెమెరా విషయంలోనూ అంతే. ఎంత ఎక్కువ సేపు కెమెరా షట్టర్ ఓపెన్ అయి ఉంటే అంత ఎక్కువ కాంతి కెమెరాలోకి ప్రవేశిస్తుంది. షట్టర్ స్పీడ్ పెరిగినంత వేగంగా ఉంటుంది. కెమెరా shutter స్పీడ్ ఎంత తక్కువగా ఉంటే అంత పెద్ద మొత్తంలో కాంతి కెమెరాలోని image సెన్సార్ చేరుకోవడం వల్ల ఫొటోలు బ్లర్‌గా వచ్చే అవకాశముంది. బ్లర్‌గా ఎందుకొస్తాయని కూడా మీకు అనిపించవచ్చు. ఎందుకంటే మనం కెమెరాపై capture బటన్ ప్రెస్ చేసిన వెంటనే కెమెరా shutter తెరుచుకుంటుంది. మనం కెమెరాపై నుండి వేలిని తీసేసే వరకూ అలా కొద్దిగా గట్టిగా బటన్‌ని ప్రెస్ చేసిన వత్తిడిలో కెమెరా shake అవుతూ ఉంటుంది. అది వేలిని తీసేశాక స్టెబిలైజ్ అయ్యే లోపే ఆ shaking స్థితిలోనూ లైటింగ్ కెమెరాలోకి చొరబడుతుంది. అందుకే Shutter Speed తక్కువ ఉన్న కెమెరాలతో ఫొటోలు తీసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.




## Shutter Speed ఎంత ఉంటే బెటర్?

1/60 సెకండ్ అంతకన్నా ఎక్కువ shutter speed ద్వారా మెరుగైన ఫొటోల్ని పొందవచ్చు. 1/125, 1/500, 1/2000 సెకండ్ వంటి అత్యంత వేగంలో కూడా షట్టర్ స్పీడ్‌లు ఉంటుంటాయి. అదే 1/30, 1/15, 1 సెకన్ షట్టర్‌స్పీడ్‌లను స్లోగా ఉన్నట్లుగా భావించాలి. కొన్ని కెమెరాల్లో Tv అనే సింబల్‌తో Shutter Priority మోడ్ అని ఒకటి ఉంటుంది. ఈ మోడ్‌లో కెమెరాని సెట్ చేయడం వల్ల మనం ఎంచుకున్న షట్టర్ స్పీడ్‌కి తగ్గట్లు మిగతా అడ్జస్ట్‌మెంట్లు అన్నింటినీ కెమెరానే చేసుకుంటూ ఉంటుంది. ఉద్దేశపూర్వకంగా మనం షూట్ చేసే ఫొటోల్ని షార్ప్‌గా కాకుండా blurగా చిత్రీకరించదలుచుకుంటే (ప్రవహించే నీళ్లని తీయడం వగైరా) షట్టర్ స్పీడ్‌లను తగ్గించుకుంటే మెరుగైన ఫలితాలను పొందవచ్చు. Shutter Speedపై అవగాహన చాలా ముఖ్యం. ●




మీ కంప్యూటర్లో తక్కువ మెమరీ ఉందా? అయినా ఫర్వాలేదు. దాదాపు ప్రతి ఒక్కరి వద్దా పెన్ డ్రైవ్ ఉంటోంది కదా.. ఆ పెన్ డ్రైవ్ సాయంతోనూ కంప్యూటర్ వేగంగా పనిచేసే విధంగా మార్చుకోవచ్చని మీకు తెలుసా? ఎలాగో చూడాలంటే ఈ లింక్ ఓపెన్ చేయండి: http://goo.gl/Q7ruX

## 500+ అద్భుతమైన పవర్‌పాయింట్ టెంప్లేట్ల సీడీ




స్టూడెంట్స్ మొదలుకుని ప్రొఫెషనల్స్ వరకూ వేర్వేరు సందర్భాల్లో PowerPoint స్లైడ్స్‌ని తయారు చేస్తూనే ఉంటారు. అయితే అందరూ చేసేవి ఒకేలా ఉంటాయి. కారణం.. ఎప్పుడూ ఉండే రొటీన్ టెంప్లేట్లనే వాడడం! మీ ప్రజంటేషన్లకి మీదైన శైలిని అద్దడానికి 'కంప్యూటర్ ఎరా' తాజాగా 500లకు పైగా అద్భుతమైన టెంప్లేట్లతో కూడిన సీడీ విడుదల చేసింది. దీని ధర రూ. 300. బ్యాంక్ ఛార్జీలతో కలిపి మొత్తం రూ. 325/- మీరు ఏదైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా 30810472378 అనే అకౌంట్‌లో జమచేసి, 9000239948 అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి పంపిస్తాం.

Ulead Cool 3D అనే సాఫ్ట్‌వేర్ ద్వారా 3D ఎఫెక్ట్స్‌తో టెక్ట్స్ డిజైన్ చేసుకోవచ్చు.


FOR SURE SUCCESS READ
SI&CONSTABLES BOOKS
విజేతకాంపిటీషన్స్
GENERAL KNOWLEDGE
BOOKS
సబ్-ఇన్‌స్పెక్టర్స్
SUB-INSPECTORS OF POLICE
PAPER-I
ఇంగ్లీష్
BOOK-1
PAPER-III
అర్థమెటిక్,
టెస్ట్ ఆఫ్ రీజనింగ్/
మెంటల్ ఎబిలిటీ
₹449
సబ్-ఇన్‌స్పెక్టర్స్
SUB-INSPECTORS OF POLICE
PAPER-II
తెలుగు
BOOK-2
PAPER-IV
జనరల్ స్టడీస్
₹449
సబ్-ఇన్‌స్పెక్టర్స్
MODEL PAPERS
₹249
జనరల్ నాలెడ్జ్
2012
₹349
TELUGU
MEDIUM
జనరల్
నాలెడ్జ్
2012
₹99
ENGLISH
MEDIUM
GENERAL
KNOWLEDGE
2012
₹349
GENERAL
KNOWLEDGE
2012
₹119
పోలీస్ కానిస్టేబుల్స్
Also Read Top 19 Model Papers
₹249
పోలీస్ కానిస్టేబుల్స్
19
మోడల్
పేపర్స్
₹119
EVER LATEST
కరెంట్ అఫైర్స్
2012
DSC 2012, Ed.CET, DIETCET, LAWCET
APPSC GROUP-I, II, IV, SI, JL, DL, AEE'S
₹79
Books Available at all leading book stalls.
Send M.O ₹20 Extra for postal delivery.
Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta, Hyderabad-44.
Ph: 27673494, Cell: 9963293399

## సాఫ్ట్‌వేర్‌లో సపోర్ట్ లేకపోతే ఉపయోగముండదు..

మన దగ్గర ఎంత శక్తివంతమైన 3D గ్రాఫిక్స్‌కార్డ్ ఉన్నా దాన్ని మనం ఆడే గేమ్ లేదా మన కంప్యూటర్లోని వివిధ అప్లికేషన్లు గనుక సపోర్ట్ చేయనట్లయితే దానివల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. మీ కంప్యూటర్లో గనుక nVidia, ATI వంటి గ్రాఫిక్‌కార్డులు ఉన్నట్లయితే వాటి Control Panelలో క్రింది విధంగా 3D సెట్టింగుల్లోకి గనుక వెళితే మన కంప్యూటర్లో ఉన్న




వివిధ అప్లికేషన్లు ఏ మేరకు మన గ్రాఫిక్‌కార్డులోని 3D సదుపాయాల్ని ఉపయోగించుకోగలుగుతున్నాయో అర్థమవుతుంది. ఉదా.కు.. Windows Media Player అనే ప్రోగ్రామ్‌నే పైన చూస్తే Ambient Occlusion అనే నా గ్రాఫిక్‌కార్డ్‌లో లభించే సదుపాయాన్ని ఇది సపోర్ట్ చేయలేకపోతోంది.

## DirectX, OpenGL వంటి లైబ్రరీలు






**HTML5, CSS3లతో ఆకర్షణీయం!** మీరు గమనించారో లేదో ఇటీవల చాలా వెబ్‌సైట్లు మునుపటి కన్నా ఆకర్షణీయంగా కన్పిస్తున్నాయి. HTML5, CSS3ల వాడకం పెరుగుతూ ఉండడంతో వెబ్‌సైట్లకి Gradient support, shadowing, rounded corners, అఫ్‌లైన్ స్టోరేజ్, ఫ్లాష్, సిల్వర్‌లైట్‌లతో పనిలేకుండా HTML5 వీడియో టాగ్‌ల ద్వారా నేరుగా వీడియోల్ని పొందుపరచడం వంటివి సాధ్యం అవుతున్నాయి.

nVidia, ATI వంటి ప్రముఖ వీడియో కార్డ్ తయారీదారులు తాము తయారు చేసే గ్రాఫిక్‌కార్డులు DirectX, OpenGL వంటి గ్రాఫిక్ లైబ్రరీలతో సరిపోయేలాగే విధంగా డివైజ్ డ్రైవర్లని రూపొందిస్తూ ఉంటాయి. అలాగే కొన్ని గేమ్‌లు కొన్ని గ్రాఫిక్‌కార్డుల్లో మెరుగ్గానూ, మరికొన్నింటిలో నాసిరకంగానూ ప్లే అవుతుంటాయి. ఆయా గేమ్‌ల రివ్యూలను, వాటిని ఇప్పటికే



ఆడిన ఇతరుల యూజర్ల అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలుసుకోవడం ద్వారా ఏయే గేమ్‌లు ఎలాంటి గ్రాఫిక్‌కార్డుల్లో నాణ్యంగా ప్లే అవుతున్నాయో కూడా తెలుసుకోవచ్చు. ఆ ప్రకారం గేమ్‌లను కొనుక్కోవచ్చు.

## కొత్త వెర్షన్ రిలీజైన తర్వాత చాలా సమయం

DirectX, OpenGL గ్రాఫిక్ లైబ్రరీల గురించి మన 'కంప్యూటర్ ఎరా'లో గతంలో చాలా వివరంగా చెప్పుకున్నాం కాబట్టి పూర్తి వివరాలు మళ్లీ రాయడం లేదు. మనం వాడే అప్లికేషన్లు, గేమ్‌లూ మన గ్రాఫిక్‌కార్డులోని అన్ని సదుపా

## వెబ్‌పేజీలు లోడింగ్‌తో సమస్యా?



మీ ఇంటర్నెట్ కనెక్షన్ ద్వారా ఫైళ్లని డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు డౌన్‌లోడ్స్ మాత్రం వేగంగా ఉంటూ వెబ్‌పేజీలు మాత్రం Page cannot be found మాదిరి ఎర్రర్లు చూపిస్తూ పలుమార్లు రిఫ్రెష్ చేసిన తర్వాత గానీ లోడ్ అవుతున్నట్లయితే మీ DNS Cacheలో గానీ, మీ ISP యొక్క DNS సర్వర్లలో గానీ సమస్య ఉన్నట్లు భావించాలి. ఒకసారి మీ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌కి కంప్లయింట్ చేసి వారి దగ్గర ఎలాంటి సమస్యా లేదని నిర్ధారించుకున్న తర్వాత Start>Runలో cmd అని టైప్‌చేసి కమాండ్ ప్రాంప్ట్ వద్దకు వెళ్లి.. ipconfig /flushdns అనే కమాండ్‌ని టైప్‌చేసి ఎంటర్ బటన్‌ని ప్రెస్ చేయండి. దీంతో ప్రాబ్లం సాల్వ్ అయిందో లేదో చూడండి. అప్పటికీ సాల్వ్ అవకపోతే Control Panel>Network Connections>Local Area Connection>TCP/IP Properties ద్వారా 8.8.8.8 మరియు 8.8.4.4 DNS సర్వర్‌లు సెట్ చేయండి.




**ఎప్పటికప్పుడు మీ హార్డ్‌వేర్ పరికరాల Firmwareని అప్‌గ్రేడ్ చేసుకోవడం ద్వారా వాటి నుండి మెరుగైన పనితీరు పొందొచ్చు.**

**USB 3.0 పోర్టులు మీ కంప్యూటర్లో లేవా..**



USB 3.0 ఆధారిత పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్కులు ఇతర పరికరాలు అందుబాటులోనే ఉన్నాయి. అయితే గత 1-2 సంవత్సరాల్లోపు పిసిల్ని కొన్న వారిని మినహాయిస్తే పాత పిసిల్లో USB 2.0 పోర్టులు మాత్రమే లభిస్తున్నాయి. USB 2.0 కన్నా USB 3.0 పదిరెట్లు వేగంగా ఉంటుంది. ఈ నేపధ్యంలో మీ కంప్యూటర్లో USB 3.0 పోర్టులు లేకపోతే వర్రీ అవ్వాల్సిన పనిలేదు. మన పిసిలోని PCI slotsకి అమర్చుకోగలిగే విధంగా LAN కార్డ్ మాదిరి USB 3.0 expansion cardలు మార్కెట్లో లభిస్తుంటాయి. వాటిని కొని కాబినెట్‌లో అమర్చుకుంటే సరి!

యాలను పూర్తిస్థాయిలో వాడుకోవడానికి కావలసిన కోడింగ్‌ని ఈ DirectX, OpenGL గ్రాఫిక్ లైబ్రరీలు కలిగి ఉంటాయి. ప్రస్తుతం DirectX 11 వెర్షన్ అందుబాటులో ఉంది. ఒక కొత్త DirectX వెర్షన్ వాడకంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో ఆ APIని వాడుకోగలిగేలా గేమ్‌లు సిద్ధం కావడానికి కొన్ని నెలలు సమయం పడుతుంది. DirectX వంటి గ్రాఫిక్ లైబ్రరీల కొత్త వెర్షన్లు ప్రతీ దానితోనూ 3D రెండరింగ్‌ని మరింత బాగా చేసే సామర్ధ్యం నిక్షిప్తం చేయబడుతూ ఉంటుంది.

## 3D గేమ్‌లు, కంపాటబులిటీ సమస్యలూ..!

NVidia GeForce 9400GT వంటి గ్రాఫిక్‌కార్డు, మన దగ్గర 3D మోనిటర్ ఉంటే గనుక మార్కెట్లో అందుబాటులో ఉన్న ఏయే గేమ్‌లు 3D దృశ్యాల పరంగా నాణ్యంగా ఉన్నాయో ఆ డిస్‌ప్లే డ్రైవర్ల control panelలో ప్రక్క చిత్రంలోని విధంగా ఉంటుంది. మనం వాడుతున్న గ్రాఫిక్‌కార్డ్‌లో బ్రహ్మాండంగా విజువల్ క్వాలిటీని అందించే గేమ్‌లు Excellent అనీ, కొద్దిగా నాసిరకమైన నాణ్యత ఉన్నవి Fair, Good అనీ.. ఇలా కన్పిస్తుంటాయి. ఆ క్రిందనే Issues అనే విభాగంలో ఆయా గేమ్‌లను మన గ్రాఫిక్‌కార్డ్ మోడల్ కలిగిన సిస్టమ్‌లలో ఆడేటప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తుతాయో కూడా వివరంగా ఉంటుంది.




## మరింత కస్టమైజ్ చేసుకోగలిగేలా..

మరికొన్ని గ్రాఫిక్‌కార్డులు RAMDAC, Bus Clock Speedలను పెంచుకోవడం వంటి అదనపు సదుపాయాలనూ అందిస్తుంటాయి. మరింత సమాచారంతో వచ్చే సంచికలో కలుద్దాం. ●




**ఎప్పుడూ ఏవో టాబ్లెట్లు వేసుకుంటూ ఉంటాం కదా.. ఏ మెడిసిన్‌ని ఎలా వాడాలో, సైడ్ ఎఫెక్టులు ఎలా ఉంటాయో తెలుసుకోవాలంటే ఇక్కడ చూసేయవచ్చు.. http://goo.gl/Hp6Cg**

## ఏకాగ్రతతో వీడియోల్ని చూడాలనుకుంటే..

Youtube, DailyMotion.. వంటి ఇంటర్నెట్‌లోని పలు వీడియో వెబ్‌సైట్లలో ఏదైనా వీడియోని చూస్తున్నప్పుడు అదే పేజీలో ఇతర వీడియోలకు సంబంధించిన థంబ్‌నెయిల్ ఇమేజ్‌లూ, మరో పక్కన అడ్వర్‌టైజ్‌మెంట్లూ వంటివి మన దృష్టిని పక్కకు లాగుతుంటాయి. దీంతో మనం ప్రస్తుతం చూస్తున్న వీడియోని పూర్తిగా ఆస్వాదించలేము. ఈ ఇబ్బందిని తొలగించడానికి Firefox బ్రౌజర్ వినియోగదారుల కోసం http://goo.gl/nNwJn అనే వెబ్‌సైట్‌లో **Light Switch** అనే Addon ఒకటి లభిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత తిరిగి యూట్యూబ్ వీడియోని దేన్నయినా ప్లే చేస్తున్నప్పుడు ఆ వీడియో విండో‌కి ప్రక్కనే పై చిత్రంలోని విధంగా చిన్న నిలువు గుర్తు ఒకటి కన్పిస్తుంది. ఆ గుర్తుని క్లిక్ చేసిన వెంటనే ఆ యూట్యూబ్ పేజీలో థంబ్‌నెయిల్స్ రూపంలో కన్పిస్తున్న ఇతర వీడియోలూ, అడ్వర్‌టైజ్‌మెంట్లు వంటి సకల సమాచారం నల్లగా చేయబడి కేవలం మనం చూస్తున్న వీడియో పైనే మన దృష్టి నిమగ్నం అయ్యే విధంగా వెసులుబాటు కలుగుతుంది.




## తరచూ వచ్చే సమస్యలకు పరిష్కారం ఇది..

విండోస్‌లో Folder Options కన్పించకపోవడం, ఇంటర్నెట్ కనెక్టివిటీ, మీడియా ఫైళ్లు ప్లే అయ్యేటప్పుడు తలెత్తే పలు సమస్యలకు http://goo.gl/w7wpP అనే లింక్‌లో లభించే FixWin అనే టూల్ బాగా ఉపయుక్తంగా ఉంటుంది.




**ప్రస్తుతం లభిస్తున్న అన్ని హార్డ్‌వేర్ పరికరాలకు Windows 7లో Windows Update ద్వారానే డ్రైవర్లు లభిస్తున్నాయి.**

మైక్రోసాఫ్ట్ నుండి త్వరలో విడుదల కానున్న Windows 8 ఆపరేటింగ్ సిస్టమ్‌లో చోటుచేసుకున్న సరికొత్త మార్పుల గురించి గత సంచిక కవర్ స్టోరీలో తెలుసుకున్నాం కదా దానికి కొనసాగింపుగానూ, విండోస్ 8 గురించి ముగింపు కవర్ స్టోరీగానూ ఈ సంచికలో మరెన్నో సదుపాయాల గురించి వివరించడం జరిగింది. కొత్తగా Windows 8ని వాడడం మొదలుపెట్టిన వారు అన్ని ఆప్షన్లూ తమకి తాము తెలుసుకోవాలంటే ఖచ్చితంగా చాలా సమయం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అనేక మంది దృష్టికి రాని ఎన్నో అడ్వాన్స్‌డ్ సెట్టింగుల గురించి, Windows 8 ఆపరేటింగ్ సిస్టమ్‌పై అప్లై చేసుకోగల చిట్కాల గురించి ఈ నెల తెలుసుకుందాం. ప్రతీ ఆప్షన్‌ని ప్రాక్టికల్‌గా వివరించాం. ప్రస్తుతానికి విండోస్ 8 గురించి సరిపడా సమాచారం పాఠకులకు అందించినందున వచ్చే సంచికలో మరో సరికొత్త ప్రత్యేక వ్యాసం అందించడం జరుగుతుంది.



నల్లమోతు శ్రీధర్

# విండోస్ 8 అడ్వాన్స్‌డ్ టిప్స్



## Windows 8 Explorer హ్యాంగ్ అయితే..

విండోస్ 7 వరకూ మీరు గమనించే ఉంటారు.. ఎప్పుడైనా Windows Explorer, Start Menu, Desktop వంటివి రెస్పాండ్ అవడం మానేస్తే Ctr+Alt+Del కీలను ప్రెస్ చేసి Task Managerని ఓపెన్ చేసి explorer.exe ప్రాసెస్‌పై రైట్‌క్లిక్ చేసి End Task అనే బటన్‌ని క్లిక్ చేస్తుంటాం. ఆ తర్వాత మళ్లీ అది రన్ అవాలంటే File>Run బాక్స్‌లో explorer.exe అని టైప్




చేయాలి. ఇంత తతంగం ఏమీ లేకుండా Windows 8లో Task Managerలోకి వెళితే ప్రతి ప్రాసెస్‌పై రైట్‌క్లిక్ చేస్తే Restart అనే ఆప్షన్ కన్పిస్తుంది. దాన్ని ఎంచుకుంటే సరిపోతుంది. హ్యాంగ్ అయినది ఆగిపోయి మళ్లీ మొదలౌతుంది.

## Metro అప్లికేషన్లకి మెనూలుండవు :)

విండోస్ 8లో భారీ స్థాయిలో Metro యూజర్ ఇంటర్‌ఫేస్‌తో కూడిన అప్లికేషన్లు అందుబాటులోకి వస్తున్నాయి. మనం ఒక మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకునే ప్రోగ్రాముల్లా ఇవి పనిచేస్తాయి. విండోస్ పాత వెర్షన్లలో మాదిరిగా




వీటికి ఎలాంటి మెనూలు కన్పించవు. 'మరి ఆయా అప్లికేషన్ల అదనపు ఆప్షన్లు కావాలంటే ఎలా' అనే సందేహం మీకు రావచ్చు. సింపుల్‌గా ఏదైనా అప్లికేషన్‌లో ఉండగా మౌస్‌తో రైట్‌క్లిక్ చేస్తే ఆ అప్లికేషన్ అడుగున ఆప్షన్లు కన్పిస్తాయి.

## Flip 3Dని ఇలా ఎనేబుల్ చేసుకుందాం..




ఇప్పటికే విండోస్ 8 Consumer Previewని వాడుతున్న వారు గమనించే ఉంటారు.. యూజర్ ఇంటర్‌ఫేస్ పరంగా ఎన్నో కొత్త అంశాలు దీనిలో చోటు చేసుకున్నా ఇది ఫైనల్ వెర్షన్ కాకపోవడం వల్ల Aero Flip 3D ఎఫెక్ట్ కన్పించక పోవడం మీ దృష్టికి వచ్చే ఉంటుంది. దీన్ని ఎనేబుల్ చేసుకోవచ్చు. అదెలాగంటే Win+R కీలను ప్రెస్ చేస్తే వచ్చే run బాక్స్‌లో gpedit.msc అని టైప్‌చేసి, Computer Configuration>Administrative Templates>Windows Components>Desktop Window Manager అనే విభాగంలోకి వెళ్లి కుడి చేతి వైపు **Do not allow Flip3D invocation** అనే ఆప్షన్‌ని డబుల్‌క్లిక్ చేసి దాన్ని Disabledగా సెట్ చేస్తే సరిపోతుంది. ఇకపై Flip 3D పనిచేస్తుంది.

## ఏంటీ స్పైవేర్‌తో పాటే ఏంటీవైరస్ కూడా!

విండోస్ Vista, 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లలో Windows Defender అనే ఏంటీ స్పైవేర్ ప్రోగ్రామ్ అంతర్భాగంగా లభిస్తుందని తెలిసిందే. విండోస్ 8





మీరు కొన్ని వెబ్‌సైట్లని ఏ కారణం చేతైనా బ్లాక్ చేయాలంటే ఏం చేస్తారు? ఎలా చేయాలో ఇక్కడ చూడొచ్చు: http://goo.gl/pU8yk


## ఫేస్‌బుక్ ఫ్రెండ్స్‌తో వీడియో ఛాట్ చేసుకోవచ్చిలా..

మీకు భారీ సంఖ్యలో Facebookలో ఫ్రెండ్స్ ఉన్నారా? దాదాపు వాళ్లందరితోనూ తరచూ text ఛాటింగ్ అయితే చేస్తూ ఉంటారు కదా! అదే స్నేహితులతో నేరుగా మీ iPhone, iPod Touch, iPad వంటి డివైజ్‌లతో ఒకేసారి 12 మందితో వీడియో ఛాటింగ్ చేయాలంటే TinyChat అనే ఉచిత అప్లికేషన్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవచ్చు. ఇది ఫేస్‌బుక్ అప్లికేషన్‌గా కూడా లభిస్తోంది. https://apps.facebook.com/tinychat/ అనే లింక్ నుండి ఈ వీడియో ఛాట్ అప్లికేషన్‌ని పిసిలో ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. మన దగ్గర Webcam, Mic ఉంటే సరిపోతుంది. Skype, Google Talk, Google+ Hangout తరహాలో పలువురు ఫేస్‌బుక్ స్నేహితులతో ఎంచక్కా వీడియో ఛాటింగ్ చేసుకోవచ్చు.

## Event Viewer లాగ్ ఫైల్ సైజ్‌ని పెంచాలా?

విండోస్‌లో Start మెనూ ద్వారా Event Viewerని ఓపెన్ చేసి అందులో కుడిచేతి వైపు వివిధ విభాగాల క్రింద కన్పించే ఆప్షన్లలో ఏ అంశాలకు సంబంధించిన log ఫైల్ సైజ్‌నైతే పెంచాలనుకుంటున్నామో దానిపై రైట్‌క్లిక్ చేసి Properties అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి Maximum log size అనే బాక్స్‌లో డీఫాల్ట్‌గా ఉండే విలువ స్థానంలో పెద్ద విలువ ఇవ్వండి.


ల్యాప్‌టాప్‌పై డిస్‌ప్లే బాగా బ్రైట్‌గా ఉంటుంటే డిమ్ చేసుకోవడానికి Dim Screen అనే చిన్న టూల్‌ని వాడవచ్చు.

ఆపరేటింగ్ సిస్టమ్‌లో Windows Defenderతో పాటు మైక్రోసాఫ్ట్ ఉచిత యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ అయిన Security Essentials కూడా Windows Defender ప్రోగ్రామ్‌లోనే పొందుపరచబడి ఉంటోంది. అంటే Windows Defenderతో స్కాన్ చేస్తే అటు స్పైవేర్లూ, ఇటు వైరస్‌లూ తుడిచిపెట్టుకుపోతాయన్నమాట.

## Hibernate ఆప్షన్ ఇక సులభంగా వచ్చేస్తుంది




Shutdownకి సంబంధించిన ఆప్షన్లు లభించేచోట Sleep, Shutdown, Restart వంటి ఆప్షన్లే కాకుండా పై చిత్రంలోని విధంగా Hibernate కూడా కన్పించాలంటే కీబోర్డ్ మీద Win+W కొట్టి వెంటనే వచ్చే Search బాక్స్‌లో Power Options అని కొట్టి ఆ తర్వాత వచ్చే స్క్రీన్‌లో "Change settings that are currently unavailable" అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి ఆవెంటనే అడుగున వచ్చే Hibernate అనే ఆప్షన్‌ని టిక్ చేస్తే సరిపోతుంది. ఇకపై Shutdown ఆప్షన్లలో హైబర్నేట్ కూడా వచ్చేస్తుంది.

## Lock Screen పూర్తిగా వద్దనుకుంటే




Lock Screenలో ఓ ఇమేజ్, టైమ్ వంటి వివరాలు Windows 8లో కన్పించడాన్ని మీరు గమనించే ఉంటారు. అయితే కొద్దిసేపు కంప్యూటర్‌ని వాడకపోతే Lock స్క్రీన్‌లోకి [illegible] వెళ్లడం ఇబ్బందిగా మీకు అన్పిస్తుంటే దాన్ని డిసేబుల్ కూడా చేసుకోవచ్చు. దానికిగాను Win+R కీలు ప్రెస్ చేసినప్పుడు వచ్చే run డైలాగ్‌బాక్స్‌లో gpedit.msc అని టైప్‌చేసి గ్రూప్ పాలసీ ఎడిటర్‌లో Computer Configuration>Administrative Templates>Personalization అనే విభాగంలో Do not display the lock screen అనే అంశాన్ని డబుల్ క్లిక్ చేసి ప్రస్తుతం Not configuredగా ఉన్న దాని కాన్ఫిగరేషన్‌ని Enabledగా సెట్ చేయండి. దీంతో ఇకపై Windows 8లో చీటికీ మాటికీ [illegible] Lock Screen అనేది కన్పించదు. ఇదే విభాగంలో Lock Screen ఇమేజ్‌ని ఎవరుబడితే వారు [illegible] అడ్డుకోవాలంటే Prevent changing lock screen image అనే ఆప్షన్‌ని కూడా Enabledగా [illegible]

ఫొటోషాప్ నేర్చుకుంటున్నారా.. బాగా ఫొటోషాప్ వాడుతూ ఉండే వారికి [illegible] తెలియని - రెండు చిన్న చిన్న చిట్కాలు ఇక్కడ చూసి నేర్చుకోండి.. http:/[illegible]

## Google Chromeలో డూప్లికేట్ టాబ్‌లు..

సహజంగా మనం ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చేసేటప్పుడు ఇప్పటికే Gmail, Yahoo, Facebook వంటి




వెబ్‌సైట్లని ఓపెన్ చేసి ఉన్నామన్న విషయం మర్చిపోయి పరధ్యానంలో మనకు తెలియకుండానే ఆయా సైట్లని మరో tabలో మళ్లీ ఓపెన్ చేస్తుంటాం. ఇలా ఒకటే వెబ్‌సైట్లు మళ్లీ మళ్లీ ఓపెన్ చేయబడి ఉంటే, లేదా ఇప్పటికే ఓపెన్ చేయబడి ఉన్న సైట్‌ని మళ్లీ ఓపెన్ చేయడానికి ప్రయత్నిస్తుంటే వాటిని ఆటోమేటిక్‌గా మూసివేయడానికి Google Chrome బ్రౌజర్‌ని ఉపయోగిస్తున్న వారి కోసం http://goo.gl/1Gvfg అనే లింకులో **Prevent Duplicate Tabs** పేరుతో ఓ ఎక్స్‌టెన్షన్ మనకు లభిస్తుంటుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన వెంటనే Chrome బ్రౌజర్‌లోని దాని ఐకాన్‌పై మౌస్‌తో క్లిక్ చేస్తూపోతే దాని రంగు green, blue, red రంగుల్లోకి మారుతుంటుంది. అంటే అది మూడు మోడ్‌లలోకి మారుతూ ఉందన్న మాట. ఒక మోడ్‌లో ఉన్నప్పుడు ప్రస్తుతం ఓపెన్ చేయబడి ఉన్న టాబ్‌లలో ఒక్క డూప్లికేట్ టాబ్ కూడా లేకుండా జాగ్రత్త తీసుకోబడుతుంది. మరో మోడ్‌లోకి మారినప్పుడు ఒకే వెబ్‌సైట్ నుండి డూప్లికేట్ టాబ్‌లు ఓపెన్ చేయబడకుండా నిరోధించబడతాయి. చివరి మోడ్‌ని ఎంచుకుంటే ఈ extension పూర్తిగా డిసేబుల్ చేయబడుతుంది.

## SanDisk నుండి 64GB కార్డ్

SanDisk సంస్థ అల్ట్రా హైస్పీడ్ బస్ ఆర్కిటెక్చర్ ఆధారంగా వేగంగా పనిచేసే 64GB భారీ స్టోరేజ్ కెపాసిటీ కలిగిన MicroSDXC కార్డ్‌ని విడుదల చేసింది. ఈ కార్డ్ నుండి సెకనుకి 95MB డేటాని రీడ్ చేయవచ్చు. 90MB మొత్తంలో డేటాని రైట్ చేసుకోవచ్చు. ఫుల్ HD వీడియోల రికార్డింగ్‌కి యూజ్!




వర్డ్ డాక్యుమెంట్‌లో ఏ ప్రదేశంలో అయినా టైమ్‌ని పొందుపరచాలంటే [illegible]-Shift+T అనే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించవచ్చు.

## తగిన విధంగా Refresh Pointని సృష్టించడం

విండోస్ పాత వెర్షన్లలోని System Restoreకి భిన్నంగా Win 8లో యూజర్ల పర్సనల్ ఫైళ్లు, ఫోల్డర్లు, విండోస్ సెట్టింగులకు భంగం వాటిల్లని




విధంగా System Refresh అనే సదుపాయం కల్పించబడిందని గత సంచికలో చెప్పుకున్నాం కదా! ఈ System Refresh మనం కోరుకున్నప్పుడు ఓ system image రూపంలో సృష్టించబడేలా ఏర్పాటు చేయవచ్చు. దానికిగాను Command Promptని ఓపెన్ చేసి **recimg /createimage <location>** అనే విధంగా కమాండ్‌ని టైప్ చేస్తే సరిపోతుంది. దీంతో మనం లొకేషన్ వద్ద పేర్కొన్న ప్రదేశంలో System Refresh ఫైల్ సృష్టించబడుతుంది.

## ఇంకే బ్యాకప్ ప్రోగ్రామూ అవసరం లేదు!




మన కంప్యూటర్లోని ముఖ్యమైన డేటా ఫైళ్లు పొరబాటున నష్టపోకుండా ఉండడం కోసం వాటిని వేర్వేరు డ్రైవ్‌లలోకి, నెట్‌వర్క్‌లోని ఇతర కంప్యూటర్ల లోకి బ్యాకప్ తీసుకోవడానికి పలు రకాల బ్యాకప్, సింక్రనైజేషన్ ప్రోగ్రాముల్ని వాడుతుంటాం కదా! ఇకపై ఎలాంటి థర్డ్‌పార్టీ ప్రోగ్రాముల్ని ఉపయోగించాల్సిన పనిలేదు. Windows 8లో File History అనే అద్భుతమైన సదుపాయం పొందుపరచబడింది. ఇది Desktop, Libraries, Contacts, Favorites వంటి వివిధ డైరెక్టరీల్లోని ముఖ్యమైన ఫైళ్లని మనం కోరిన ప్రదేశంలోకి బ్యాకప్ తీస్తుంటుంది. బ్యాకప్ ఎంత సమయానికి ఓసారి తీయబడాలి, Offline Cacheకి ఎంత స్థలం కేటాయించాలి, ఒక్కో ఫైల్‌కి సంబంధించి ఎన్ని వెర్షన్లు బ్యాకప్ సేవ్ చేయాలి వంటి సెట్టింగుల్ని సైతం ఇందులో ఎంచుకోవచ్చు. Control Panelలో File History అని వెదికితే ఈ ప్రోగ్రామ్ కన్పిస్తుంది.

## Metro అప్లికేషన్లలో స్పెల్ చెకర్




విండోస్ 8లో కొత్తగా ప్రవేశపెట్టబడిన Metro అప్లికేషన్ల గురించి గత సంచికలో తెలుసుకున్నాం కదా! ఈ అప్లికేషన్లలో దేన్ని వాడుతున్నా మనకు స్పెల్ చెకింగ్ సదుపాయం లభిస్తుంది. ఉదా.కు.. పైన నేను Calendar అనే Metro అప్లికేషన్‌లో ఓ ఈవెంట్‌ని సేవ్ చేసేటప్పుడు ఇప్పటికే డిక్షనరీలో లేని పేర్లు వంటి వాటి క్రింద ఎర్రటి లైన్ వస్తుంది. అప్పుడు వాటిపై రైట్‌క్లిక్ చేసి మనం తరచూ వాడే పేర్లని Add to dictionary అని ఎంచుకోవచ్చు. అదే స్పెల్లింగ్ తెలియక మనం తప్పుగా టైప్ చేసినట్లయితే వాటిని auto suggestions చూపించబడతాయి, తగిన పదాన్ని రైట్‌క్లిక్ మెనూ నుండి తీసుకోండి.

## Administrative Tools ఆప్షన్లూ అందుబాటులో

సిస్టమ్ నిర్వహణకు ఉపయోగపడే అనేక ఆప్షన్లు Control Panel>Administrative Toolsలో లభిస్తుంటాయి కదా! ఇవన్నీ Windows 8లోని Metro UIలో మనకు అందుబాటులో కన్పించేలాగా చేసుకోవచ్చు. దీనికిగాను Win+C




మనం అక్షరాల్ పెన్ డ్రైవ్‌గా చూసే మన పెన్ డ్రైవ్‌తో కంప్యూటర్‌ని వేగంగా చేసుకోవచ్చని తెలుసా? అదెలాగో ఇక్కడ: **http://goo.gl/pWss5**

### మీ మైక్రోసాఫ్ట్ ప్రోడక్ట్ సపోర్ట్ ఎన్నాళ్లు?

విండోస్, MS Office వంటి ప్రతీ మైక్రోసాఫ్ట్ ఉత్పత్తికీ కొంతకాలం మాత్రమే అధికారిక సపోర్ట్ లభిస్తుంది. ఉదా.కు.. XPనే తీసుకుంటే 2009లోనే మెయిన్‌స్ట్రీమ్ సపోర్ట్ నిలిపివేయబడింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మీరు వాడుతున్న వివిధ మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ల సపోర్ట్ కాలపు వివరాలకు http://support.microsoft.com/gp/lifeselectindex పనికొస్తుంది. ప్రతీ ప్రోడక్ట్‌కి సంబంధించిన Life Cycleని ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

| Products Released | General Availability Date | Mainstream Support End Date | Extended Support End Date |
|---|---|---|---|
| Windows 7 Professional | 22-10-2009 | 13-01-2015 | 14-01-2020 |

### ఏ ప్రాసెస్‌కి ఎన్ని ప్రాసెసర్ సైకిల్స్ అవసరం?

కంప్యూటర్లో మనం నిరంతరం రన్ చేసే అప్లికేషన్లు కావచ్చు, వివిధ ప్రాసెస్‌లు కావచ్చు.. అవి మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకూ సగటున ఎన్ని CPU cyclesని వినియోగించుకున్నాయన్న వివరాలు తెలుసుకోవాలంటే http://goo.gl/F9ySt అనే లింక్‌లో లభించే Average CPU Cycles అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇది పూర్తి వివరాలను చూపిస్తుంది.

దాదాపు అన్ని ప్రొఫెషనల్ ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లు డిజిటల్ కెమెరా, స్కానర్ల నుండి ఫోటోలను ఇంపోర్ట్ చేసుకోగలుగుతాయి.

కీలను కలిపి ప్రెస్ చేసినప్పుడు వచ్చే Charms Barలో Settings>Start>[illegible] Show Administrative Tools అనే ఆప్షన్ కన్పిస్తుంది. అక్కడ ఉండే స్లైడర్‌ని [illegible] చేస్తే ఇకపై System Configuration, Performance Monitor వంటి వివిధ సెట్టింగులు [illegible] కన్పిస్తాయి.

## కంప్యూటర్ ఎంత సమయం నుండి ఆన్‌లో ఉంది?




ఒకసారి కంప్యూటర్‌ని ఆన్ చేసిన తర్వాత గంటల తరబడి పనిచేసుకుంటూ వెళ్తాం కదా! ఈ నేపథ్యంలో సిస్టమ్ ఎంతసేపటి నుండి ఆన్‌లో ఉంది అన్న విషయం తెలుసుకోవాలంటే Windows 8లో Ctrl+Alt+Del కీలను ప్రెస్ చేసినప్పుడు వచ్చే Task Managerలో Performance అనే విభాగంలోకి వెళితే అడుగు భాగంలో Up timeని అని ప్రస్తుత విండోస్ సెషన్ ఎప్పటి నుండి [illegible] చూపిస్తుంది.

## రెండు ఆపరేటింగ్ సిస్టమ్‌లు ఉన్నప్పుడు!




ఇప్పటికే మీ కంప్యూటర్లో Windows 7/ XP ఇన్‌స్టాల్ అయి ఉండి Windows 8 Consumer Previewని dual booting క్రింద వేరే పార్టీషన్‌లో ఇన్‌స్టాల్ చేసి వాడుతుంటే.. కంప్యూటర్‌ని ఆన్ చేసిన వెంటనే గతంలో బ్లాక్ స్క్రీన్‌పై తెల్లటి అక్షరాలతో గతంలో కన్పించే మాదిరిగా [illegible] బూట్ స్క్రీన్ పై చిత్రంలోని విధంగా వెరైటీగా కన్పించడాన్ని గమనించవచ్చు. అయితే ఈ సరికొత్త బూట్ మెనూ ఆకర్షణీయంగా ఉన్నా ఆ కొద్దిసేపు సిస్టమ్ కొద్దిగా స్లో అవుతున్నట్లు కొంతమంది కంప్లయింట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏ కారణం చేతైనా మీరు పాత బ్లాక్ అండ్ వైట్ బూట్ మెనూని పొందాలనుకుంటే Windows 8 Boot Managerలోనే అడుగున Change Defaults or Choose Other Options అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి Choose a default operating system అనే ఆప్షన్‌ని [illegible] Windows 8 కాకుండా మీ కంప్యూటర్లో ఉన్న Win XP, 7, Vista అనే రెండవ OS [illegible]. చివరిగా Continue బటన్‌ని క్లిక్ చేస్తే ఇక పాత స్టైల్ బ్లాక్ అండ్ వైట్ బూట్ మెనూ [illegible] వచ్చేస్తుంది. కొత్త బూట్ మెనూ చాలా బాగుంది, మరీ ఇబ్బందిగా ఉంటే తప్ప ఇలా [illegible].

ఒక్కోసారి విండోస్‌లో కొన్ని ఫైల్ పేర్లు బ్లూ కలర్‌లో కన్పిస్తుంటాయి. [illegible] వైరస్ అనుకుంటారు. అలా ఎందుకు కన్పిస్తాయో, పరిష్కారమేమిటో ఇక్కడ: [illegible]R1

## తెలియని లింకులను క్లిక్ చేసేముందు..

చూడండి.. ఈ క్రింద ఒక మేగజైన్ రీడర్ నాకు ఈ క్రింది లింక్‌ని పంపించారు. ఈ లింకుని ఏమీ ఆలోచించకుండా క్లిక్‌చేసి డౌన్‌లోడ్ చేసుకు




ంటే కీలాగర్ ఇంజిన్‌తో ఇబ్బందిపడవలసి వచ్చేది. సహజంగా ఏమీ సబ్జెక్ట్ లేకుండా, ఎందుకు మనకు ఆయా ఫైళ్లు పంపుతున్నారో bodyలో ఎక్కడా వివరంగా రాయకుండా ఇలాంటి అనుమానాస్పదమైన లింకులను పంపించే వారిని నమ్మకండి. కీలాగర్ల వంటి వాటిని EXE, BMP ఫైళ్లలోకి బైండ్ చేసి వాటిని మన సిస్టమ్‌లోకి ఏదో ఒక పద్ధతిలో పంపించడానికి ప్రయత్నిస్తుంటారు. ఏమాత్రం అవగాహన లేని వారు ఇలాంటి లింకులను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకుని.. ఇకపై తమ విలువైన సమాచారం ఇతరులకు చేరవేయబడుతున్నా తెలుసుకోలేక ఇబ్బందిపడుతుంటారు. కేవలం మీకు నమ్మకం ఉన్న వారి నుండే లింకులను అంగీకరించండి. ఏదైనా తేడా జరిగితే వారి వద్ద క్లారిఫై చేసుకునే అవకాశముంటుంది.

## వెబ్‌పేజీలు PDF ఫార్మేట్‌లోకి

మనం ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చేసేటప్పుడు మనకు నచ్చిన వెబ్‌పేజీలను PDF ఫైళ్లుగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి http://www.pdfdownload.org/ అనే వెబ్‌సైట్‌లో లభించే PDF Download అనే ఎక్స్‌టెన్షన్ ఉపయోగపడుతుంది. ఇది అన్ని రకాల బ్రౌజర్లని సపోర్ట్ చేస్తుంది. ట్రై చేయండి. ఈ ఎక్స్‌టెన్షన్‌ని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత ప్రస్తుతం మనం బ్రౌజ్ చేస్తున్న వెబ్‌పేజీని ఉన్న ఫళంగా PDF ఫార్మేట్‌లోకి మార్చుకోవచ్చు.




Windows Vista, 7లలోని పేరెంటల్ కంట్రోల్ ఆప్షన్ల సాయంతో [illegible] కావలసిన విధంగా పరిమితులు విధించొచ్చు.

## తరచూ ఓపెన్ చేసే సైట్ల పిన్నింగ్

మనం నెట్‌కి కనెక్ట్ అయిన వెంటనే Gmail, Facebook, http://computerera.co.in వంటి తరచూ ఓపెన్ చేసే వెబ్‌సైట్లని Windows 8లోని




Metro UIలో ఓ అప్లికేషన్ రూపంలో పిన్ చేసుకోవడం చాలా సులభం. దీనికిగాను Metro UIలోని Internet Explorer ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేసి మీరు pin చేసుకోదలుచుకున్న వెబ్‌సైట్‌ని ఓపెన్ చేసి మౌస్‌తో రైట్‌క్లిక్ చేస్తే పై చిత్రంలోని విధంగా అడుగున అప్లికేషన్ బార్ వస్తుంది. అందులో Pin ఐకాన్‌ని క్లిక్ చేస్తే ఇకపై ఆ వెబ్‌సైట్ Metro UIలో ఓ ఐకాన్‌లా వస్తుంది.

## Metro అప్లికేషన్ల అప్‌డేట్లు అన్నీ సులభం




ఎక్కువగా వాడే అప్లికేషన్లని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉంటే మరిన్ని సదుపాయాలు పొందొచ్చు, వాటిలో ఏమైనా bugలు ఉంటే పూడ్చుకోవచ్చు. విండోస్ 8లో మనం ఇన్‌స్టాల్ చేసుకునే వివిధ Metro అప్లికేషన్లకు ఏమైనా అప్‌డేట్లు లభిస్తుంటే వాటిని ఒక్క క్లిక్‌తోనే ఇన్‌స్టాల్ చేసుకునే వీలు కలుగుతోంది. Metro UIలోని Store ఐకాన్‌పై క్లిక్ చేస్తే అది ఓపెన్ అయి, కుడిచేతి వైపు చివర్న Updates (8) అని బ్రాకెట్‌లో ఎన్ని అప్లికేషన్ల యొక్క updates లభిస్తున్నాయో వాటి సంఖ్యని చూపిస్తుంది. ఆ ఐకాన్‌ని క్లిక్ చేస్తే ఆయా అప్లికేషన్ల జాబితా వస్తుంది. వాటిలో మనం వేటికైతే తాజా updates ఇన్‌స్టాల్ చేయదలుచుకున్నామో వాటిని ఎంచుకుని Install అనే బటన్‌ని కొడితే సరిపోతుంది. ఇలా అప్లికేషన్లని అప్‌డేటెడ్‌గా ఉంచుకోవచ్చు.

## ప్రతీసారీ పాస్‌వర్డ్ అడగకుండా..

మీరొక్కరే మీ కంప్యూటర్‌ని వాడుతుంటే ప్రతిసారీ అందులోకి వెళ్లడానికి మీ యూజర్ అకౌంట్ యొక్క పాస్‌వర్డ్‌ని ఎంటర్ చేయడం కష్టంగా అన్పిస్తున్నట్లయితే పాత విండోస్ వెర్షన్లలో మాదిరిగానే Win 8లో కూడా కీబోర్డ్‌పై Win+R కీలను కలిపి ప్రెస్ చేసినప్పుడు వచ్చే Run డైలాగ్‌బాక్స్‌లో control userpasswords2 అని టైప్‌చేసి వెంటనే పై చిత్రంలోని విధంగా వచ్చే బాక్స్‌లో Users must enter a user name and password to use this computer అనే ఆప్షన్‌ని టిక్ తీసేసి OK కొడితే ఇకపై పాస్‌వర్డ్ ప్రతిసారీ అడగబడదు.




## Start మెనూ కావాలంటే తెప్పించొచ్చు

విండోస్ 95, 98, Me, 2000, XP, Vista, 7 వంటి వివిధ ఆపరేటింగ్ సిస్టమ్‌లలో పదిహేనేళ్లకు పైగా Start మెనూకి అలవాటు పడిన ప్రాణాలు Windows 8లో అస్సలు స్టార్ట్ మెనూనే ఉండదనే భావనని జీర్ణించుకోలేకపోతున్నాయి. కేవలం Start Menu ఉండదన్న ఒక్క కారణంతో Windows 8ని ప్రయత్నించడానికి వెనకాడేవారూ లేకపోలేదు. ఈ నేపధ్యంలో కొన్ని థర్డ్‌పార్టీ సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా Win 8లో స్టార్ట్ మెనూని తిరిగి పొందవచ్చు. http://lee-soft.com/vistart/ అనే లింక్‌లో లభించే ViStart అనే ప్రోగ్రామ్‌ని గనుక ఇన్‌స్టాల్ చేసుకుంటే విండోస్ 8లో ఇకపై మునుపటిలా Start Menu ఎంచక్కా వచ్చేస్తుంది. మనం కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసుకున్న

కొన్నిచోట్ల బార్‌కోడ్లు కన్పిస్తుంటాయి కదా, వాటిని మీరూ తయారు చేసుకోవచ్చు, సింపుల్ ప్రాసీజర్ ఇక్కడ: http://goo.gl/ZNLKE

### హార్డ్‌డిస్క్ గురించి సమాచారం ఇలా..




మన పిసిలోని హార్డ్‌డిస్క్ యొక్క type, serial number, buffer size, firmware version, capacity వంటి సకల సమాచారాన్ని తెలుసుకోవడానికి www.hdtune.com అనే లింకులో లభించే HD Tune అనే సాఫ్ట్‌వేర్ బాగా పనికొస్తుంది.

### వైర్‌లెస్ కనెక్షన్లు నెమ్మదిగా పనిచేస్తున్నాయా?

ఒకే ఇంటర్నెట్ కనెక్షన్‌ని పిసి గానీ, టివి వంటి ఏదైనా డివైజ్‌కి LAN కేబుల్ ద్వారానూ, Wi-Fi రూటర్ ద్వారానూ కనెక్ట్ చేసి చూస్తే వైర్డ్ కనెక్షన్ వేగంగా అన్పిస్తుంది. దీనికి కారణం సెకనుకి 54Mbit డేటాని ట్రాన్స్‌ఫర్ చేయగలవని చెప్పగలిగే వై-ఫై పరికరాలు కూడా ప్రాక్టికల్‌గా చూస్తే కేవలం 22 Mbit సగటు ట్రాన్స్‌ఫర్ రేట్‌నే కలిగి ఉంటుంటాయి.

Flax అనే చిన్న ప్రోగ్రామ్‌ని ఉపయోగించి Text పనిమేషన్లని SWF ఫార్మెట్‌లో చేసుకోవచ్చు.



ప్రోగ్రాములన్నీ Windows 7లో ఎలాగైతే రెండు విభాగాలుగా కన్పిస్తాయో [illegible] పై చిత్రంలో నేను Windows 8 Build 8250ని వాడుతూ Start మెనూనీ పొందడాన్ని [illegible]

## Windows 8లో సేఫ్ మోడ్ వాడలేమా

**కం**ప్యూటర్ సరిగ్గా బూట్ అవకపోతే ఆన్ చేసిన వెంటనే కీబోర్డ్‌పై ఉం[illegible] ప్రెస్ చేస్తూ Safe Mode ఆప్షన్ పొందడం మనకు బాగా అలవాటు. అయితే Windows 8[illegible] Safe Mode ఆప్షన్ ఇలా కన్పించదు. Safe Modeని పొందాలంటే కొన్ని సెట్టింగులు చేయాలి. Me[illegible]లోని Search బాక్స్‌లో cmd.exe అని టైప్‌చేసి కమాండ్ ప్రాంప్ట్‌ని వెదికి పట్టుకుని దానిపై [illegible] Run As Administrator అనే ఆప్షన్‌తో రన్ చేయండి. ఇప్పుడు కమాండ్ ప్రాంప్ట్ వద్ద.. bced[illegible] అనే కమాండ్‌ని టైప్ చేసి ఎంటర్ కొట్టండి.




దీంతో క్రింది చిత్రంలోని విధంగా మన కంప్యూటర్ యొక్క Windows Boot Manager, Windows




Boot Loaderలకు సంబంధించిన సమాచారం కన్పిస్తుంది. అందులో ide[illegible] ప్రదేశం వద్ద ఉన్న స్ట్రింగ్ వద్ద రైట్‌క్లిక్ చేసి Mark అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. ఆ Identifier[illegible]లోకి కాపీ చేసుకుని Notepad ఓపెన్ చేసి Paste చేయండి.

**ఇ**ప్పుడు అదే కమాండ్ ప్రాంప్ట్‌లో bcedit /copy {identifier} /d "<desc[illegible] Safe Mode)" అనే మాదిరిగా కమాండ్‌ని ఇవ్వాలి. ఇందులో identifier వద్ద మనం ఇంత[illegible] చేసుకున్న విలువను ఇవ్వాలి. అలాగే description వద్ద మనకు నచ్చిన పేరుని ఇవ్వొచ్చు. [illegible] కమాండ్‌ని ఇవ్వాక ఎంటర్ కొడితే ఆయా మార్పులు విండోస్ బూట్ మేనేజర్‌లో చో[illegible]

**కేవలం ఒక సాధారణ కేబుల్‌తో పలు రకాల సెల్‌ఫోన్లని మన కంప్యూ[illegible] USB పోర్ట్ ద్వారా ఛార్జింగ్ చేసుకోవచ్చని తెలుసా? ఆ కేబుల్ వివరాలు ఇక్కడ: [illegible]Hst4**

## Youtube వీడియోలు స్క్రీన్ మొత్తం వచ్చేలా

**యూ**ట్యూబ్ వెబ్‌సైట్‌తో ఒక అసౌకర్యముంది. మనం 1920x1200 రిజల్యూషన్ కలిగిన మోనిటర్‌ని వాడుతున్నా, 800x600 రిజల్యూషన్



కలిగిన మోనిటర్‌ని వాడుతున్నా వీడియో సైజ్ మాత్రం Full Screen మోడ్‌లోకి మారేటంత వరకూ అన్ని రిజల్యూషన్లకీ ఫిక్స్‌డ్‌గానే ఉంటుంది. ఎక్కువ రిజల్యూషన్ ఉన్న మోనిటర్లని వాడేవారు తమ స్క్రీన్‌పై ఏదో ఒక మూలన ఇలా చిన్న యూట్యూబ్ వీడియో విండోలను ఇష్టపడరు. అలాంటి వారి కోసం Google Chrome బ్రౌజర్‌లో వాడగలిగేలా Window Expander for Youtube అనే ఎక్స్‌టెన్షన్ లభిస్తోంది. ఇది బ్రౌజర్ యొక్క పూర్తి సైజ్‌కి వీడియోలను ఆటోమేటిక్‌గా అడ్జెస్ట్ చేసేలా కాన్ఫిగర్ చేసుకోవచ్చు. ఈ ఎక్స్‌టెన్షన్ అడ్రస్‌బార్‌లో ఒక ఐకాన్‌ని పొందుపరుస్తుంది. దీని సాయంతో విండోని అవసరం అయినప్పుడు expand చేసుకోవచ్చు, లేదా shrink చేసుకోనూవచ్చు. ఓసారి ప్రయత్నించండి.

## ఫైళ్ల షేరింగ్ దీనితో మరింత సులభం

**మె**యిల్ ఆటాచ్‌మెంట్ల ద్వారా EXE వంటి ఎక్స్‌టెన్షన్ నేమ్ కలిగిన ఫైళ్లని షేర్ చేసుకోవడానికి వీలుపడదు. అదీగాక ఫైల్ సైజ్‌కి పరిమితి ఉంటుంది. ఇలాంటి పరిమితులు ఏమీ లేకుండా ఎవరితోనైనా ఏ తరహా ఫైళ్లనైనా సులభంగా షేర్ చేసుకోవడానికి **http://ge.tt/** అనే వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. మనం ఏ ఫైల్‌నైతే షేర్ చేయాలనుకుంటున్నామో దాన్ని ఎంచుకుంటే అది ఆటోమేటిక్‌గా అప్‌లోడ్ అయి ఓ లింకు మనకు అందిస్తుంది. ఆ ప్రక్కనే ఆ ఫైల్‌ని మెయిల్, ఫేస్‌బుక్, ట్విట్టర్ల ద్వారా మిత్రులతో పంచుకునే అవకాశం లభిస్తుంది. ప్రతీ ఫైల్ 30 రోజుల వరకూ అందుబాటులో ఉంటుంది.




**Advanced IE Password Recovery అనే ప్రోగ్రామ్‌ని వాడి [illegible]లో మనం స్టోర్ చేసిన పాస్‌వర్డ్‌లు పొందొచ్చు.**

## MsConfigలోనూ మార్పులు చేయాలి..

Safe Modeని పొందడానికి మరికొన్ని చిన్న చిన్న స్టెప్‌లు ఉన్నాయి. Win+R కీలను ప్రెస్ చేసి Run డైలాగ్‌బాక్స్‌లో msconfig అని టైప్ చేసి వెంటనే వచ్చే System Configuration విండోలో Boot అనే స్క్రీన్‌లోకి వెళ్లి




Safe Boot అనే ఆప్షన్‌ని టిక్ చేసి, Make all boot settings permanent అనే ఆప్షన్‌ని కూడా టిక్ చేసి OK కొట్టండి. స్క్రీన్‌పై ఓ కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. Yes క్లిక్ చేయండి. ఇప్పుడు కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేసి Windows




మునుపటి వెర్షన్లలో మాదిరిగా కీబోర్డ్‌పై F8 కీని ప్రెస్ చేస్తుంటే boot menuలో మనం ఇంతకుముందు చేసిన మార్పులకు తగ్గట్లుగా Safe Mode ఆప్షన్ కూడా కొత్తగా వచ్చి చేరుతుంది. దాన్ని సెలెక్ట్ చేసుకుంటే సరిపోతుంది.

## అప్లికేషన్లు బ్లాక్ చేయబడుతుంటే..




ఇప్పటికే Internet Explorer 9 వెర్షన్ వాడుతున్న వారు గమనించే ఉంటారు.. IE9లో పొందుపరచబడిన Smart Screen Filter అనే సదుపాయం ఫిషింగ్ వెబ్‌సైట్ల బారిన మనం పడకుండా కాపాడుతూ ఉంటుంది. సెక్యూరిటీ పరంగా మంచిదే అయిన ఈ సదుపాయాన్ని Windows 8లో మైక్రోసాఫ్ట్ సంస్థ అప్లికేషన్లకి కూడా వర్తింపజేసింది. నెట్ నుండి సరైన పేరూ, ఊరూ లేని అప్లికేషన్లని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు Windows protected your PC అని మెసేజ్ కన్పించి ఆ అప్లికేషన్ ఇన్‌స్టలేషన్ అడ్డుకోబడవచ్చు. అయితే మీరు డౌన్‌లోడ్ చేసినది మంచి అప్లికేషనే అని మీకు నమ్మకం కుదిరినట్లయితే మీ స్వంత భరోసా మీద అదే స్క్రీన్‌లో More Info అనే లింక్‌ని క్లిక్ చేసి Run anyway అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఆ ప్రోగ్రామ్ ఇన్‌స్టలేషన్ కొనసాగించబడుతుంది. ఇలా నమ్మకం ఉన్న అప్లికేషన్లని ఇన్‌స్టాల్ చేసుకుంటూ రిస్క్ అనుకున్నని విండోస్ చెప్పిన ప్రకారం వదిలేయొచ్చు.

## డిస్క్ లోపాలు సరిచేసేటప్పుడు కొత్త ఆప్షన్

హార్డ్‌డిస్క్‌లోని వివిధ పార్టీషన్లలో ఉన్న డిస్క్ లోపాల్ని గుర్తించడానికి ఆయా డ్రైవ్‌లపై రైట్‌క్లిక్ చేసి Properties>Tools>Check Now అనే ఆప్షన్‌ని




సెలెక్ట్ చేసుకుంటూ ఉంటాం కదా! గత వెర్షన్‌కి భిన్నంగా విండోస్ 8లో ఈ ప్రోగ్రామ్‌లో కొత్తగా మరో ఆప్షన్ వచ్చి చేరింది. Scan drive అనే మొదటి ఆప్షన్‌ని గనుక సెలెక్ట్ చేసుకుంటే ఓ పక్క మనం ఎంచుకున్న డ్రైవ్‌లో లోపాలు ఏమైనా ఉన్నాయేమో స్కానింగ్ జరుగుతూనే ఉంటుంది, మనం అదే డ్రైవ్‌లోని ఫైళ్లని ఉపయోగించుకోనూ వచ్చు.

## డ్రైవ్‌లో కీలకమైన లోపాలు ఉంటే!

మన హార్డ్‌డిస్క్‌లోని ఏదైనా పార్టీషన్‌లో భారీ మొత్తంలో bad sectors, ఫైల్ సిస్టమ్ లోపాలు చోటుచేసుకున్నాయన్న సందేహం మనకు వచ్చినట్లయితే.. Scan and repair drive అనే రెండవ ఆప్షన్ ద్వారా పూర్తిగా ఆ డ్రైవ్‌ని స్కాన్ చేయడం అవసరం. ఇలా రెండవ ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకున్నప్పుడు స్కానింగ్ పూర్తయ్యే వరకూ ఆ డ్రైవ్ మనకు అందుబాటులో ఉండదు.

**మీరు C లాంగ్వేజ్ నేర్చుకుంటున్నారా? stdio.h ఫైల్‌ని ఎందుకు వాడుతుంటారో మీకు తెలుసా? ఇక్కడ చూడండి:: http://goo.gl/JNJ9c**

## వ్యక్తి వివరాలు ఇలా..

ఇ-మెయిల్స్‌ని పిసిలోకి పొందడానికీ, ఇతరులకు పంపించడానికీ Outlook సాఫ్ట్‌వేర్‌ని వాడుతున్న వారు www.xobni.com Xobni అనే లింకులో లభించే Xobni అనే ప్లగ్-ఇన్‌ని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఇకపై మనకు వచ్చిన మెయిల్ ఐడి ఆధారంగా ఆ వ్యక్తి యొక్క Facebook, Twitter ప్రొఫైల్ పిక్చర్లు ఇతర అన్ని పబ్లిక్ వివరాలూ తెలుసుకోవచ్చు.







**దాదాపు అధికశాతం హార్డ్‌వేర్ పరికరాల సమస్యలు వాటి డ్రైవర్లని తొలగించి మళ్లీ రీఇన్‌స్టాల్ చేస్తే పరిష్కరించబడతాయి.**

## Metro, సాధారణ ప్రోగ్రాములకు మధ్యా..

Windows 8లో మామూలుగా మనం ఇన్‌స్టాల్ చేసుకునే అప్లికేషన్లతో పాటు Metro యూజర్ ఇంటర్‌ఫేస్‌లో రన్ అయ్యే అప్లికేషన్లు లభిస్తాయన్న విషయం గత సంచికలోనే చెప్పుకున్నాం కదా! విం



డోస్ పాత వెర్షన్లలో మాదిరిగానే Windows 8లోనూ ప్రస్తుతం ఓపెన్ అయి ఉన్న ఒక అప్లికేషన్ నుండి మరో అప్లికేషన్‌కి మధ్య మారడానికి Alt+Tab కీలను ప్రెస్ చేసుకోవచ్చు. అయితే పాత వెర్షన్లకీ విండోస్ 8కీ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏమిటంటే Win 8లో మనం Alt+Tabని వాడినప్పుడు అటు పిసిలో సాధారణంగా ఇన్‌స్టాల్ అయి ఓపెన్ చేయబడి ఉన్న అప్లికేషన్లతో పాటు, Metro అప్లికేషన్లు ఏవైనా ఓపెన్ చేయబడి ఉంటే అవి సైతం ఒకదాని తర్వాత ఒకటి switch అవుతాయి. మనకు కావలసిన ప్రోగ్రామ్ హైలైట్ అయినప్పుడు Alt+Tabలను రిలీజ్ చేస్తే సరిపోతుంది.

## Windows 8 Consumer Preview ఎన్నాళ్లు పనిచేస్తుంది?

ప్రస్తుతం మనం అందరం ఇన్‌స్టాల్ చేసుకుని వాడుతున్న Consumer Preview వెర్షన్ 15, జనవరి 2013 వరకే పని చేస్తుంది. అలా గడువు తీరడానికి 14 రోజుల ముందు నుండి "This pre-release version of Windows will expire soon. Go to Windows Activation to purchase and install a releaseed version of Windows" అనే మెసేజ్ చూపించబడుతూ ఉంటుంది. ఇలా ఎక్స్‌పైర్ అయిన తర్వాత కూడా ఇదే వెర్షన్‌ని గనుక మనం వాడుతుంటే ప్రతి రెండు గంటలకు ఓసారి సిస్టమ్ దానంతట అది రీస్టార్ట్ అయిపోతుంది. అయితే ఈ consumer preview ఎక్స్‌పైరీ అయినా పనిచేసేలా చేసే టూల్స్

## ఆండ్రాయిడ్ అప్లికేషన్లు, గేమ్స్ సిడి

ప్రస్తుతం ప్రతీ ఒక్కరి దగ్గరా ఆండ్రాయిడ్ ఫోన్లు గానీ, టాబ్లెట్‌లు గానీ ఉంటున్నాయి. Android Marketలో అధికశాతం నాణ్యమైన అప్లికేషన్లు పెయిడ్ అప్లికేషన్లు అవడం వల్ల వాటిని చాలామంది కొనలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో అద్భుతమైన ఆండ్రాయిడ్ అప్లికేషన్లని ఏర్చికూర్చి 'కంప్యూటర్ ఎరా' తెలుగు మేగజైన్ ఓ సిడిని విడుదల చేసింది. వీటిని నేరుగా మీ ఆండ్రాయిడ్ ఏ వెర్షన్‌కి చెందిన ఫోన్/టాబ్లెట్‌లో అయినా ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఈ అద్భుతమైన సిడి ధర రూ. 300/- దీన్ని తెప్పించుకోదలుచుకున్న వారు రూ. 25 బ్యాంక్ ఛార్జీలతో కలిపి మొత్తం రూ. 325/- మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా **30810472378** అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి, 9000239948 అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి పంపిస్తాం. N. Sridhar, FlatNo:303,Sai Pavan Nivas, Dayarguda, Kukatpally, Hyderabad - 72 అనే అడ్రస్‌కి పోస్టాఫీస్ నుండి మనియార్డర్ చేసి కూడా మీరు ఈ సిడిని ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా నేరుగా మీ ఇంటికే తెప్పించుకోవచ్చు. దీన్ని మిస్ అవకండి.



విండోస్‌లో ముఖ్యమైన అప్‌డేట్లతో పాటు మనకు అవసరం లేని అప్‌డేట్లు కూడా చూపించబడుతుంటే వాటిని కన్పించకుండా చేయడం ఇలా: http://goo.gl/aMYYA

## విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు

తెలుగులో మొట్టమొదటిసారిగా 1996లో కంప్యూటర్ సాహిత్యాన్ని ప్రారంభించిన మన కంప్యూటర్ ఎరా తెలుగు పత్రిక సంపాదకులు నల్లమోతు శ్రీధర్ వివిధ ఇంజనీరింగ్, PG కాలేజీలు, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌ల విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించనున్నారు. మీకు ఏదైనా కాలేజ్ ఉన్నా, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ఉన్నా లేదా మీ ప్రాంతంలో కనీసం 50 మంది సమూహం ఉంటే **9000239948** అనే నెంబర్‌లో నల్లమోతు శ్రీధర్ గారిని సంప్రదించి సెమినార్ వివరాలను తెలుసుకుని మీ కాలేజీలో/ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించవచ్చు.

ఐ.టి. రంగంలో భవిష్యత్ ఎలా ఉంటుంది, విద్యార్థులు తమ ఆలోచనావిధానాన్ని ఎలా మలుచుకోవాలి, ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి, విజయవంతంగా ఐ.టి. రంగంలో నిలదొక్కుకోవడానికి విద్యార్థులు ఆచరించవలసిన గైడ్‌లైన్స్ వంటి పలు అంశాలు ఈ సెమినార్లలో వివరించడం జరుగుతుంది. విద్యార్థులకు దిశానిర్దేశం చేసి వారి ఉజ్వల భవిష్యత్‌కి ఉపయోగపడే ఈ సెమినార్లని మీ విద్యార్థులకు అందించడం ద్వారా వారికి ఇచ్చితంగా మేలు చేసిన వారు అవుతారు.

ఇకపోతే కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా కంప్యూటర్ అంటే ఏమీ తెలియని బిగినర్స్ కోసమూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించాం. మీ మిత్రుల్లో కావచ్చు, మీ ఆఫీస్ సిబ్బంది కావచ్చు.. కనీసం 30 మంది నేర్చుకోవాలన్న తపన ఉన్న వారు ఉంటే సెమినార్లకి సంబంధించిన వివరాల కోసం **9000239948** అనే నెంబర్‌లో సంప్రదించి సద్వినియోగం చేసుకోగలరు.

## ఫైర్‌ఫాక్స్ హిస్టరీ ఆటోమేటిక్‌గా క్లీనింగిలా..

ఫైర్‌ఫాక్స్ వంటి ఏ వెబ్ బ్రౌజర్‌లో అయినా మనం ఓపెన్ చేసిన వెబ్‌సైట్ల వివరాలు ఎప్పటికప్పుడు Historyలో సేవ్ అవుతుంటాయి. వాటిని మనం స్వయంగా క్లీన్ చేసుకోవలసిన పనిలేకుండా వారానికోసారో, 15 రోజులకోసారో మనం సెట్ చేసుకున్న సమయంలో దానంతట అదే హిస్టరీ క్లీన్ చేయబడేలా ఏర్పాటు చేసుకోవడానికి http://goo.gl/61QUf అనే లింక్‌లోని ఎక్స్‌టెన్షన్ పనికొస్తుంది. మనం ఎంచుకున్న కాలపరిమితికి మించి బ్రౌజర్‌లో సేవ్ చేయబడి ఉన్న హిస్టరీలోని వెబ్‌సైట్ల వివరాలన్నింటినీ ఈ ఎక్స్‌టెన్షన్ దానంతట అదే తొలగిస్తుంది.

ఆన్‌లైన్‌లో క్రెడిట్‌కార్డ్ వివరాలు ఇవ్వబోతున్న పేజీ https ప్రోటోకాల్‌లో ఉంటేనే వివరాలు ఇవ్వండి. అది సెక్యూర్డ్‌గా ఉంటుంది.

నెట్‌లో అనధికారికంగా చలామణి అవుతున్నాయనుకోండి. మైక్రోసాఫ్ట్ సంస్థ అక్టోబర్ 2012లో Windows 8 Final Version విడుదల చేసే ప్రయత్నాల్లో ఉంది. సో అందరూ ఆ వెర్షన్‌కి మారవలసి ఉంటుంది.

## Picture Passwordలను ఇలా పెట్టుకోవచ్చు

విండోస్ కంప్యూటర్లోకి లాగిన్ అవడానికి సాధారణ పాస్‌వర్డ్‌లతో సరిపెట్టుకోకుండా gestures సాయంతో ఫొటోలను పాస్‌వర్డ్‌లుగా పెట్టుకోవచ్చు.




Win+C కీలను ప్రెస్ చేస్తే వచ్చే Charms barలో Searchలో Picture Password అని వెదికి పట్టుకుని దాన్ని ఓపెన్ చేయండి. ఇప్పుడు యూజర్ అకౌంట్ క్రింద ఉండే Create a picture password అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే ప్రస్తుతం మన పాస్‌వర్డ్‌ని టైప్ చేయమంటుంది. ఆ తర్వాత మనం పాస్‌వర్డ్‌గా పెట్టదలుచుకున్న ఫొటోని ఎంచుకుని దానిపై మౌస్‌తో గానీ, టచ్‌స్క్రీన్ ల్యాప్‌టాప్ వంటివైతే వేలితో గానీ మనకు నచ్చిన షేప్‌లో, నచ్చిన ప్రదేశంలో గీస్తే ఇకపై ఆ gesture పాస్‌వర్డ్‌గా పరిగణించబడుతుంది.

## కావలసిన చోట కమాండ్ ప్రాంప్ట్..




ఫైళ్లని, ఫోల్డర్లని యాక్సెస్ చేయడానికి మనం ఉపయోగించే Windows Explorer విషయంలో Windows 8 చాలా మార్పులను ప్రవేశపెట్టింది. ఇకపై ఏ ఫోల్డర్‌లో ఉన్నా అక్కడికక్కడ ఆ పాత్‌లో కమాండ్ ప్రాంప్ట్ ఓపెన్ చేయాలంటే File మెనూలోకి వెళ్లి Open command prompt అనే సబ్ మెనూలో ఉండే రెండు ఆప్షన్లలో తగిన ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుంటే.. నేరుగా ప్రస్తుతం మనం ఉన్న పాత్ కమాండ్ ప్రాంప్ట్‌లో ఓపెన్ చేయబడుతుంది.

## ISO ఫైళ్లని mount చేసుకోవడం




ఇంటర్నెట్ నుండి మనం డౌన్‌లోడ్ చేసుకునే .ISO ఎక్స్‌టెన్షన్ నేమ్ కలిగిన ఫైళ్లని ఇంతకాలం ఒక ఖాళీ సిడి/డివిడిలోకి రైట్ చేసుకున్న తర్వాత గానీ, లేదా Power ISO వంటి సాఫ్ట్‌వేర్లతో ఓపెన్ చేసుకుని గానీ వాడుకోవలసి వచ్చేది. ఇప్పుడు ఆ బాధ లేదు. Windows 8 నేరుగా ISO ఫైళ్లని ఓపెన్ చేయగలుగుతుంది. ISO ఫైల్ ఎక్కడ ఉందో ఆ పాత్‌లోకి వెళ్లి దాన్ని డబుల్ క్లిక్ చేస్తే వెంటనే వచ్చే విండోలో Disk Image Tools అనే ఆప్షన్ కన్పిస్తుంది. అందులో Mount అనే బటన్‌ని క్లిక్ చేస్తే సరి. అందులోని ఫైళ్లు లభిస్తాయి.

## Metro UI కోసం ఓ అప్లికేషన్ లభిస్తోంది

విండోస్ 8లోని Metro యూజర్ ఇంటర్‌ఫేస్‌లోని పలు రకాల సెట్టింగుల్ని మనకు తగిన విధంగా tweak చేయడానికి http://computerera.co.in/link/metroui లింక్‌లో ఓ టూల్ లభిస్తోంది, వాడి చూడండి. వచ్చే సంచికలో మరో వినూత్నమైన అంశంపై ప్రత్యేక వ్యాసంతో కలుద్దాం. ●




**46 GB డేటాని ఒక్క డిస్క్‌లో రైట్ చేసుకోగలిగే బ్లూ-రే రైటర్ ఎలా ఉంటుందో చూశారా? ఇక్కడ చూడవచ్చు: http://goo.gl/1bH5c**

## మీ పిడిఎఫ్ ఫైళ్లు లాక్ చేయబడి ఉంటే ఆన్‌లైన్‌లో ప్రయత్నించండి

అడోబ్ Acrobat ప్రోగ్రామ్ ద్వారా PDF ఫైళ్లని తయారు చేసుకునే సమయంలో వాటికి పలు పరిమితులు విధించుకోవచ్చు. ఆ ఫైల్‌లోని మేటర్ ఇతరులు కాపీ చేయకుండా, లేదా ప్రింట్ తీయడానికి లేకుండా లేదా ఏకంగా PDF ఫైల్‌నే ఓపెన్ చేయడానికి లేకుండా రిస్ట్రిక్షన్లు పెట్టుకోవచ్చు. ఒకవేళ ఇలా ప్రొటెక్ట్ చేయబడిన PDF ఫైల్‌ని unlock చేసి అది ఓపెన్ అయ్యేలా, ఆ ఫైల్‌లోని మేటర్ కాపీ అయ్యేలా లేదా ప్రింట్ తీసుకోగలిగేలా చేయాలంటే http://www.unlock-pdf.com/ అనే వెబ్‌సైట్ మనకు ఉపయోగపడుతుంది. మన కంప్యూటర్లో స్టోర్ చేయబడి ఉన్న ఫైల్‌ని ఎంచుకుని Unlock File అనే బటన్‌ని క్లిక్ చేస్తే అది ఆ ఫైల్‌ని Unlock చేసి అందిస్తుంది.




**మన రామ్ మాడ్యూళ్లలో కొన్ని అడ్రస్‌లు డామేజ్ అయి ఉంటే, విండోస్ ఇన్‌స్టలేషన్ ముందుకు సాగదు. ఎర్రర్ మెసేజ్‌తో ఆగిపోతుంది.**


FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్ DSC SCH.ASSTS. BOOKS
EVER LATEST
జనరల్ నాలెడ్జ్
కరంట్ అఫైర్స్
D.S.C
ACCORDING TO NEW PATTERN
SGT
SCHOOL ASSISTANTS
TELUGU PANDITS
HINDI PANDITS
PET
Also Read SGT & School Assistants Specials
₹199
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
PERSPECTIVES IN EDUCATION
₹159
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
ACCORDING TO NEW SYLLABUS
₹399
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
సోషల్ స్టడీస్
TEACHING METHODOLOGY
₹149
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
మ్యాథమేటిక్స
కంటెంట్
ACCORDING TO NEW SYLLABUS
₹249
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
మ్యాథమేటిక్స
TEACHING METHODOLOGY
₹149
DSC
TEACHER RECRUITMENT TEST
కంటెంట్
₹349
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
TEACHING METHODOLOGY
₹149
DSC
కంటెంట్
₹249
DSC
TEACHER RECRUITMENT TEST
SCHOOL ASSISTANTS
బయలాజికల్ సైన్స్
TEACHING METHODOLOGY
₹149
BOOKS AVAILABLE AT ALL LEADING BOOKSTALLS
పుస్తకాలు కావలసినవారు పుస్తకం ఖరీదుతోపాటు రూ.20(పోస్టేజి) అదనంగా ఎమ్.ఓ. చేయవలెను.
పోటీ పరీక్షల్లో నెంబర్ 1
సం॥ చందాదారులకు రూ.250
విలువైన పుస్తకాలు ఉచితం.
విజేతకాంపిటీషన్స్
₹25
BANDLA PUBLICATIONS
2-2-1130/24/1/Dr1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta, Hyderabad-44.
Ph: 27673494, Cell: 9963293399

# డిజిటల్ లైఫ్ స్టైల్

ఇప్పట్లానే కొన్నేళ్ల క్రితమూ జనాలకు అభిప్రాయాలు ఉండేవి. కానీ వాటిని చుట్టుపక్కల ఉన్న ఓ నలుగురైదుగురితో తప్ప పంచుకోగలిగే వారు కాదు. కొన్నిసార్లయితే కొన్ని విషయాలపై తమ అభిప్రాయాన్ని వెల్లడించే వేదిక ఏదీ లేక మౌనంగా ఎన్నో భావోద్వేగాల్ని అణిచిపెట్టుకుంటూ గడిపే వారు. అప్పట్లో మన గోడు వినే వారు ఉండేవారు కాదు. ఇప్పుడు




సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లు, వర్చ్యువల్ ప్రపంచం పుణ్యమా మనసులో ఇలా ఏదైనా అన్పించడం ఆలస్యం.. అది మంచైనా చెడైనా క్షణాల్లో ఏ Facebook లోనో, Google+లోనో రాసేసుకుంటూ వెళ్తున్నాం.

ఒక విషయాన్ని ఎవరితోనైనా పంచుకునేటప్పుడు గతంలో చాలా తర్జనబర్జన పడ్డాక గానీ పంచుకునేవాళ్లం కాదు. మన భావాలు అవతలి వాళ్ల ఉన్నవి ఉన్నట్లు అర్థం చేసుకోగలిగిన మెచ్యూరిటీ ఉన్నవాళ్లా లేదా, అవతలి వారి ఏజ్, ఎలాంటివి ఎలాంటి వ్యక్తులతో పంచుకోవాలి.. వంటి ఎన్నో రకాల కాలిక్యులేషన్లు చేసుకున్న తర్వాత కానీ మన పెదాలు తెరుచుకునేవి కాదు.

ఇప్పుడు వెనుకాముందూ ఆలోచించే ప్రసక్తే లేదు.. ఏదైనా, ఎప్పుడైనా తోచింది వెళ్లగక్కేసి ఆవేశాన్ని స్థిమితపరుచుకోవడమే! వర్చ్యువల్ ప్రపంచమైనా మనకంటూ కొంత సామాజిక బాధ్యత ఉంది. మనం ఎప్పుడూ మనుషులు మారాలనీ, సమాజం మారాలనీ, రాజకీయ నాయకులు మారాలనీ ఎన్నో అభాండాలూ నిందలూ వేస్తుంటాం. ఒక్కసారి తరిచి చూసుకుంటే వ్యవస్థ కాదు మారాల్సింది మనమే!

అబ్బాయిలు అమ్మాయిల్ని లోకువ చేస్తూ.. 'పర్సులు ఖాళీ చేయడానికి, షాపింగ్‌లకు తప్ప అమ్మాయిలు పనికిరారు' అని కేప్షన్లు పెట్టి ఎక్కడో దొరికిన ఫొటోలు షేర్ చేస్తుంటారు. అమ్మాయిలు అబ్బాయిల్ని మరో రకంగా ఆడిపోసుకుంటూ ఉంటారు. ఇంకొకరు రాజకీయ నాయకుల్ని తిడుతుంటారు. మరొకరు సినిమాల్ని తిడుతుంటారు. మనం ఎలాంటి వైబ్రేషన్స్ ప్రపంచానికి వెదజల్లుతున్నాం? మనం సమాజంలో మంచిని కోరుకునే వాళ్లమే అయితే.. మన మొసలి కన్నీళ్లన్నీ నిజాలే అయితే సమాజం పట్ల బాధ్యత కలిగి సమాజం సక్రమంగా నడుచుకోవడానికి ఇతరులకు సమాజంపై నమ్మకం పెంచేలా Facebook, Orkut, Google+ వంటి సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలోనూ నడుచుకోవాలి గానీ రాసుకోవడానికి wall దొరికిందే తడవు అన్నట్లు మనసులో ఉన్న విషాన్నంతా వెళ్లగక్కుతూ పోతే.. ఆ విషం మరొకర్ని కలుషితం చేస్తూ పోతే మెరుగైన సమాజం లభిస్తుందా? ఎక్కడ మనం ఏం మాట్లాడినా దానికి ఓ చలనం అంటూ ఉంటుంది. ఎవర్నో ఒకర్ని అది ప్రేరేపిస్తుంది. మనం మంచిగా మాట్లాడితే మంచి దిశగా ఆ ప్రేరణ ఉంటుంది. చెడు మాట్లాడుతూ పోతే ఆ చెడు మనసుల్లో తిష్ట వేసుకుంటూ పోతుంది.

స్నేహితుల గురించి, అమ్మా, నాన్నల గురించీ ఎంతో పాజిటివ్ వైబ్రేషన్లు ఉన్న పోస్టులూ మనకు అక్కడక్కడా తారసపడుతుంటాయి. అయితే మనసుని కలుషితం చేసే పోస్టులకు స్పందించినంతగా ఇలాంటి మనసుని ఆహ్లాదపరిచే, అనుబంధాలను బలోపేతం చేసే పోస్టులకు స్పందించరు. ఎక్కడో ఓ గదిలో కంప్యూటర్ ముందు కూర్చుని మిగతా ప్రపంచం మొత్తాన్నీ వెలి వేసి.. కన్పించిన చోటల్లా విషం చిమ్ముకుంటూ కాలం వెళ్లదీస్తూ పోతే బయటా మనుషులు మిగలరు, వర్చ్యువల్ ప్రపంచంలోనూ మనుషులు మిగలరు. ఒక పాజిటివ్ వైబ్రేషన్ మనల్ని సంతోషపెట్టినంత ఏ ఫీలింగూ సంతోషపెట్టలేదు. అయితే దురదృష్టవశాత్తు పాజిటివ్ వైబ్రేషన్లకు స్పందించే సున్నితమైన మనస్సుని కూడా కోల్పోతున్నాం.

ప్రపంచాన్ని మార్చాలని ప్రతీ ఒక్కరికీ ఉంటుంది.. తాము మారాలని మాత్రం ఎవరికీ అన్పించదు. ప్రపంచాన్ని మార్చాలంటే మనం బయటి ప్రపంచంలోనూ, వర్చ్యువల్‌గానూ గడిపే విధానంలో మార్పు రావాలి. సెక్స్, ఎంటర్‌టైన్‌మెంట్, గాసిప్స్, సినిమాలూ, mms క్లిప్‌లు చూస్తూ పోవడం, రాజకీయ నాయకుల్ని తిట్టుకుంటూ అసంతృప్తులను చల్లార్చుకోవడం.. ఇలా తాడూ బొంగరం లేకుండా గంటల తరబడీ వర్చ్యువల్ ప్రపంచంలో గడిపి మనసుని కుళ్లబెట్టుకోవడం కన్నా కాస్తంత పక్కింటి వారితోనో, క్లోజ్ ఫ్రెండ్స్‌తోనో ఆహ్లాదకరమైన విషయాలపై మాట్లాడుకుంటూ గడపడం ద్వారా పరోక్షంగా మనం విషాలను చిమ్మడం మానేసి మనల్ని మనం మార్చుకుంటూ సమాజాన్ని రక్షించడం మొదలుపెట్టినట్లే అవుతుంది. - నల్లమోతు శ్రీధర్

## మేథమెటికల్ ఈక్వేషన్లని పరిష్కరించడానికి ఓ అద్భుతమైన మార్గం

వివిధ మేథమెటికల్ ఈక్వేషన్లని స్టెప్ బై స్టెప్ బోర్డ్‌పై లెక్చరర్ వేస్తూ వివరిస్తుంటే అర్థం చేసుకోవడం విద్యార్థులకు అలవాటు. అదే విధంగా ఎవరి సాయం లేకుండానే http://maxima.sourceforge.net అనే వెబ్‌సైట్‌లో లభించే Maxima అనే సాఫ్ట్‌వేర్‌తో గానీ, www.wolframalpha. com అనే వెబ్‌సైట్‌లో గానీ మనకు కావలసిన ఈక్వేషన్లని రాస్తే అవి పరిష్కరించబడడమే కాకుండా దశల వారీగా వాటి వివరణ కూడా చూపించబడుతుంది. ఎంత క్లిష్టతరమైన ఈక్వేషన్లయినా ఇట్టే అర్థమయ్యే విధంగా పరిష్కరించబడతాయి ఈ సర్వీసుల్లో!

హై క్వాలిటీ తెలుగు టెక్నికల్ వీడియోలతో తెలుగు కంప్యూటర్ సాహిత్యపు ఆద్యుడు నల్లమోతు శ్రీధర్‌చే నిర్వహించబడుతున్న యూట్యూబ్ ఛానెల్‌కి ఉచితంగా సబ్‌స్క్రైబ్ చేసి తాజా వీడియోలు పొందండి. ఇప్పటికి 1865 మందికి పైగా సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. ఆలస్యమెందుకు ఇక? క్రింది సైట్‌ని ఓపెన్ చేసి Subscribe బటన్‌ని క్లిక్ చేసి.. ఇ-మెయిల్ అలర్ట్‌లు పంపబడేలా సెట్ చేసుకోండి.. లేటెస్ట్ టెక్నాలజీ ఇక మీ మెయిల్‌కే వస్తుంది..

**http://youtube.com/nallamothu**

# Q & A

మీ డౌట్స్ పంపించవలసిన అడ్రస్

**ANY DOUBTS PLEASE**

**303, Sai Pavan Nivas, Daiceerguda, Kukatpalli, Hyd.**

సమయాభావం వల్ల ఫోన్/మెయిల్ ద్వారా డౌట్లు క్లారిఫై చేయబడ్డదు. ఫోన్‌చేసి వత్తిడిపెడితే నెంబర్ బ్లాక్‌లిస్ట్ అవుతుంది.

## Micromax Funbook టాబ్లెట్ కొనొచ్చా?

**మ**న బుక్‌లో ఆకాష్, Ubislate 7ల గురించి అంత నాణ్యమైనవి కావని రాశారు కదా, ఇప్పుడు మార్కెట్లో ఉన్న Micromax Funbook తీసుకోవచ్చా?

**- రామరాజు, తుని**

- స్పెసిఫికేషన్ల పరంగా చూస్తే వాటికన్నా Micromax Funbook మెరుగ్గా ఉంది. 1.2 GHz ప్రాసెసర్‌తో 4GB NAND స్టోరేజ్‌తో, అదీ ఆండ్రాయిడ్ తాజా వెర్షన్ అయిన ICS (Android 4.0)తో లభించడం, రూ. 6,500లకే



దొరకడం వల్ల అర్జెంటుగా తక్కువ బడ్జెట్ టాబ్లెట్‌ని కొనాలనుకునే వారు దీన్ని కొనొచ్చు. అయితే టాబ్లెట్ల వాడకం ప్రారంభ దశలోనే ఉంది. ఈ విషయం నేను ఆకాష్ సమయంలోనే చెప్పాను. కొన్నాళ్లు ఆగితే ఇవే తక్కువ ధరలకు మరింత శక్తివంతమైన టాబ్లెట్లు వస్తాయి.

### సైబర్ బుల్లింగ్ అంటే..?





ఒక వ్యక్తి మనతో ఇంటర్నెట్ ద్వారా కమ్యూనికేట్ చేయడం ఇష్టం లేదని తెలియజేసినా రిపీటెడ్‌గా మెయిల్స్, ఫేస్‌బుక్ వంటి వాటిలోనూ, ఇతర మార్గాల్లోనూ మెసేజ్‌లు పంపిస్తూ వేధించడాన్ని సైబర్ బుల్లింగ్‌గా పరిగణిస్తారు. ఇది చట్టపరంగా నేరం. అలాగే సదరు వ్యక్తి గురించి మనకు తెలిసిన సమాచారాన్ని వారికి తెలియకుండా వేర్వేరు చోట్ల వారి ప్రతిష్ఠకు భంగం కలిగేలా పోస్ట్ చేయడం కూడా సైబర్ బుల్లింగ్ క్రిందికే వస్తుంది. నేరస్థుడికి కఠినశిక్షలు ఉంటాయి.

## అన్ని సెట్టింగులూ విడిగా మార్చడం కష్టమవుతోంది

నాకు Facebook, Google+, Twitterలలో అకౌంట్లు ఉన్నాయి. ప్రొఫైల్ పిక్చర్‌ని మార్చాలనుకున్నప్పుడల్లా ప్రతీ సైట్‌కి విడివిడిగా మార్చడం కష్టంగా ఉంది. వీటన్నింటినీ ఒకేచోట మార్చొచ్చా? **- వినోద్‌కుమార్, హైదరాబాద్**





- ఒకటి కంటే ఎక్కువ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లు వాడే ప్రతీ ఒక్కరూ ఎదుర్కొనే సమస్యే ఇది. మీకు **http://blisscontrol.com/** అనే వెబ్‌సైట్ పనికొస్తుంది. ఇందులో ఎడమచేతి వైపు change profile pic, change bio, password, change email settings, change design, change 3rd party permissions అనే ఆప్షన్ల నుండి మనం మార్చాలనుకున్న అంశాన్ని ఎంచుకుని కుడిచేతి వైపు Facebook, Twitter, Linkedin, Google+, Flickr, Tumblr వంటి సర్వీసుల నుండి ఒకదాన్ని ఎంచుకుని అక్కడికక్కడే మార్చుకోవచ్చు.

## అప్లికేషన్లని విడిగా ఇన్‌స్టాల్ చేయాలి..

**నే**ను ఈమధ్యే ఆండ్రాయిడ్ ఫోన్‌ని వాడడం మొదలుపెట్టాను. Google Play ద్వారా ఇంటర్నెట్ ఉన్నప్పుడు మాత్రమే అప్లికేషన్లని ఇన్‌స్టాల్ చేసుకోవలసి వస్తోంది. అలాకాకుండా SD Card నుండి ఇన్‌స్టాల్ చేసుకోవచ్చా?

**- సుబ్బారావు, కనిగిరి**

- ఆండ్రాయిడ్ ఫోన్లు, టాబ్లెట్లలో అప్లికేషన్లని, గేమ్‌లను మెమరీకార్డ్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకోవాలంటే వాటిని ముందుగా కార్డ్ రీడర్ ద్వారా పిసి నుండి SD Cardలోకి కాపీ చేసుకోవాలి. ఉదా.కు.. 'కంప్యూటర్ ఎరా' విడుదలచేసిన 'ఆండ్రాయిడ్ అప్లికేషన్లు, గేమ్'ల సిడిలో భారీ సంఖ్యలో అప్లికేషన్లు ఉన్నాయి. అవన్నీ .apk ఎక్స్‌టెన్షన్ నేమ్‌తో ఉంటాయి. వాటిని మెమరీ కార్డ్‌లోకి

## ఏ ప్రోగ్రామూ రన్ చేయలేకపోతున్నారా?

**కొ**న్ని ప్రమాదకరమైన వైరస్‌లు, రూట్‌కిట్‌లు మన కంప్యూటర్‌కి ఇన్‌ఫెక్ట్ అయినప్పుడు అవి మన కంప్యూటర్లో ఉన్న ఏంటీవైరస్ వంటి సెక్యూరిటీ ప్రోగ్రాముల్ని పనిచేయకుండా అడ్డుకుంటాయి. అలాగే www.malwarebytes.org వెబ్‌సైట్ నుండి AntiMalware వంటి ప్రోగ్రాములు డౌన్‌లోడ్ చేయగలిగినా అవి పనిచేయకుండా అడ్డుకుంటాయి. అలాంటప్పుడు చిన్న టెక్నిక్ ఫాలో కావాలి. డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఎక్కడ, ఏ పేరుతో సేవ్ చేయమంటారు అని అడుగుతుంది కదా, అప్పుడు డెస్క్‌టాప్‌పై Save as Typeగా All Filesని ఎంచుకుని malware.bat అనే పేరుతో సేవ్ చేసుకోండి. ఇప్పుడు ఆ .bat ప్రోగ్రామ్‌ని రన్ చేస్తే అది పనిచేస్తుంది. డౌన్‌లోడ్ పూర్తయిన తర్వాత ఎక్స్‌టెన్షన్ నేమ్‌ని exe నుండి batగా మారుద్దామని ప్రయత్నిస్తే అది సాధ్యపడదు. అలాగే కొన్ని రూట్‌కిట్‌లు TDSS డ్రైవర్‌ని మనకు తెలియకుండా కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేస్తాయి. Control Panel>System>Hardware>Device Managerలోకి వెళ్లి View మెనూలో Show hidden Devicesని ఎంచుకుని, Non Plug and Play Drivers అనే విభాగంలో **TDSSserv.sys** అనే డ్రైవర్‌ని వెదికి పట్టుకుని రైట్‌క్లిక్ చేసి Stop కొట్టి దాన్ని డిసేబుల్ చేయండి. రీస్టార్ట్ చేయమంటుంది, రీస్టార్ట్ చేయకుండా పిసిని స్కాన్ చేయండి.

**MS Wordలో Cover Page అనే ఆప్షన్ సాయంతో కవర్ పేజిలను డిజైన్ చేసుకోవచ్చు.**

**x86 ప్రాసెసర్లు మొబైళ్లకి..**




మీరు వాడుతున్న మొబైల్‌ఫోన్‌లో ప్రాసెసర్ ఏమిటో ఒక్కసారి చూడండి, ARM చిప్‌సెట్‌కి చెందినదై ఉంటుంది. ఇంటెల్ వంటి ప్రముఖ సంస్థలు కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, నెట్‌బుక్‌ల కోసం ప్రాసెసర్ల తయారీలో ప్రపంచంలో No.1 స్థానంలో ఉండగా ఫోన్ల కోసం ఇంటెల్ ఎందుకు ప్రాసెసర్లని తయారు చేయలేకపోతోంది.. ఎప్పుడైనా ఆలోచించారా? Intel inside అనే లోగో ఏ ఫోన్ మీదైనా కన్పించిందా?

ARM ఆర్కిటెక్చర్ ఆధారంగా తమ స్వంత ప్రాసెసర్లని తయారు చేసుకోవడానికి ఏపిల్, సోనీ, శాంసంగ్, Nvidia, Qualcomm వంటి అనేక సంస్థలు లైసెన్స్‌లు పొంది ఉన్నాయి. అందుకే అవి ARM ఆర్కిటెక్చర్‌ని ఆధారంగా చేసుకుని ARM1 నుండి ARM Cortex-A, Cortex-M.. వంటి వివిధ కోర్‌ల ఆధారంగా పలు మొబైల్ డివైజ్‌లు, టాబ్లెట్లని రూపొందిస్తున్నాయి. ఈరోజు ఆండ్రాయిడ్ వంటి మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌లు ప్రాచుర్యం పొందడానికి కూడా ARM ప్రాసెసర్లే పరోక్షంగా కారణంగా చెప్పుకోవచ్చు. తక్కువ ప్రాసెసింగ్ వనరులతో స్మూత్‌గా ఇవి పనిచేయుగలుగుతాయి.

చాలామందికి Windowsలో పనిచేసే అప్లికేషన్లని మొబైళ్లలో ఎందుకు వాడలేం.. అనే సందేహం వస్తుంటుంది. ఒకరిద్దరు 'కంప్యూటర్ ఎరా' పాఠకులు కూడా ఇదే ప్రశ్నని అడిగారు కూడా! విండోస్ ప్రోగ్రాముల్ని మళ్లీ ప్రత్యేకంగా కోడ్ రాసి రీకంపైల్ చేస్తే తప్ప ARM ప్రాసెసర్లపై వాడలేం. అందుకే విండోస్‌ని మొబైల్ ఫోన్లలోనూ, టాబ్లెట్లలోనూ ఉన్న ఫళంగా వాడడానికి వీలుపడట్లేదు.

ఈ నేపథ్యంలో తాజాగా ఇంటెల్ సంస్థ ARM ప్రాసెసర్లకి చెక్ పెట్టడానికి x86 ఆర్కిటెక్చర్ ఆధారంగా పనిచేసే Atom ప్రాసెసర్‌ని మొబైల్ ఫోన్ల కోసం విడుదల చేయబోతోంది. ఏప్రిల్- జూన్ 2012 మధ్యలో ప్రపంచవ్యాప్తంగా Lava, Orange, Lenovo వంటి అనేక కంపెనీలు Intel Atom Z2460 ప్రాసెసర్ ఆధారంగా పనిచేసే x86 ఫోన్లని విడుదల చేయబోతున్నాయి.

కాపీ చేసుకున్నాక ఫోన్‌లో Settings>Applications>Unknown sources అనే ఆప్షన్‌ని టిక్ చేసి ఏదైనా File Manager ద్వారా ఇంతకుముందు కాపీ చేసుకున్న అప్లికేషన్లని మెమరీకార్డ్ నుండి tap చేసి ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఇది చాలా సులభమైన ప్రక్రియ.

## ఖాళీస్థలం వస్తోంది..




మా ల్యాప్‌టాప్‌లో విండోస్ లోడ్ అయ్యేటప్పుడు లోగో కన్పించేటప్పుడు అడుగున ఓ లైన్ వచ్చి ఖాళీగా ఉంటోంది. ఎందుకిలా జరుగుతోంది?

**- విశాల్, గుంటూరు**

- మీ ల్యాప్‌టాప్‌లో Windows 7, XP వంటి ఏ ఆపరేటింగ్ సిస్టమ్ వాడబడుతున్నా వాటి startup ఫొటోలు ఒక నిర్దిష్టమైన రిజల్యూషన్‌ని కలిగి ఉంటాయి. మీ ల్యాప్‌టాప్ ఆ ఫొటోల కన్నా ఎక్కువ రిజల్యూషన్‌ని సపోర్ట్ చేసేదైనట్లయితే మీ స్క్రీన్ మొత్తం పరుచుకోవడం కోసం ఆ startup ఫొటో సాగదీయబడుతుంది. అందుకే ఎక్కువ రిజల్యూషన్ ఉన్న మోనిటర్లలోనూ విండోస్ startup screen సక్రమంగానే కన్పిస్తుంటుంది. ఎటొచ్చీ సమస్యల్లా ల్యాప్‌టాప్‌ల యొక్క aspect ratio కొద్దిగా విభిన్నంగా ఉన్నప్పుడే! ఆయా స్క్రీన్ల aspect ratioలను మెయింటైన్ చేస్తూ అటు startup ఫొటోని సాగదీయాలంటే ఖచ్చితంగా స్క్రీన్ మొత్తం ఫొటో పరుచుకోవడం సాధ్యపడదు. అలాంటప్పుడు మీకు ప్రస్తుతం ఎదురవుతున్న విధంగా స్క్రీన్‌కి క్రింది భాగంలో ఖాళీ స్థలం, ఓ బోర్డర్ లైన్ కన్పించడం జరుగుతుంది. దీనివల్ల వేరే ఎలాంటి నష్టమూ ఉండదు కాబట్టి పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు. ●

**ఇప్పటికీ వైరస్ వచ్చినప్పుడు ఫార్మేట్ చేసి విండోస్‌ని ఇన్‌స్టాల్ చేయడం ఎలాగో మీకు తెలియదా? ఇతరులపై ఆధారపడే బదులు 10 నిమిషాల్లో నేర్చుకోండి ఇక్కడ.. http://goo.gl/IBBzQ**

## లైవ్ మెసెంజర్ వాడుతున్నారా?

విండోస్ లైవ్, ఫేస్‌బుక్‌లోని ఫ్రెండ్స్‌తో ఛాటింగ్ చేయడానికీ అప్‌డేట్లని పెట్టడానికీ చాలామంది




వాడే Windows Live Messenger సాఫ్ట్‌వేర్‌కి మనకు నచ్చిన విధంగా స్కిన్‌లను తయారు చేసుకోవడానికీ, ఇప్పటికే తయారు చేయబడి ఉన్న థీమ్‌లు/స్కిన్‌లను డౌన్‌లోడ్ చేసుకుని వాడుకోవడానికీ అవకాశముంది. దీనికిగాను www.msgplus.net/Features/Messenger-Plus అనే వెబ్‌సైట్‌లో Messenger Plus అనే అప్లికేషన్ లభిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత ఇది విండోస్ లైవ్ మెసెంజర్ ప్రోగ్రామ్‌తో ఇంటిగ్రేట్ అయిపోయి ఆ ప్రోగ్రామ్‌లోని పలు అంశాలను మనకు తగ్గట్లు Customize చేసుకునే వీలు కల్పిస్తుంది. ఈ అప్లికేషన్‌తో పాటు ఓ టూల్‌బార్ ఇన్‌స్టాల్ అవుతుంటుంది. ఆ టూల్‌బార్ వద్దనుకుంటే ముందు ఆ ప్రకారం Uncheck చేయండి.

## రూట్‌కిట్‌లు ఇలా మరింత సులభంగా గుర్తింపు

మన కంప్యూటర్ యొక్క అడ్మినిస్ట్రేటర్ హక్కులను మనకు తెలియకుండా హ్యాకర్‌కి చేరవేసే రూట్‌కిట్‌లను గుర్తించడానికి McAfee సంస్థ DeepSAFE అనే సరికొత్త టెక్నాలజీని కనుగొంది. ఇంటెల్ Core i3, i5, i7 ప్రాసెసర్లలో ఉండే Intel VTx అనే సదుపాయం ఆధారంగా పనిచేసే ఈ టెక్నాలజీ గతంలో ఎన్నడూ దృష్టికి రాని వైరస్‌లను, రూట్‌కిట్‌లను సైతం గుర్తిస్తుంది.




**USB పోర్ట్‌కి కనెక్ట్ చేయబడి ఉండే వివిధ డివైజ్‌ల యాక్టివిటీలను మోనిటర్ చేయడానికి USB Trace అనే టూల్ వాడొచ్చు.**

# For Sure Success Read VIJETA COMPETITIONS

# AEE's BOOKS




₹299




₹299




₹279




₹349




₹119

*Books Available at all leading book stalls.*
*Send M.O ₹20 Extra for postal delivery.*

Vijeta Competitions, 2-2-1130/24/1/D/1,
Behind Indian Bank, Shivam Road,
Near Nallakunta, Hyderabad-44.

**Ph: 27673494, Cell: 9963293399**

# Photoshop

## ఫొటోషాప్‌లోని వివిధ ఫిల్టర్లు

వివిధ ఫొటోలకు ఆటోమేటిక్ ఎఫెక్టులను అప్లై చేయడానికి ఫొటోషాప్‌లో పొందుపరచబడిన Filters ఉపయోగపడతాయి. ఫొటోషాప్‌ని కొత్తగా నేర్చుకునే వారు ముందు ఈ ఫిల్టర్లనే తాము ఎడిట్ చేసే ఫొటోలకు అప్లై చేస్తూ చాలా




ఎంజాయ్ చేస్తుంటారు. ముఖ్యంగా Liquify ఫిల్టర్ చాలామందిని ఆకట్టుకుంటూ ఉంటుంది. దీని సాయంతో ఫొటోల్ని ఫన్నీగా మార్చుకోవచ్చు.

### Filtersతో ఎన్నో ప్రయోజనాలు

ఫొటోషాప్‌లో ఫిల్టర్లని ఉపయోగించి ఇమేజ్ యొక్క ఫోకస్‌ని పెంచవచ్చు, ఫొటోలో randomగా కలర్ పిక్సెళ్లని జతచేయవచ్చు, ఫొటోకి డస్ట్ వచ్చేలా చేయొచ్చు.. పలు రకాల స్పెషల్ ఎఫెక్టులను ఫొటోషాప్‌లోని Filters మెనూ నుండి పొందవచ్చు. వీటిని పలు రకాలుగా వర్గీకరించవచ్చు.

### Corrective ఫిల్టర్లు

మన దగ్గర స్కానర్ గనుక ఉంటే స్కాన్ చేసిన ఫొటోల్ని, వాటిలోని లోపాల్ని ప్రింటింగ్ నిమిత్తం గానీ, స్క్రీన్‌పై చూడడానికి గానీ సరిచేయడానికి వాడబడే ఫిల్టర్లని corrective filters అంటారు. ఈ తరహా ఫిల్టర్లని అప్లై చేసినప్పుడు ఫొటో ఏమాత్రం ఎబ్బెట్టుగా అన్పించదు. మనం ఫొటోని కొద్దిగా మోడిఫై చేశామన్న అనుమానం కూడా ఎవరికీ రాదు. ఉదా.కు.. మన దగ్గర ఉన్న ఒక ఫొటోలో brightness, contrastలు అనుకున్నంత లేకపోవడం వల్ల ఆ ఫొటో డల్‌గా కన్పిస్తుందనుకుందాం. అలాంటప్పుడు Image>Adjustments మెనూ ద్వారా Auto Levelsని ఎంచుకుంటే ఆ ఫొటో ఎంత బాగా కన్పిస్తుందో, ఏమాత్రం మనం స్వయంగా మార్పులు చేశామన్న అనుమానం




### డాక్యుమెంట్ లింక్‌లిలా..

వివిధ వర్డ్ ఫైళ్లలో వందల కొద్దీ పేజీలు ఉన్నప్పుడు డాక్యుమెంట్‌లోని మొదటిపేజీ నుండి మనకు కావలసిన పేజీ వద్దకు వెళ్లాలంటే కష్టమైన వ్యవహారం కదా! దీన్ని సులభం చేయడానికే Word 2007, 2010 వెర్షన్లలో Bookmark అనే సదుపాయంలో మనం తరచూ డాక్యుమెంట్‌లో వెళ్లదలుచుకున్న ప్రదేశాన్ని బుక్‌మార్క్‌గా మార్చుకుని ఆ బుక్‌మార్క్‌ని డాక్యుమెంట్ మొదటి భాగంలో గానీ కావలసిన చోట లింక్‌గా సేవ్ చేసుకోవచ్చు.




బ్లూ స్క్రీన్ ఎర్రర్లు హడలెత్తిస్తున్నాయా? కారణాలూ, పరిష్కారాలూ ఈజీగా అర్థమయ్యేలా ఇక్కడ: http://computerera.co.in/link/sriblue

## మన దగ్గర నుండే స్పామ్ ఇలా వెళ్తుంది..

ఇటీవల పలువురు పిసి యూజర్లు From అడ్రస్‌లో తమ మెయిల్ ఐడితోనే తాము పంపకుండానే వైజర్ వంటి స్పామ్ మెయిల్స్ తమతో పాటు, తమ స్నేహితులకూ వస్తున్నాయని వాపోతున్నారు. అసలు From అడ్రస్‌లోకి మన మెయిల్ ఐడి ఎలా వెళ్లిందన్నది చాలామందికి అర్థం కాదు. స్పామర్లకి మెయిల్ ఐడిని spoof చేయడం చాలా సులువైన విషయం. మన నుండి మనకే మెయిల్ వస్తుంటే ఆ స్పామ్‌ని అడ్డుకోవడానికి మన ఐడిని Report Spam కొట్టకుండా ఆగిపోతాం కదా, తద్వారా మన ఐడితోనే మనకే ఇష్టం వచ్చినట్లు స్పామ్‌ని పంపించవచ్చు అన్న చెత్త ఆలోచన స్పామర్లది. సహజంగా పలు php మెయిల్ స్క్రిప్టులలో smtp నుండి కాకుండా php mail సదుపాయం ద్వారానే నేరుగా మెయిల్ పంపించే వీలుంటుంది. అందులో ఓ లక్ష మంది మెయిల్ ఐడిలకు స్పామ్ మెయి ల్స్ పంపించేటప్పుడు From అడ్రస్‌లో ఆయా టార్గెటెడ్ మెయిల్ ఐడిలనే stringగా తీసుకుని నింపేలా స్పామర్లు ఏర్పాటు చేస్తారు. దీంతో లక్షమందికీ వారి నుండి వారికే మెయిల్ వచ్చినట్లుంటుంది.

మన దగ్గర భారీ సంఖ్యలో .log ఫైళ్లు ఉంటే వాటిని Log Lady అనే టూల్‌తో బల్క్‌గా విశ్లేషించుకోవచ్చు.

పేజ్‌మేకర్‌లో Keyline అనే యుటిలిటీతో ఇమేజ్‌ల చుట్టూ బోర్డర్ సెట్ చేసుకోవచ్చు.

### GIF ఫైల్ ఫార్మేట్ ఎందుకు ఇంకా వాడబడుతోంది?



మీరు ఇంటర్నెట్‌లో గమనిక చూస్తే భారీమొత్తంలోనే ఇమేజ్‌లు JPEGతో సమానంగా GIF ఫార్మేట్‌లో లభిస్తుంటాయి. 21 సంవత్సరాల క్రితపు ఈ GIF ఫైల్ ఫార్మేట్ ఇంకా ఇంత విస్తృతంగా వాడుకలో ఉండడానికి కారణం తక్కువ ఫైల్ సైజ్‌లో ఇమేజ్‌లను పొందుపరచగలగడం! GIF ఇమేజ్‌ల్లో మహా అయితే 256 రంగులకు మించి ఉండవు. ఎక్కువ మొత్తంలో ఫైల్‌ని కంప్రెస్ చేయడానికి వీలుపడడం వల్ల ఫైళ్ల సైజు చాలా తక్కువగా ఉంటుంది. అలాగే GIF ఫైల్ ఫార్మేట్‌లో ఇమేజ్‌లను అవసరాన్ని బట్టి ఏనిమేట్ కూడా చేయొచ్చు. చాలా సైట్లలో మనం చూస్తుండే అవతార్‌ల వంటివి GIFలోనే సేవ్ చేయబడి ఉంటాయి. ఇలా ఇంత డిమాండ్ ఉంది కనుకనే, వేరే సమర్థమైన ప్రత్యామ్నాయం ఏమీ లేకపోవడం వల్ల GIF ఇంకా వాడబడుతోంది.

రాని విధంగా ఎలాగుంటుందో అదే విధంగా Filters మెనూ ద్వారా అప్లై చేసే ఏ ఫిల్టర్ విషయంలో అయినా కావలసిన ఫలితం లభిస్తుంది, పెద్దగా తేడా మాత్రం కన్పించదు. Corrective ఫిల్టర్లకి నేరుగా వ్యతిరేకమైన ఫిల్టర్లు ఉంటాయి. ఉదా.కు.. Sharpen అనే ఫిల్టర్‌నే తీసుకుంటే Blur అనే ఫిల్టర్ దానికి పూర్తి వ్యతిరేకంగా పనిచేస్తుంది. అలాగే Median అనే ఫిల్టర్‌కి Noise అనే ఫిల్టర్ ఆపోజిట్‌గా పనిచేస్తుంది.




ఫొటోషాప్‌లో లభించే ఫిల్టర్లని corrective, destructive అని రెండు రకాలుగా విభజించవచ్చు.

## Destructive ఫిల్టర్లు అంటే..

ఫొటో అసలు స్వరూపాన్ని చెల్లాచెదురు చేయడం ద్వారా విభిన్నమైన లుక్‌ని సాధించి పెట్టే ఫిల్టర్లని ఈ పేరుతో పిలుస్తారు. ఉదా.కు.. Filter మెనూలోనే Pixelate సబ్‌మెనూలో ఉండే Crystallize అనే ఆప్షన్ ద్వారా ఒరిజినల్ ఫొటోలోని పిక్సెల్లని క్రిస్టల్లతో నింపడం ప్రక్కన చూడొచ్చు. మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం. అంతవరకూ సెలవ్!




ఫొటోషాప్‌లో రెండు ఫొటోలను మిక్స్ చేయడం ఇక్కడ చూడండి.. http:... EP4GJ

### మెయిల్ అకౌంట్‌లోని స్పేస్‌ని ఇలా వాడొచ్చు

సహజంగా gmail.com వంటి మెయిల్ సర్వీసులు 7GBకి పైబడి ఆన్‌లైన్‌లో స్టోరేజ్ సదుపాయాన్ని కల్పిస్తుంటాయి. ఆ స్థలంలో ముఖ్యమైన మన ఫైళ్లని, ఫోల్డర్లని స్టోర్ చేసుకోగలిగే అవకాశముంటే బాగుంటుంది కదా! గతంలో మన 'కంప్యూటర్ ఎరా'లో Gmail Drive అనే టూల్ గురించి చెప్పుకున్నాం. అదే మాదిరిగా www.sharedsafe.com అనే వెబ్‌సైట్‌లో **SharedSafe** అనే ఉచిత టూల్ లభిస్తోంది. దీన్ని మీ కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేశాక మన Gmail యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లతో దీన్ని కాన్ఫిగర్ చేయవలసి ఉంటుంది. ఆ తర్వాత ఆ అకౌంట్‌ని మన కంప్యూటర్లోని ఏదైనా షేర్డ్ ఫోల్డర్‌తో లింక్ చేయాలి. ఇకపై ఆ ఫోల్డర్‌లో మనం సేవ్ చేసే ఫైళ్లు అన్నీ ఆన్‌లైన్‌లో మన ఇ-మెయిల్ అకౌంట్‌లో ఖాళీగా ఉండే స్పేస్‌లోకి భద్రపరచబడుతుంటాయి. పై చిత్రంలోలా ఇది రైట్‌క్లిక్ మెనూలో ఆప్షన్లు చూపిస్తుంది.




### రిమూవబుల్ డ్రైవ్‌లకు Autorun వద్దా?

పెన్‌డ్రైవ్‌ల వంటి రిమూవబుల్ డ్రైవ్‌ల్లో autorun.inf ఫైళ్ల ద్వారా మన పిసిల్లోకి చొరబడుతున్న వైరస్‌లతో అనేక తంటాలు పడుతూనే ఉన్నాం కదా! ఈ నేపథ్యంలో పెన్‌డ్రైవ్‌లతో పాటు ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్క్‌లు, సిడి/డివిడిలు, ఫ్లాష్ మెమరీ కార్డ్‌లు వంటి అన్ని డ్రైవ్‌ల autorun సదుపాయం సెక్యూరిటీ కారణాల వల్ల డిసేబుల్ చేయాలంటే http://computerera.co.in/magazine/autod.zip అనే లింక్‌లోని చిన్న టూల్ మీకు పనికొస్తుంది.




'కంప్యూటర్ ఎరా' ఇటీవలనే చూశారా.. 1996లో యావత్ తెలుగు చరిత్రలోనే మొట్టమొదటిసారి కంప్యూటర్ సాహిత్యాన్ని ప్రారంభించిన శ్రీ నల్లమోతు శ్రీధర్ సంపాదకత్వంలో 2001 నుండి విడుదల అవుతున్న కంప్యూటర్ ఎరాని ప్రతీ నెలా తెప్పించుకోవాలంటే 040-27673494 అనే నెంబర్‌లో సర్క్యులేషన్ ఆఫీస్ వారిని సంప్రదించండి. పాత సంచికల వివరాలు ఆ నెంబర్‌లో తెలియజేస్తారు.

# విజేతకాంపిటీషన్స్, PERSONALITY DEVELOPMENT SERIES




ఈనాడు

## శోభన్ బాబు మంచి ఆర్థికవేత్త



పుస్తకం కావలసినవారు రూ.220 ఎమ్.ఓ చేయవలెను.

BANDLA PUBLICATIONS, 2-2-1130/24/1/D/1,
Behind Indian Bank, Shivam Road, New Nallakunta,
Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399

పురాణాలు, ఇతిహాసాలు, జ్యోతిషం నుండి మొదలుకొని...
తెలుగు భాష, తెలుగు సాహిత్యం, నీతి శతకాల సమ్మేళనం,
మన ఆరోగ్యం, శాస్త్రవేత్తలు-అన్వేషకులు,
సైన్స్ టెక్నాలజీ వ్యాసాలు, అమెరికా కబుర్లు...
ఇంకా ఎన్నో ఎన్నెన్నో,
ఇందులో లేనివి ఇంకెక్కడా ఉండవేమో?
ప్రతి బడిలో ప్రతి విద్యార్థి దగ్గరా ఉండాల్సిన
తెలుగు వారి విజ్ఞాన సర్వస్వం
ప్రతి ఇంటిలో కొలువు దీరాల్సిన సరస్వతి ప్రతిరూపం




**పేజీలు : 1056 ₹199**

పుస్తకం కావలసినవారు రూ.220 ఎమ్.ఓ చేయవలెను. BANDLA PUBLICATIONS, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399

# CELL COLUMN

## Micromax Funbook చవకైన టాబ్లెట్

భారత ప్రభుత్వం ఆకాష్ వంటి నాసిరకం టాబ్లెట్‌ని ప్రజలపైకి ఎలా రుద్దడానికి ప్రయత్నించిందో గతంలో చూశాం. దాంతో పోలిస్తే రూ. 6,500లకే లభిస్తున్న ఈ Micromax Funbook టాబ్లెట్ మెరుగైనది. Dual Mali 1.22



GHz Cortex A8 ప్రాసెసర్‌తో, 512MB DDR3 మెమరీతో, 7 అంగుళాల స్క్రీన్ సైజ్ కలిగిన ఈ టాబ్లెట్ 4GB ఇంటర్నల్ స్టోరేజ్‌తో లభిస్తోంది. 32GB వరకూ మెమరీకార్డ్‌ని అమర్చుకోవచ్చు. 1080p వీడియోలను చూడగలగడం, ఫ్రంట్ VGA కెమెరా, USB పోర్ట్, HDMI output వంటి సదుపాయాలతో లభిస్తున్న ఈ టాబ్లెట్ SIM కార్డ్‌ని సపోర్ట్ చేయదు. Wi-Fi ద్వారా గానీ, USB డేటాకార్డ్ ద్వారా గానీ నెట్‌కి కనెక్ట్ అవ్వాల్సి ఉంటుంది. 2800mAh బ్యాటరీతో సిల్వర్, బ్లాక్ రెండు రంగుల్లో ఇది లభిస్తోంది.

## కొందరికి ఫోన్లు, టాబ్లెట్లలో తెలుగు ఎందుకు రాదు?

మీరు కొన్న ఫోన్‌లో గానీ, టాబ్లెట్‌లో గానీ తెలుగు అక్షరాలు, వెబ్‌సైట్లు కన్పించాలంటే ముందుగా 2 ఏర్పాట్లు ఉండాలి. 1. మీ ఫోన్‌లో తెలుగు ఫాంట్ ఇన్‌స్టాల్ చేయబడి ఉండడం 2. Font Glyphsని shaping/renderingని సపోర్ట్ చేసే ఫైళ్లు ఫోన్, టాబ్లెట్‌లో ఉండడం! మొబైల్ ఫోన్లు Android, iPhone, Windows Mobile, Symbian వంటి రకరకాల ఆపరేటింగ్ సిస్టమ్‌లను కలిగి ఉంటాయి. ఆయా ఆపరేటింగ్ సిస్టమ్‌లలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వందలాది భాషల ఫాంట్లని అమర్చడం వల్ల వాటి సైజ్ పెరిగిపోతుంది.

### Google Driveతో 5GB ఉచిత స్టోరేజ్ పొందారా లేదా?

వెబ్‌లో ముఖ్యమైన ఫైళ్లని స్టోర్ చేసుకోవడానికి https://drive.google.com అనే వెబ్‌సైట్‌లో గూగుల్ సంస్థ ప్రారంభించిన ఉచిత 5GB స్థలాన్ని ఇప్పటికీ పొందకపోతే వెంటనే దాన్ని దక్కించుకోండి. అటు పీసీలోనూ, ఫోన్‌లోనూ ఈ స్పేస్‌ని యాక్సెస్ చేయొచ్చు.




అందుకే ఆయా ఆపరేటింగ్ సిస్టమ్‌లను తయారు చేసే కంపెనీలు తెలుగు వంటి భాషల ఫాంట్లని ముందే తమ OSలో ఇన్‌స్టాల్ చేయవు. దాని బదులు Apple, Samsung, HTC, Sony వంటి ఫోన్ల తయారీ కంపెనీలు ఆయా ఆపరేటింగ్ సిస్టమ్‌లను వివిధ దేశాల అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్‌చేసి అందులో ఆయా దేశాల ప్రజలు వాడే భాషల్ని నిక్షిప్తం చేయాలి. Samsung వంటి కంపెనీలు కొన్ని తాజా మోడళ్లలో మాత్రమే ఇలా తెలుగు ఫాంట్‌ని ముందే ఇన్‌స్టాల్ చేసి అందిస్తున్నాయి. Micromax Funbook టాబ్లెట్‌ని తీసుకున్నా కూడా ఇలా తెలుగు ఫాంట్ ఇన్‌స్టాల్ చేయబడి లభిస్తుంది కానీ దానిలో రెండరింగ్‌కి అవసరం అయిన ఫైళ్లు నిక్షిప్తం చేయకపోవడం వల్ల అక్షరాలు వత్తులూ, పొల్లులూ విడిపోయి కన్పిస్తుంటాయి. ఒకవేళ ఫోన్‌లో ఫాంట్ లేకపోయినా ఫోన్‌ని root చేసి ఫాంట్‌ని వేసుకోవచ్చు కానీ సపోర్టెడ్



స్వంతంగా వెబ్‌సైట్ పెట్టాలనుకుంటున్నారా? ఈ వీడియోలో మేము చెప్పినట్లు చేస్తే 2 గంటల్లో మీ వెబ్‌సైట్ రెడీ అవుతుంది: http://goo.gl/T5N92

### Aero ఎఫెక్టులు సరిగ్గా పనిచేయకపోతే

విండోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లో Desktop Aero ఎఫెక్టులు [illegible] ఉంటే Con trol Panelలోకి వెళ్లి Troubleshooting అనే ఆప్షన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు Appearance and Personalization అనే విభాగం క్రింద Display Aero desktop effects అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుని Advanced అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి Apply Repairs Automatically అనే ఆప్షన్ ఎనేబుల్‌చేసి Next కొడితే ప్రాబ్లెం గుర్తిస్తుంది.




### సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ల సెర్చింగ్

సహజంగా Facebook, FourSquare, Twitter వంటి ప్రతీ సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్‌లోనూ Search సదుపాయం పొందుపరచబడి ఉంటుంది. అయితే ఆ సెర్చ్ అనేది ఆ ఒక్క సర్వీస్‌కే పరిమితం అవుతూ ఉంటుంది. మనం వాడుతున్న Twitter, Evernote, Google Reader, Gmail వంటి అన్ని వెబ్‌సైట్లలోనూ కావలసిన సమాచారాన్ని వెదికే http://sentimnt.com/ సైట్ ఉంది.

SpeedyFox అనే ప్రోగ్రామ్ మన ఫైర్‌ఫాక్స్ బ్రౌజర్ యొక్క [illegible] డీఫ్రాగ్ చేసి వేగంగా లోడ్ అయ్యేలా చేస్తుంది.

## సెక్యూరిటీ పరంగా ఏపిల్ పదేళ్లు వెనకబడిందా..?

వెనుకబడిందనే అంటోంది, Kaspersky సంస్థ. ఏపిల్ సంస్థ తాను తయారుచేసిన Mac OS సెక్యూరిటీ విషయంలో పెద్దగా శ్రద్ధపెట్టకపోవడం వల్ల పది, పన్నెండు సంవత్సరాల క్రితం మైక్రోసాఫ్ట్ సంస్థ తన Windows ఆపరేటింగ్ సిస్టమ్ విషయంలో ఎదుర్కొన్న మాదిరి సవాళ్లని ఇప్పుడు ఏపిల్ ఎదుర్కోవలసి వస్తోందని Kaspersky ఇటీవల ఓ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో వెల్లడించింది. తన సాఫ్ట్‌వేర్లపై తరచూ సెక్యూరిటీ ఆడిట్ నిర్వహిస్తూ వీలైనంత వేగంగా అప్‌డేట్లు అందించకపోతే Mac యూజర్లని ఏపిల్ ఇబ్బందికి గురిచేస్తుందనే చెప్పాలి.



రెండరింగ్ ఫైళ్లు లేకపోతే అక్షరాలు విడిపోయే కన్పిస్తుంటాయి. ఒకవేళ మనం అనుకున్న రెండు ఏర్పాట్లూ ఫోన్‌లో ఉంటే పై విధంగా చక్కగా కన్పిస్తుంది.

## ఫోటోలకు మేకప్ చేయడానికి!




మన సెల్‌ఫోన్ కెమెరాతో తీసిన ఫోటోలకు తర్వాత తీరిగ్గా మేకప్ చేసుకోవాలంటే ప్రత్యేకంగా Makeup అనే ఆండ్రాయిడ్ అప్లికేషన్ లభిస్తోంది. దీన్ని Google Play నుండి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఇన్‌స్టాల్ చేశాక ఫొటో ఆల్బమ్‌లో ఇప్పటికే ఉన్న ఫొటోని ఎంచుకోవడం ద్వారా గానీ, మన Facebook ఆల్బమ్‌ల నుండి గానీ, లేదా అప్పటికప్పుడు కెమెరాతో ఫొటో తీసుకుని గానీ ఎడిటింగ్ కోసం ఫొటోల్ని ఎంచుకోవచ్చు. ఒకసారి ఫొటోని ఎంచుకున్నాక Eye, Lips, Face వంటి ప్రధానమైన మూడు భాగాల్లో అడ్జస్ట్‌మెంట్లు చేసుకోవచ్చు. కళ్ల విషయంలో shadow, linder, Mascara అప్లై చేసుకోవచ్చు, అలాగే పెదాలకు లిప్‌స్టిక్, లిప్‌లైనర్లనీ, మొహానికి ఫౌండేషన్, blushలను అప్లై చేసుకోవచ్చు. పెద్దగా నాలెడ్జ్ లేనివారు కూడా సులభంగా వాడుకోగలిగేలా ఉంటుందీ అప్లికేషన్. అప్పటికే అప్లికేషన్‌లో ఉన్న మోడళ్లతో పాటు మనం ఎంచుకున్న మన స్వంత ఫొటోని సైతం private model గా సేవ్ చేసుకోవచ్చు. ఇలా సేవ్ చేసుకోవడం వల్ల ప్రతీసారీ అలైన్‌మెంట్లు చేసుకోవలసిన బాధ తప్పుతుంది. మేకప్ లేకుండానే ఉన్న ఫీలింగ్ తెస్తుందిది.




## ప్రైవేట్ బస్ టికెట్ల బుకింగ్‌కి..

మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు చేయడానికి ప్రైవేట్ బస్‌ల టికెట్ రిజర్వేషన్ కోసం redbus.in అనే వెబ్‌సైట్‌ని వాడుతుంటాం కదా! ఆ సర్వీస్ ఇప్పుడు ఆండ్రాయిడ్ అప్లికేషన్‌గా లభిస్తోంది. ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లాలి, తేదీలు, సీటింగ్, ఎక్క ప్రదేశాలు వంటి వివరాలన్నింటితోపాటు నేరుగా ఫోన్ ద్వారానే డబ్బు చెల్లించి టికెట్ బుక్ చేసుకునే సదుపాయాన్ని ఈ అప్లికేషన్ కల్పిస్తోంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్‌కార్డుల ద్వారా ఇలా ఎవరి సాయం లేకుండా నేరుగా మొబైల్ నుండే టికెట్లు బుక్ చేయొచ్చు.

మీ కంప్యూటర్‌ని ఇప్పటికన్నా వేగంగా పనిచేసేలా చేయాలా? ఇక్కడ చూపించిన చాలా చిన్న చిన్న మార్పులు చేసుకుని పిసి వేగాన్ని ఎంతగా పెంచుకోవచ్చో చూడండి.. http://goo.gl/YYulU

## మీకు 'కంప్యూటర్ ఎరా' ఎలా యూజ్ అయింది?

2001 నుండి పాఠకులకు చిక్కనైన టెక్నికల్ నాలెడ్జ్‌ని అందిస్తూ వస్తున్న 'కంప్యూటర్ ఎరా' ద్వారా ఎందరో పాఠకులు ఎన్నో విధాలుగా ప్రయోజనం పొందారు. ఈ 10 సంవత్సరాల కాలంలో కేవలం మన మేగజైన్‌ని ఫాలో అవుతూ టివి రంగంలో కొందరు సెటిల్ అయ్యారు, వెబ్ డిజైనింగ్, సాఫ్ట్‌వేర్లు ఇంజనీర్లు కొందరున్నారు. కొందరు మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల్లో కీలకమైన పొజిషన్లలో కొనసాగుతున్నారు. మరికొందరు Mozilla Firefox వంటి ఓపెన్ సోర్స్ ప్రాజెక్టుల్లో కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఎంతో శ్రమించి ప్రతీ పాఠకుడికీ ఏ ఇతర పత్రికలోనూ లభించనంత నాణ్యమైన సమాచారాన్ని అందించాలన్న తపనతో పనిచేస్తున్న మాకు మన మేగజైన్ ద్వారా మీరు సాధించిన విజయగాధలు పంపిస్తే వాటిని పత్రికలో ప్రచురిస్తాం. తద్వారా ఇప్పుడిప్పుడే పత్రికను చదవడం మొదలెట్టిన కొత్త పాఠకులకు పత్రిక మీ జీవితాల్లో ఎంత కీలకపాత్ర పోషించిందో తెలుసుకోవడం ప్రోత్సాహకరంగా ఉంటుంది. 'కంప్యూటర్ ఎరా' మేగజైన్‌లో మనం పబ్లిష్ చేస్తున్న కంటెంట్‌ని చదివి మీ ఆఫీసులో అందరికన్నా అప్‌డేటెడ్‌గా ఉంటున్నారన్న ప్రశంసని మీరు పొంది ఉన్నా.. అటువంటి చిన్న చిన్న అనుభవాలను కూడా మాతో పంచుకోవచ్చు. మీ అనుభవాలను మాకు మెయిల్ చేయవలసిన ఐడి: sridharcera@gmail.com

## నెట్ స్పీడ్‌గా ఉన్నా టొరెంట్లు స్లో ఎందుకు?

చాలామంది పిసి యూజర్లు టొరెంట్ ఫైళ్లని డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు తమ ఇంటర్నెట్ కనెక్షన్ స్పీడ్‌గా ఉన్నా టొరెంట్ ఫైళ్లు మాత్రం చాలా నెమ్మదిగా డౌన్‌లోడ్ అవుతున్నాయని వాపోతుంటారు. కేవలం Seeds, Peers ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే టొరెంట్లు వేగంగా వస్తాయి. అంటే ఒక సమయంలో ఒక ఫైల్‌ని ఎక్కువమంది పంచుకుంటూ ఉంటుంటే మాత్రం వివిధ ముక్కలుగా విభజించబడిన ఆ ఫైల్ త్వరగా వస్తుంది.




ఇమేజీలను ఐకాన్లుగా మార్చడానికి ToYcon అనే చిన్న ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.

# For Sure Success Read VIJETA COMPETITIONS

# BANK BOOKS




₹399




₹199




₹349




₹399




₹139




₹199

Books Available at all leading book stalls. Send M.O ₹20 Extra for postal delivery.

**Vijeta Competitions, 2-2-1130/24/1/D1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399**

# Interesting Websites

## ఏదైనా సైట్ మనకే ఓపెనవట్లేదా? అందరికీనా?

కొన్ని సైట్లు ఓపెన్ అవకపోతే చాలామంది అప్పులు ఆ సైట్ ఎవరికీ పని చేయడం కాబోలని భావిస్తుంటారు. మన ISPల యొక్క DNS డైరెక్టరీలపై భారం ఎక్కువ ఉండడం వల్ల కావచ్చు, ఇతర కారణాల వల్ల అవి మనొక్కళ్లకే




ఓపెన్ అవకపోవచ్చు. ఈ నేపథ్యంలో ఏదైనా సైట్ పూర్తిగా పనిచేయట్లేదా, మనొక్కళ్లకే పనిచేయట్లేదా తెలుసుకోవడానికి **www.isup.me** అనే సర్వీస్‌ని వాడొచ్చు. మనం టెస్ట్ చేయదలుచుకున్న సైట్ అడ్రస్‌ని టైప్‌చేసి ఆ పక్కనే ఉండే బటన్‌ని క్లిక్ చేస్తే అది ఫలితాన్ని చూపించేస్తుంది.

## ఫైళ్లని వెదకడం కోసం సెర్చ్ ఇంజిన్

ఇంటర్నెట్‌లో ఏదైనా వెదకాలంటే అందరూ ఎక్కువ ఆధారపడేది Google వంటి సెర్చ్ ఇంజిన్లనే! ఇవి వెబ్‌పేజీల్ని వెదకడానికి బాగా పనికొస్తాయి




గానీ మనకు కావలసిన ఫైళ్లని వీటి ద్వారా వెదకాలంటే కొన్ని ప్రత్యేకమైన ఆపరేటర్లని వాడాల్సి వస్తుంది. ఈ ఆపరేటర్లని కష్టపడి గుర్తుపెట్టుకోవడం ఇబ్బందిగా ఉన్న వారి కోసం **www.findthatfile.com** అనే వెబ్‌సైట్ పనికొస్తుంది. ఇది ఆడియో, వీడియో, సాఫ్ట్‌వేర్లు, documents, fonts, zip/rar వంటి కంప్రెస్డ్ ఫైళ్లని సులభంగా వెదికి పట్టుకోగలుగుతుంది. ఖాళీ బాక్స్‌లో మనకు కావలసిన కీవర్డ్‌ని టైప్ చేసి All Files అనే ఆప్షన్‌ని గానీ, లేదా ఒక నిర్దిష్టమైన ఫైళ్లు కావాలనుకుంటే ఆయా file typesని ఎంచుకుని FIND అనే బటన్‌ని కొడితే ఫలితాలు క్షణాల్లో ప్రత్యక్షమవుతాయి.

**smlogsvc.exe ప్రాసెస్ ఎందుకు రన్ అవుతుంది?**

మీరు నిశితంగా గమనిస్తే గనుక Win XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో Ctrl+Alt+Del కీలను ప్రెస్ చేసినప్పుడు ఓపెన్ అయ్యే task managerలో smlogsvc.exe అనే సర్వీస్ రన్ అవుతున్న విషయం తెలుస్తుంది. మన సిస్టమ్ యొక్క పెర్ఫార్మెన్స్‌కి సంబంధించిన అలర్ట్‌లను చూపించడానికి ఈ సర్వీస్ తప్పనిసరిగా రన్ అవుతూ ఉండాలి. దీన్ని kill చేయకూడదు.

## తాత్కాలికమైన మెయిల్ ఐడి కోసం

ఇంటర్నెట్‌లో కొన్నిచోట్ల మన అసలైన మెయిల్ ఐడిని ఇవ్వడం ఇష్టం లేనప్పుడు టెంపరరీగా వాడుకోవడానికి అనేక డిస్పోజబుల్ ఇ-మెయిల్ సర్వీ




సుల గురించి గతంలో చెప్పుకున్నాం కదా! అదే కోవలో ఇప్పుడు SpamOn అనే సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. **www.spamon.com** అనే సైట్‌లోకి వెళ్లి పై చిత్రంలోని విధంగా కన్పించే ఖాళీబాక్స్‌లో మీకు కావలసిన పేరుతో ఓ టెంపరరీ డిస్పోజబుల్ మెయిల్ ఐడిని సృష్టించుకోవచ్చు. వెంటనే ఈ సైట్ మన కోసం ఓ URLని ఇస్తుంది. ఇకపై 30 రోజుల వరకూ ఆ టెంపరరీ మెయిల్ ఐడి వాడకంలో ఉంటుంది. ఆ మెయిల్ ఐడిని మనం ఎక్కడైనా ఇచ్చుకోవచ్చు. నెలరోజుల తర్వాత ఆ మెయిల్ ఐడి పనిచేయదు.

## ఫోటోలకు రకరకాల ఎఫెక్టులు ఇలా

పలు ఆన్‌లైన్ ఫోటో ఎడిటింగ్ వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నప్పటికీ **www.messmyphoto.com** అనే వెబ్‌సైట్‌లో విభిన్నమైన cyborg, fish eye, golden engross, inkify, night vision, old photo, sketch వంటి పలు రకాల ఎఫెక్టులను ఉన్న ఫళంగా మన ఫోటోలకు అప్లై చేసుకోవచ్చు. ●

**ప్రపంచవ్యాప్తంగా 15% మంది Gmail ఐడీలు హ్యాక్ అయ్యాయని ఓ సర్వేలో. మీ Gmailని ఎవరూ హ్యాక్ చేయలేని విధంగా మొబైల్‌కి వెరిఫికేషన్ కోడ్ వచ్చే ప్రొటెక్షన్ పెట్టుకోవడం ఇలా.. http://goo.gl/chGxv**

## విండోస్‌లోని ఈ లోపం గురించి తెలుసా మీకు?

Microsoft విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో పొందుపరచబడిన కాలిక్యులేటర్ ప్రోగ్రామ్‌లో ఓ చిన్న లోపం ఎంతో కాలంగా పరిష్కరించబడకుండానే ఉండిపోయింది. అదేంటో తెలుసుకోవాలంటే ఒకసారి మీ కంప్యూటర్లో Start> All Programs>Accessories అనే విభాగంలో కన్పించే Calculator ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేయండి. ఇప్పుడు 4 అనే సంఖ్యని ప్రెస్ చేసి ఆ వెంటనే √ (Square Root) అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే మనకు 2 అనే విలువ వస్తుంది కదా! ఇప్పుడు ఆ విలువను అలాగే ఉంచి - 2 అనే బటన్లని ప్రెస్ చేయండి. అంటే మనం 2-2 చేయబోతున్నామన్నమాట. ఫలితం ఏమి రావాలి? 2-2=0నే కదా? కానీ మీ కంప్యూటర్లో ఎంత వస్తుందో చూడండి.. -1.068281969439142e-19 అనే విలువ వస్తోంది చూడండి. కోడింగ్ సమయంలో ఓ చిన్న బగ్ కారణంగా ఇది వస్తోంది.




**DOS మోడ్‌లో పనిచేసే డ్రైవర్లని Legancy డ్రైవర్లుగా వ్యవహరిస్తుంటారు. 32-bit డ్రైవర్లకీ వీటికీ తేడా ఉంటుంది.**

# USEFUL SOFTWARES

## డౌన్‌లోడ్ చేసినవే మళ్లీ చేస్తున్నారా?

ఇంటర్నెట్ నుండి సినిమాలు, పాటలు, ఫొటోల వంటి అనేక ఫైళ్లని గతంలో డౌన్‌లోడ్ చేశామన్న విషయం మర్చిపోయి మళ్లీ తిరిగి కష్టపడి డౌన్‌లోడ్ చేస్తుంటాం. ఇలా మన కంప్యూటర్లో భారీ మొత్తంలో డూప్లికేట్ ఫైళ్లు పేరుకుపోకుండా కాపాడే ప్రోగ్రామే CloneSpy. ఫైళ్ల పేర్లు వేరు వేరుగా ఉన్నా ఒకటే సమాచారం లోపల కలిగి ఉండే అన్ని రకాల ఫైళ్లనీ ఇది గుర్తిస్తుంది. అంతేకాదు ఒక ఫైల్ వేర్వేరు వెర్షన్లు ఉన్నా వాటిలో పాత వెర్షన్ తొలగించబడి కొత్త వెర్షన్ మాత్రమే డిస్క్‌లో ఉండే విధంగా కూడా దీన్ని కాన్ఫిగర్ చేసుకోవచ్చు. **www.clonespy.com/?Download** సైట్‌లో లభిస్తుందిది.




## వెబ్ బ్రౌజర్ల పాస్‌వర్డ్‌లు తెలుసుకోవడం ఇలా

మనం Internet Explorer, Firefox, Chrome వంటి వెబ్ బ్రౌజర్లని వాడుతున్నప్పుడు.. వివిధ సైట్లలోకి లాగిన్ అయ్యే సమయంలో save password అనే ఆప్షన్ గనుక టిక్ చేస్తే ఆ పాస్‌వర్డ్‌లు అన్నీ బ్రౌజర్ స్టోరేజ్‌లో సేవ్ చేయబడతాయని తెలిసిందే కదా! ఇలా వివిధ బ్రౌజర్లలో ఏయే పాస్‌వర్డ్‌లు సేవ్ చేయబడి ఉన్నాయో ఓ లిస్ట్‌గా చూడడానికి www.nirsoft.net అనే లింక్‌లో లభించే WebBrowserPassView అనే ఉచిత ప్రోగ్రామ్ పనికొస్తుంది. ఇది ఆయా సైట్ల లింకులు, బ్రౌజర్ పేరు, యూజర్‌నేమ్, పాస్‌వర్డ్, password strength వంటి వివరాలను ఇది ఒక జాబితాగా చూపిస్తుంది.




## Seller షిప్ చేయకపోతే?

చాలామంది ebay.in ఆన్‌లైన్ షాపింగ్ సైట్‌లో వస్తువులు కొంటుంటారు. Ebayలో మనం ఏదైనా వస్తువుకి పేమెంట్ చేసిన తర్వాత మనకు ఆ వస్తువుని అమ్మిన వ్యక్తి గరిష్టంగా 5 రోజుల్లోపు కొరియర్ చేసి ఆ కొరియర్ వివరాలు పంపించకపోతే ebay ఆటోమేటిక్‌గా మనం చెల్లించిన మొత్తాన్నీ మనకు వెనక్కి పంపించే ఏర్పాటు చేస్తుంది. సెల్లర్ వద్ద వస్తువులు స్టాక్ లేనప్పుడు సహజంగా ఇలా జరుగుతుంది. సో వర్రీ అవ్వాల్సిన పనిలేదు.




## Win 7 Taskbarని నచ్చిన విధంగా!




విండోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లో taskbarని మనకు నచ్చినట్లు కస్టమైజ్ చేసుకోవడానికి http://rammichael.com అనే వెబ్‌సైట్‌లో లభించే 7 Taskbar Tweaker అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా టాస్క్‌బార్‌పై ప్రోగ్రాముల ఐకాన్ల గ్రూపింగ్‌కి సంబంధించి, థంబ్‌నెయిల్ ప్రివ్యూలకు సంబంధించి, ప్రోగ్రాముల లేబుళ్లు చూపించడం, మాయం చేయడం, పలు విండోల్ని ఒకేసారి close, minimize చేయడానికి సంబంధించిన ఆప్షన్లని కాన్ఫిగర్ చేసుకోవచ్చు. Jumplist కూడా డిసేబుల్ చేసుకోవచ్చు.

## విండోస్, ఉబుంటు రెండూ వాడుతున్నప్పుడు సహజంగా వచ్చే సమస్య

Windows 7 ఉన్న హార్డ్‌డిస్క్‌లో వేరొక పార్టిషన్‌లో కొంతమంది Ubuntu వేసుకుని ప్రయోగాలు చేస్తుంటారు. అయితే ఏ కారణం చేతైనా Ubuntu ఇన్‌స్టాల్ చేసిన పార్టిషన్‌ని ఫార్మెట్ చేసినట్లయితే Windows 7 కూడా బూట్ అవకుండా నిలిచిపోయి Please wait.. Error loading GRUB అనే మెసేజ్ వస్తుంటుంది. అలాంటప్పుడు Windows 7 Setup డివిడితో కంప్యూటర్‌ని బూట్ చేసి Repair your computer అనే ఆప్షన్‌ని ఎంచుకుని ప్రక్క చిత్రంలోని విధంగా ఆప్షన్లు వచ్చినప్పుడు command promptని క్లిక్‌చేసి ప్రాంప్ట్ వద్ద bootrec.exe /fixmbr మరియు bootrec.exe /fixboot అనే రెండు కమాండ్లని ఒకదాని తర్వాత ఒకటి ఎంటర్ చేసి రీస్టార్ట్ చేయండి. దీంతో బూట్‌లోడర్ సరిచేయబడుతుంది.

దాదాపు ప్రతి ఒక్కరి కంప్యూటర్లలో పైరేటెడ్ విండోస్ వల్లా, క్రాక్‌లూ, కీజెన్‌ల ద్వారా ఎన్‌క్రిప్ట్ చేయబడి రూట్‌కిట్‌లు దాగి ఉంటున్నాయి. వాటిని ఏంటీవైరస్‌లూ గుర్తించలేవు.. అసలు రూట్‌కిట్‌లంటే ఏమిటో, ఎలా నిరోధించాలో ఇక్కడ వివరంగా చూపించాం: http://goo.gl/4k647

స్క్రీన్‌పై డిస్‌ప్లే కొద్ది నిముషాలకు ఆఫ్ అయిపోతుంటే Control Panel>Power Options ద్వారా దాన్ని సరిచేసుకోవచ్చు.

## హార్డ్‌డిస్క్ RPM ఎంత ఉంటే బెటర్?




కొత్తగా హార్డ్‌డిస్క్‌ని కొనేటప్పుడు కేవలం దాన్ని స్టోరేజ్ కెపాసిటీనే అందరూ లెక్కలోకి తీసుకుంటారు. ఎలక్ట్రో మెకానికల్ హార్డ్‌డిస్కుల్లో భారీ సిడీల్లాంటివి అనేక platters ఒకదానిపై ఒకటి అమర్చబడి ఉంటాయి. డేటాని రైట్, రీడ్ చేసేటప్పుడు హార్డ్‌డిస్క్ ఎంత వేగంగా తిరిగితే అంత ఎక్కువ డేటా ట్రాన్స్‌ఫర్ రేట్ లభిస్తుంది. మీరు కొత్తగా హార్డ్‌డిస్క్ కొనేటప్పుడు 7200 rpm (నిమిషానికి 7200 సార్లు తిరిగే సామర్థ్యం) స్పీడ్‌కి తక్కువగా ఉండే హార్డ్‌డిస్కుల్ని ఎంచుకోకండి. ఇప్పుడు 10-15,000 rpm ఉన్న డ్రైవ్‌లు కూడా లభిస్తున్నాయి.

## 3D లోగోలు సులభంగా తయారు చేసుకోవాలా?

క్రింది Sridhar అనే 3D Textని చూడండి..దీనంటే ఐదు నిముషాల్లోపు తయారు చేసిందది. 3D లోగోలూ, text, ఏనిమేషన్లు, వీడియో క్లిప్‌ల వంటివి సులభంగా తయారు చేసుకోవడానికి పనికొచ్చే Aurora 3D




Animation Maker అనే ప్రోగ్రామ్ సాయంతో తయారు చేసిన text అది. ఈ ప్రోగ్రామ్‌ని http://www.presentation-3d.com అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ మెరుపులు, పొగ, మంచు, మంట, భారీ ఆకాశం వంటి పలు రెడీమేడ్ ఏనిమేషన్లని అందిస్తుంది. Text, shapes, Buttons వంటి వాటిని మనం దీంతో ఏనిమేట్ చేసుకోవచ్చు.

## USB డివైజ్‌ల నిర్వహణ కోసం ఇది పనికొస్తుంది..

External Hard Diskలు, పెన్‌డ్రైవ్‌ల వంటివి అందరం ఎక్కువ వాడుతున్న నేపథ్యంలో మన పిసికి కనెక్ట్ చేయబడిన డ్రైవ్‌ల గురించి, వాటి మొత్తం కెపాసిటీ, ఖాళీస్పేస్‌ల గురించి సమాచారం ఇవ్వడంతోపాటు ఇలా రిమూవబుల్ డ్రైవ్‌లు గుచ్చినప్పుడు, తొలగించినప్పుడు మనం కోరుకున్న అప్లికేషన్‌ని రన్ చేసేలా కాన్ఫిగర్ చేసుకోవడానికి http://zentimo.com అనే లింక్‌లో లభించే Storage Manager పనికొస్తుంది.




విండోస్‌లోకి ఎంటర్ అవడానికి ప్రతిసారీ యూజర్ అకౌంట్ పాస్‌వర్డ్ ఎంటర్ చేయవలసి వస్తోందా? మీరొక్కరే పిసి వాడుతున్నప్పుడు నేరుగా వెళ్లడం ఎలాగో ఇక్కడ నేర్చుకోండి: http://goo.gl/AcfLf

కొన్ని ISPలు ఫ్రీగా యూజర్ల కోరిక మేరకు Static IPలను కేటాయిస్తాయి.

అస్సలు మిస్ కాకూడని..

## Tips Part 3 DVD

పాఠకులకు నాణ్యమైన టెక్నికల్ సమాచారాన్ని అందించడానికి 'కంప్యూటర్ ఎరా' ఎంతగా తాపత్రయపడుతుందో మీకు పత్రికలోని ప్రతీ పేజీ చదివేటప్పుడు అర్థమయ్యే ఉంటుంది. ఈ ప్రయత్నంలో భాగంగా పలు అంశాల గురించి దగ్గరుండి నేర్పించినంత సులభంగా తెలుగులో వివరిస్తూ 'కంప్యూటర్ టిప్స్- పార్ట్3' అనే వీడియో డివిడిని తాజాగా (ఏప్రిల్ 2012లో) విడుదలచేశాం. ఈ వీడియో డివిడి కావలసిన వారు రూ. 300 (డివిడి ధర) మరియు రూ. 25 (బ్యాంక్ ఛార్జీలు) మొత్తం రూ. 325/- మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా N. Sridhar Rao అనే పేరుతో ఉన్న 30810472378 అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి, వెంటనే 9000239948 అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా పంపించే ఏర్పాటు చేస్తాం. మీ ఊరిలో తప్పనిసరిగా ప్రొఫెషనల్ కొరియర్ ఉండాలి. ప్రొఫెషనల్ కొరియర్ లేక పోతే ఆ సర్వీస్ ఉన్న మీకు దగ్గరలోని పట్టణం లో మీకు తెలిసిన వారి అడ్రస్ కేరాఫ్‌గా ఇవ్వండి. మనియార్డర్ ద్వారా పంపించాలనుకున్నవారు N. Sridhar, Flat No: 303, Sai Pavan Nivas, Dayarguda, Kukatpally, Hyderabad- 72 అనే అడ్రస్‌కి డివిడి పేరు వివరంగా రాసి మనియార్డర్‌ని పంపించగలరు.

## ఫొటోషాప్ పనితీరు నెమ్మదిగా ఉందా?

సహజంగా ఫొటోషాప్‌లో భారీ ఫొటోలకు ఎఫెక్టులు అప్లై చేసేటప్పుడు చాలా స్లో అవుతుంది. RAM తక్కువగా ఉండడం వల్ల సహజంగా ఇలా అవుతుంటుంది. మీవద్ద తగిన మొత్తంలో మెమరీ ఉండి కూడా ఇలా స్లో అవుతుంటే ఫొటోషాప్‌ని ఓపెన్ చేసి Edit మెనూలో Preferences>Performance అనే ఆప్షన్‌ని ఎంచుకుంటే ప్రక్క చిత్రంలోని విధంగా ఓ బాక్స్ వస్తుంది. అందులో Let Photoshop Use అనే బాక్స్‌లో వీలైనంత ఎక్కువ మెమరీని కేటాయిస్తే సరిపోతుంది.



# svchost.exe అన్నిసార్లు ఎందుకు రన్ అవుతుంది?

కంప్యూటర్ యూజర్లు చాలామందిని వేధించే ప్రశ్న ఇది. Ctrl+Alt+Del కీలను ప్రెస్ చేసి Task Managerని ఓపెన్ చేస్తే.. అందులో Processes అనే విభాగంలోకి వెళితే క్రింది చిత్రంలోని విధంగా పలుమార్లు svchost.exe




అనే ప్రాసెస్ రన్ అవడం గమనించి చాలామంది కంప్యూటర్ యూజర్లు తమ పిసిలో వైరస్ ఉందేమోనని భయపడుతుంటారు.

## ఎందుకీ ప్రాసెస్ రన్ అవుతుంది?

ఆ కారణం తెలుసుకోవాలంటే svchost.exe గురించి మైక్రోసాఫ్ట్ చెప్పే వివరణను ముందు తెలుసుకోవాలి. .DLL ఫైళ్ల ఆధారంగా కంప్యూటర్లో రన్ అయ్యే సర్వీసుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన generic host processగా మైక్రోసాఫ్ట్ svchost.exe గురించి చెప్తోంది. ఇక్కడ మీరు గమనిస్తే Windows ఆపరేటింగ్ సిస్టమ్‌లో భారీ సంఖ్యలో dll ఫైళ్లు కన్పిస్తుంటాయి. విండోస్‌లోని అంతర్గత సదుపాయాలన్నింటినీ exe ఫైళ్ల బదులుగా dll ఫైళ్ల రూపంలో మైక్రోసాఫ్ట్ నిక్షిప్తం చేస్తుంటుంది. ఉదా.కు.. filesని జిప్ చేసే మా




డ్యూల్‌నే తీసుకుంటే అది zipfldr.dll అనే ఫైల్‌లో పొందుపరచబడి ఉంటుంది. ఇలా ముఖ్యమైన సర్వీసుల్ని exe ఫైళ్లకి బదులుగా dll ఫైళ్లుగా నిక్షిప్తం చేయడం వల్ల ఆయా సర్వీసుల్ని అవసరం అయినచోట ఒకటికి పదిసార్లయినా వాడుకోవచ్చు కాబట్టే మైక్రోసాఫ్ట్ ఈ ఏర్పాటు చేసింది.

## svchost.exeకీ .dll ఫైళ్లకీ సంబంధమేమిటి?

సాధారణ exe ప్రోగ్రాముల మాదిరిగా DLL ఫైళ్లని నేరుగా మెమరీలోకి లోడ్ చేయడం సాధ్యపడదు. అందుకే అవసరం అయిన dll ఫైళ్లని మెమరీలోకి లోడ్ చేసే బాధ్యతని shchost.exe అనే ప్రోగ్రామ్ తీసుకుంటుంది. ఎన్ని dll ఫైళ్లు మెమరీలోకి లోడ్ చేయబడవలసి వస్తే అన్ని svchost.exe ప్రాసెస్‌లు రన్ అవుతాయి. అందుకే Task Managerలో అన్ని svchost.exeలుంటాయి.

## అన్నీ ఒకేదానిలో రన్ అవొచ్చు కదా..




మెమరీలోకి లోడ్ అవ్వాల్సిన DLL ఫైళ్లు అన్నీ వేర్వేరు svhost.exeలుగా కాకుండా ఒకటే svchost.exe ప్రోగ్రామ్‌లో అన్నీ లోడ్ అయితే బాగుంటుంది కదా అనే సందేహం ఈపాటికి మీకు వచ్చే ఉంటుంది. ఇలా అన్ని ముఖ్యమైన సర్వీసులకు సంబంధించిన dll ఫైళ్లన్నీ ఒకటే svchost.exe ప్రోగ్రామ్‌లో రన్ అవడం వల్ల ఏ కారణం చేతైనా ఒక ప్రాసెస్ మధ్యలో క్రాష్ అయితే దానితోపాటే ఏకంగా svchost.exe ప్రాసెసూ, దానిపై ఆధారపడి అప్పటివరకూ క్షేమంగా పనిచేస్తున్న ఇతర ప్రాసెస్‌లూ కూడా ఆగిపోతాయి.

## ఒకే రకమైన ప్రాసెస్‌లు ఒక ప్రోగ్రామ్‌గా!

అయితే ప్రతీ సర్వీస్‌నీ ఒక్కో svchost.exe ప్రోగ్రామ్ ద్వారా రన్ చేయడం వల్లా మరింత కన్‌ఫ్యూజన్ వస్తుందన్న ఉద్దేశంతో మైక్రోసాఫ్ట్ సంస్థ ఒకే కోవకు చెందిన సర్వీసులను అన్నింటినీ కలిపి ఒక svchost.exe క్రింద ఎగ్జిక్యూట్ చేస్తుంటుంది. ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్ల ప్రాసెస్‌లు అన్నీ ఇలా ఒకే svchost.exe ప్రాసెస్ రూపంలో నడుస్తూ ఉంటాయి.

**వీడియో టిప్:** మీ డివిడి ప్లేయర్‌లో అన్ని వీడియోలూ ప్లే అవడం లేదా? కంప్యూటర్లో ప్లే అయ్యే అన్ని వీడియోలూ డివిడి ప్లేయర్‌లో కూడా ప్లే అయ్యేలా ఎలా చేయవచ్చో ఈ లింకులో తెలుగులోనే వివరంగా చూపించాం చూడండి.. లింక్: http://goo.gl/AyoOV

## ఫోన్‌లో డీఫాల్ట్ అప్లికేషన్లు ఎలా?

మీరు Android ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే ఫోన్లని వాడుతుంటే ఒక పనిని చేసిపెట్టడానికి పలు అప్లికేషన్లు మన ఫోన్‌లో ఉన్నప్పుడు ఏ అప్లికేషన్‌ని మనకు కావలసిన పనిని చేసిపెట్టడానికి వాడమంటారంటూ ప్రతీసారీ ఫోన్ మనల్ని కన్ఫర్మేషన్ అడుగుతూ ఉంటుంది. ఇలా చీటికీ మాటికీ మనం ఎంచుకోవలసిన పనిలేకుండా Marketలో లభించే Default App Manager అనే ప్రోగ్రామ్ ద్వారా వివిధ పనుల కోసం డీఫాల్ట్ అప్లికేషన్లని ఒకేచోట సెట్ చేసేయొచ్చు.




మీరు రెగ్యులర్‌గా ఉపయోగించే అప్లికేషన్లకి పోర్టబుల్ వర్షన్లు లభిస్తే వాటిని పెన్‌డ్రైవ్‌లోకి కాపీ వేసుకుని వాడుకోండి.

# CADD DIMENSIONS

Ist FLOOR, SRIGIRI COMPLEX, DILSUKNAGAR, HYDERABAD - 60

Regt. 1337/2001 **Ph: 040-66635836 Mobile: 9849855552**

# CAD/CAM/CAE/GIS/PM TRAINING

## Project Guidance for Final Year Mech. Students

**Mechanical**
- Auto CAD
- ProE
- CATIA
- SOLID WORKS
- UG-NX
- ANSYS
- CFD

**Civil/ Architectural**
- Auto CAD
- STADD PRO
- Arc GIS
- PRIMEVERA
- 3ds MAX
- MICROSTATION

**Cad Works**
1. All CAD Drafting Works (Mechanical Drawings, Plans, Elevations & Lay-outs)
2. Modelling and Analsys Works

**Survey Works**
1. Boundary Survey 2. Contour Survey
3. Column Marking 4. Alignment Works
5. LS /CS Generations

**AUTOCAD PLOTTING**
A4 TO A0 CAD Prints Available
(Paper / Tracing / Cloth)

**MECHANICAL / CIVIL / ELECTRICAL CAD SOLUTIONS**
Special Training for Non Tech. students Like B.Sc., B.Com., Inter Students

FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్ **DSC-SGT BOOKS**




పోటీ పరీక్షల్లో నెంబర్ 1

₹25

DSC - 2012

SGT-SCHOOL ASSISTANTS PANDITS & PET

సంవత్సరం చందా ₹500

పక్కన అడ్రసుకు పంపవలెను.

Books Available at all leading book stalls. Send M.O ₹20 Extra for postal delivery.

Vijeta Competitions, 2-2-1130/24/1/D, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399

# విండోస్ 7 గైడ్

సీరియల్

## Windows 7కి ఒకవేళ కంపాటబుల్ అవకపోతే?

పాత వెర్షన్ల నుండి Windows 7కి అప్‌గ్రేడ్ అవాలనుకునే వారు తరచూ భావించే కొన్ని అపోహల గురించి గత సంచికలో తెలుసుకున్నాం కదా! ఒకవేళ బాగా పాత అప్లికేషన్ మీ దగ్గర ఉండి దాన్ని Windows 7లో రన్ చేసుకోవాలన్నా చాలా సులభమే. విండోస్ 7లోని Compatibility Mode అనే సదుపాయం ద్వారా ఓ ప్రత్యేకమైన emulated modeలో ఆయా అప్లికేషన్లని రన్ చేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల మనం తనకు అనుకూలంగా ఉండే




ఆపరేటింగ్ సిస్టమ్‌లోనే ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేస్తున్నామన్న భ్రమలో ఆ ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ అయి సక్రమంగా పనిచేస్తుంది.

## Compatibility Modeని ఎలా వాడాలి?

ఏ EXE ఫైల్ అయితే మనకు Windows 7లో నేరుగా ఆశించిన స్థాయిలో ఇన్‌స్టాల్ అవడం లేదో, ఎర్రర్ మెసేజ్ వస్తోందో ఆ EXE ఫైల్‌పై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Properties కొడితే వెంటనే వచ్చే బాక్స్‌లో Compatibility అనే విభాగంలోకి వెళ్లండి. ఇప్పుడు పై చిత్రంలోని విధంగా Run this program in compatibility mode for అనే ఆప్షన్‌ని టిక్ పెట్టి ఈ క్రిందనే వివిధ ఆపరేటింగ్ సిస్టమ్‌ల నుండి తగిన దాన్ని ఎంచుకోవాలి.

## ఏ ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఎంచుకోవాలంటే..

మీకు Windows 7లో సమస్యాత్మకంగా ఉన్న ప్రోగ్రామ్ గతంలో Windows XP SP3లో బాగానే పనిచేసినట్లు గుర్తుంటే దాన్ని కంపాటబులిటీ మోడ్ వద్ద ఎంచుకోవాలి. కొన్ని పాత అప్లికేషన్లు Windows 2000, 95, 98, Me వంటి ఆపరేటింగ్ సిస్టమ్‌లలో మాత్రమే సరిగ్గా పనిచేస్తాయి. అలాంటి వాటిని Windows 7లో వాడాల్సి వచ్చినప్పుడు ఆయా OSలను ఎంచుకోవాలి. అలాగే కొన్ని పాత అప్లికేషన్లు 256 colors, 640x480 pixels రిజల్యూషన్ వంటి ఓ ప్రత్యేకమైన ఎన్విరాన్‌మెంట్‌లోనే పనిచేస్తాయి. అలాగే కొన్ని విండోస్




### ప్రింటర్‌లో కలర్ ఆదా ఇలా..

ఇంటర్నెట్‌లోని వెబ్‌పేజీల్ని చాలామంది ఉన్నవి ఉన్నట్లు ప్రింట్ తీస్తూ ఉంటారు. వెబ్‌పేజీలు రకరకాల రంగుల్లో ఉండడం వల్ల మన కలర్ ఇంక్‌జెట్ ప్రింటర్‌లోని కొద్దిగా ఎక్కువ ధర ఉండే కలర్ కాట్రిడ్జ్‌లు త్వరగా ఖాళీ అవుతుంటాయి. ఈ నేపథ్యంలో ప్రింట్ ఇవ్వబోయే ముందు ప్రింటర్ సెట్టింగుల్లోకి వెళ్లి Print all Text as Black అనే ఆప్షన్‌ని టిక్ చేస్తే కొంతవరకైనా కలర్ కాట్రిడ్జ్‌లను ఆదా చేసుకోవచ్చు. లేదా పూర్తి ప్రింటౌట్ బ్లాక్/వైట్‌లో అయితే బెటర్.




7లోని Aero Glass వంటి థీమ్‌లతో కంపాటబుల్ అవవు. సో అలాంటప్పుడు అదే Compatibility అనే విండోలో లభించే Run 256 colors వంటి ఆప్షన్లని టిక్ చేస్తే సరిపోతుంది. మరికొన్ని ప్రోగ్రాములు కేవలం అడ్మినిస్ట్రేటర్ హోదాలో మాత్రమే పనిచేస్తాయి. వాటికి Run this program as an administrator అనే ఆప్షన్‌ని టిక్ పెట్టవలసి ఉంటుంది. చివరిగా OK కొడితే సరిపోతుంది.




### కంప్యూటర్ ఎరా పదేళ్ల ఇండెక్స్ మిస్ అవకండి..

ప్రతీ అక్షరంలోనూ చిక్కనైన టెక్నికల్ నాలెడ్జ్‌తో ఎంతో పాషన్‌తో 2001 నుండి 'కంప్యూటర్ ఎరా' ప్రతీ నెలా విడుదలవుతోంది. ఇప్పటివరకూ వేలాది అంశాలు ప్రింట్ చేశాం. మొదటి నుండి అభిమానిస్తున్న పాఠకులతో పాటు కొత్త పాఠకులు సైతం గత సంచికల్లో ఏ పేజీలో ఏయే అంశాల గురించి ప్రింట్ చేయబడిందన్నది పదేళ్ల ఇండెక్స్‌ని **http://computerera.co.in/10yearsindex.doc** అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సరిగ్గా అవసరం అయిన టాపిక్ గురించి ఈజీగా వెదికి పట్టుకోవడానికి ఉపకరించే ఈ ఇండెక్స్‌ని మన పత్రికపై అభిమానంతో ఎంతో శ్రమకోర్చి ఓపికగా టైప్ చేసుకున్న మన ప్రియపాఠకులు నమ్మి కృష్ణాజీరావు (భువనేశ్వర్) గారికి పాఠకులందరి తరఫునా ధన్యవాదాలు.




**మన కంప్యూటర్లో ఉన్న వేర్వేరు వీడియో ఫైళ్లని ఒకటిగా జాయిన్ చేయడానికి Ultra Video Joiner అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది.**

## ఇప్పటికే ఇన్‌స్టాల్ అయిన ప్రోగ్రాముల విషయంలో!

కొన్ని ప్రోగ్రాములు Windows 7లో ఇన్‌స్టలేషన్ మాత్రం బ్రహ్మాండంగా అవుతాయి గానీ రన్ అయ్యేటప్పుడు మాత్రం ఎర్రర్ మెసేజ్ చూపించబడుతూ ఉంటాయి. ఇలా ఇప్పటికే ఇన్‌స్టాల్ అయిన ఏదైనా సమస్యాత్మక ప్రోగ్రామ్ సక్రమంగా పనిచేసేలా మార్చుకోవాలంటే Program Compatibility Wizard అనే సదుపాయం పనికొస్తుంది. దీన్ని ఓపెన్ చేయాలంటే Start>Search programs and files బాక్స్‌లో run programs made for previous versions of windows అని టైప్ చేసి పైన కన్పించే ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేయండి. దీంతో Program Compatibility Wizard ఓపెన్ అయి మన కంప్యూటర్లో ఇప్పటికే ఇన్‌స్టాల్ అయి ఉన్న ప్రోగ్రాముల జాబితాను క్రింది చిత్రంలోని వి




ధంగా చూపిస్తుంది. వాటిలో మనకు ఇబ్బందిగా ఉన్న ప్రోగ్రామ్ ఎంచుకోవాలి.

### ఆటోమేటిక్‌గానూ, లక్షణాలను బట్టీ!

ఆ జాబితా నుండి మనం ప్రోగ్రామ్‌ని ఎంచుకున్న వెంటనే Try Recommended Settings, Trobleshoot program అనే రెండు ఆప్షన్లు లభిస్తుంటాయి. అందులో మొదటి ఆప్షన్‌ని ఎంచుకుంటే విండోస్ 7 ఆటోమేటిక్‌గా ఆ నిర్దిష్టమైన ప్రోగ్రామ్ ఏ ఆపరేటింగ్ సిస్టమ్‌లో సక్రమంగా పనిచేస్తుందో పరిశీ




లించి ఆ వెర్షన్‌కి తగ్గట్టుగా కాన్ఫిగరేషన్ మార్పులను చేస్తుంది. ఒకవేళ మనల్ని ఇబ్బందిపెడుతున్న సమస్య ఏమిటో మనకు స్పష్టంగా తెలిసినట్లయితే Troubleshoot program అనే రెండవ ఆప్షన్‌ని ఎంచుకోవాలి. వెంటనే క్రింది




చిత్రంలోని విధంగా విండోస్ 7తో కంపాటబుల్ అవని ఆ సాఫ్ట్‌వేర్ విషయంలో ప్రస్తుతం ఎదురవుతున్న సమస్య ఏమిటో పలు కారణాలు కన్పిస్తాయి. వాటిలో మనల్ని ఇబ్బందిపెడుతున్న కారణం ఎదురుగా టిక్ పెట్టి Next కొడితే ఆ ప్రాబ్లెంకి సంబంధించి మరింత వివరంగా కారణాల్ని ఎంచుకోమని మరికొన్ని ఆప్షన్లు వస్తాయి. వాటిని ఎంచుకుంటే సరి, సమస్య తొలగిపోతుంది. మరింత సమాచారంతో వచ్చే సంచికలో కలుద్దాం. ●

### హ్యాక్ చేయడానికి నా దగ్గరేముందని.. :)

అందరూ ఇలాగే అనుకుంటూ ఉంటారు. ఇలా అనుకునే సెక్యూరిటీ గురించి పెద్దగా పట్టించుకోరు. ఒకసారి మీ కంప్యూటర్ హ్యాకర్ కంట్రోల్‌లోకి వెళ్లిన తర్వాత మీ కంప్యూటర్‌ని స్థావరంగా చేసుకుని మీ PC Name, Username, IP అడ్రస్‌లతో హ్యాకర్ ప్రపంచంలోని ఇతర కంప్యూటర్లపై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవచ్చు. స్పామ్ చేయొచ్చు. ఇవన్నీ నేరుగా మీకు నష్టం చేకూర్చనట్లు అన్పిస్తాయి గానీ వీటివల్ల ఎన్ని రకాల అనర్థాలు చోటుచేసుకుంటాయో అనేక మందికి తెలియదు. అందుకే మన దగ్గర ముఖ్యమైన డేటా ఉంటేనే నష్టం అన్న అపోహ వదలండి.




**అసలు C లాంగ్వేజ్ ఎందుకు పనికొస్తుంది? స్టూడెంట్లూ, పెద్దవాళ్లు తెలుసుకోవలసిన విషయాలు ఇక్కడ: http://goo.gl/Qum7z**

### కంప్యూటర్ ఎరా మేగజైన్ అప్‌డేట్లు ఇక్కడ పొందండి

**Facebook:** http://facebook.com/nallamothusridhar
**Twitter:** http://twitter.com/sridharcera
**Official Blog:** http://computerera.co.in/blog
**Orkut, Google+,Buzz:** sridharcera@gmail.com
**Youtube:** http://youtube.com/nallamothu

### Facebook ఫొటోల అప్‌లోడ్‌కి క్రోమ్ అప్లికేషన్ ఇది!

మీరు గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌ని వాడుతున్నట్లయితే మీ ఫేస్‌బుక్ అకౌంట్‌లోకి కేవలం ఫొటోలను మౌస్‌తో లాగిపడేయడం ద్వారా కొత్త ఆల్బమ్‌గా సృష్టించుకోనడానికి http://goo.gl/xKXP2 అనే లింకులో లభించే Facebook Photo Uploader అనే అప్లికేషన్ మెరుగ్గా ఉపయోగపడుతుంది. చూడండి.




### మారుతుండే వాల్‌పేపర్లు

ఎప్పుడూ ఒకటే వాల్‌పేపర్ చూడడానికి కూడా డెస్క్‌టాప్‌పై విసుగ్గా ఉంటుంది. అలాగని మనకుమనం చీటికీ మాటికీ వాల్‌పేపర్‌ని మారుద్దామంటే సమయం వీలుపడదు. ఈ నేపధ్యంలో http://goo.gl/AaiIZ అనే లింకులో లభించే Wally అనే ప్రోగ్రామ్ సాయంతో మన పిసిలో ఉన్న వందలాది ఇమేజ్‌లు వాటంతట అవే వాల్‌పేపర్లుగా మార్చబడేలానూ, PhotoBucket, Flickr, Yahoo వంటి సైట్ల నుండి ఇమేజ్‌లు తీసుకోబడేలా ఏర్పాటు చేయొచ్చు. అవి ఒకదాని తర్వాత ఒకటి మారుతుంటాయి.


**Edited, Printed, Published by Bandla Lavanya, Bandla Publications, H.No: 2-2-1133/7/1, New Nallakunta, Hyderabad-44 and Printed at Kala Jyothi Process Ltd., Near Saptagiri Theatre, RTC 'X' Roads, Hyderabad-20.**


FOR SURE SUCCESS READ
విజేతకాంపిటీషన్స్
BANDLA PUBLICATIONS,
2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta,
Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399
₹279/-
BOOKS AVAILABLE AT ALL LEADING BOOKSTALLS
APPSC GROUP-I MAINS BOOKS
A.P.P.S.C GROUP-I
₹499
APPSC GROUP-I MAINS PAPER-I వ్యాసం (GENERAL ESSAY) BOOK-1
₹349
APPSC GROUP-I MAINS PAPER-II
₹449
APPSC GROUP-I MAINS PAPER-III
₹449
APPSC GROUP-I MAINS PAPER-IV
₹449
APPSC GROUP-I MAINS PAPER-V
₹349
A.P.P.S.C GROUP-I MAINS GENERAL ENGLISH
₹149
APPSC GROUP-II BOOKS
APPSC GROUP-II PAPER-I
₹499
APPSC GROUP-II PAPER-II
₹499
A.P.P.S.C GROUP-II PAPER-III (SECTION-I)
₹329
A.P.P.S.C GROUP-II PAPER-III (SECTION-II)
₹299
A.P.P.S.C GROUP-II PAPER-I TOP 26 MODEL PAPERS
₹109
A.P.P.S.C GROUP-II PAPER-II TOP 26 MODEL PAPERS
₹109
A.P.P.S.C GROUP-II PAPER-III TOP 26 MODEL PAPERS
₹109
APPSC GROUP-I MAINS AND GROUP-II ENGLISH MEDIUM BOOKS
APPSC GENERAL STUDIES
₹499
APPSC GENERAL STUDIES TOP 75 PREVIOUS PAPERS
₹279
APPSC GROUP-I MAINS PAPER-I GENERAL ESSAYS
₹299
APPSC GROUP-I MAINS PAPER-IV
₹429
SOCIAL & CULTURAL HISTORY OF ANDHRA PRADESH
₹299
APPSC GROUP-I MAINS & GROUP-II ANDHRA PRADESH ECONOMY
₹269
EVER LATEST జనరల్ నాలెడ్జ్ 2012
₹349

M. Ruthvik

